జైమినిభారతవీరులు.

కణుపత్రాలాశాకలవదర్ల గారిమహాస్త్రవ్యులు

అష్టావధాని

మల్లాది లక్ష్మీనరిసింహశాస్త్రిగారిచే

రచియింపఁబడె.

క్రా అచ్చయ్య అండ్ సన్సు బుక్కుసెల్లరుగారిచే

ప్రకటితము.

1925

శ్రీ సుజనరంజనీ ముద్రాక్షరశాల యందు

ముద్రితము.

రాజమహేంద్రవరము.

వెల 0—12—0

ఉపోద్ఘాతము

కమహాశయులారా !

నాకుచిన్నతనంబుననుండియు పూర్వకవుల గ్రంథములు
చదువుటన్న నెక్కుడుకుతూహలము. నేనొకప్పుడొకచో శ్రీ జైమినీ
భారతము చదువుట తటస్థించినది అప్పుడు నాయానందము
నకు మేరలేక దానిని రెండుమూడుమాఱులు పఠించితిని.
రభద్రకవి రచించిన శృంగారశాకుంతలమును జదివి నప్పు
వను నాకింతసంతసము పుట్టలేదు. పినవీరన భారతకవులతో
ల్పదగినవాడు. అతనిని విమర్శించుటకు నే సమర్థుడనుగాను
ని యతని పదలాలిత్యమనన్యసామాన్యము. ఇతనికవిత్వము
దు సంస్కృతాంధ్రపదములు సమానముగనుండుట యేగాక
గాప్రవాహమట్లు పవిత్రమై గంభీరభావాలంకృతంబై శ్రవ
ణానందమై యున్నదనుటలో నతిశయోక్తి యుండనేరదు.
ఈగ్రంథము చదువునప్పుడు నామిత్రుడును దగ్గఱి బంధువు
గు చి॥ ప్రక్కి దక్షిణామూర్తి శాస్త్రియని "దీనియందలిమహా
క్తులగు వీరులనెత్తి గద్యకావ్యంబుగ వారిచరిత్రములను
థాభాగము కొకలిపి ౹ ౹ యగూడదా" యని నన్ను ప్రోత్స
ంప ప్రారంభమున గురుశిష్య న్యాయము నొకదానిని
ల్పించి, గురుకులవాసమందు శిష్యుల ప్రశ్నలకు గురువు

సమాధానము చెప్పునట్లుగా కొంత కల్పించి వ్రాసితిని. ఇందనేకములైన భాషాస్ఖాలిత్యము లుండవచ్చును. పాఠశాలయందలి బాలురకుపయోగించుతీఱున వ్రాయుటంబట్టి కథాభాగమున సందర్భాదులకనువగునట్లు వీరభద్రకవి పద్యముల నందందుఁ జేర్చితిని. వీరభద్రకవియొక్క కవితాప్రౌఢిమయు, నాథభక్తులయొక్క ప్రతాపమహత్త్వమును కలిసి నన్నిట్లు ప్రేరేపించినందులకు నేనెంతయు ధన్యుడను. పాఠశాలాబాలుర కత్యంతోపయోగమగునట్లు సులభశైలిని వ్రాయుటంబట్టి విద్యాశాఖాధికారులు నన్నుగూడ నాంధ్రలోకమునకు బరిచయులుగ నొనరింతురని నానమ్మకము.

ఇట్లు

మల్లాది లక్ష్మీనరిసింహశాస్త్రి.

జైమిని భారత వీరులు.

క్రీస్తు శకానంతరము రమారమి యిప్పటికి నూఱువత్సరముల వెనుక కృష్ణానదీతీరంబున నొకగురుకులవాసముండెడిది. ఆయాశ్రమమున సకలభాషాకోవిదులగు కొందఱు పండితులుండెడివారు. "గురుశుశ్రూషయా విద్యా" అనుసామెతయొక్క సంపూర్ణభావము నెఱింగి కళలనభ్యసించెడి విద్యార్థులుకూడ వందమందికెక్కుడుగ నాయాశ్రమమునందుండెడివారు. ఆపండితబృందము సందఖిలశాస్త్రపురాణేతిహాస కథాసుధానుభవుఁడును, వంచితాన్వయ సంభవుఁడును నచ్యుతపదారవింద సందర్శనానంద కందళిత హృదయారవిందుండును నలి...హార పరిభావిశంబితరవీందుఁడును, నపారశిష్యవత్సలుం... జాతిమత ద్వేషరహితుండును, సత్యవ్రతాదరుండును, ... భవిష్యద్వర్తమాన వేదియునగు నొక్క బుధవరేణ్యుండుం... అతఁడొకనాఁడు సాయంకాలమునఁ దనశిష్యసంఘముతో నాయాశ్రమసమీపమునఁ బురాణగోష్ఠికాలము గడపుచుండె. అంతనాశిష్యబృందములో నొకఁడాపండితుని సమీపించి పాదపద్మంబులకు నమస్కరించి, "గురువర్యా? మనయాంధ్రభాషయందు నన్నయకృతంబగు భారతముగాక మఱియొకటి

జైమినీభారతంబనుపేరఁ గలదనియు నందుఁ దమపరాక్రమ మహిమచే నందనందనుని గూడఁ గణింపనంతటి శూరవరేణ్యు లుంగలరనియుఁ గర్ణాకర్ణిగ వింటిని. అద్దానిసంపూర్ణ చారిత్ర మును మాశిష్యబృందమున కెఱిగించి మమ్ము కృతార్థులం జేయ వేడెద," ననుటయు నమ్మహనీయుఁడు, "విద్యార్థులారా? మీరు నన్నడిగినప్రశ్నసమంజసముగా నున్నయది, కాని యాభారతము జైమినియనుమునిచే రచింపఁబడుట దానికాపేరువచ్చె ఆభారతమునందలి భాగములు సమగ్రముగ లేక కారణాంతరముల నశించి "అశ్వమేధపర్వము"ను నొక్క భాగమే నిలచినది. దానినాంధ్రభాషకుఁ బిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి పరివర్తనముఁగావించె. మీరడిగినట్లందు గొప్పశూరులున్నారు. వారి చరిత్రములను వినిపించుటకు ముందు కథావిధానముఁ గొంత వినిపింపవలసి యున్నది. మున్నది సావధానచిత్తులై విను యిట్లు చెప్పఁదొడంగెను.

కథావిధానము.

పాండవవంశభూషణుండై యభిమన్యునకుఁ బౌత్రుండగు జనమేజయమహారాజు తనసర్పయాగంబుముగిసినపిదపనొక దినమున వ్యాసశిష్యుండగు జైమినిం గాంచి, "మహాత్మా! ప్రపంచమునందలి పుణ్యక్షేత్రములందుఁ బవిత్రంబగు కురుక్షేత్రంబునందు మాతాతధర్మరాజు కౌరవులతోఁ బదునెని

మిదిదినంబులు ఘోరంబగుఁ బోరుసలిపి విజయంబంది శాశ్వతైశ్వరధుర్యుండై యశ్వమేధంబేవిధంబున నాచరించెననుటయు నమ్మునిని, ఓ రాజా ? నాచెప్పఁబోవు ధర్మజాశ్వమేధక్రమంబు సావధానంబుగ వినుమని యిట్లు చెప్పఁ దొడంగెను.

నీపితామహుండైన ధర్మరాజు తనపితామహుండైన భీష్మునకు మృతినొందుటఁ గన్నులారగాంచి మిగులశోకించుచు మతిచెడినవానివలె నుండుసమయమ్మున నొక్కనాఁడు వ్యాసమునీంద్రుఁ డచ్చోటికి వచ్చుచుండ ధర్మజుండు వ్యాసునెదుర్కొని వందనంబిడి యంతకంతకునధికమగు తనశోకము నాపుకొనలేక బేలువోయి

ఉ. సత్యవతీతనూభవ, నృశంసతభీష్మునికుంభజన్ము నా
దిత్యకుమారునూరకవధించితి రాజ్యరమావిభూతికౌ
ద్ధత్యముతోడుతన్ సమరధర్మము మీసరబుచ్చివంచనా
కృత్యజమైన యీనిబిడకిల్బిషమేమిటఁ జక్కనయ్యెడున్.

ఉ. పిన్నటనాటనుండినను బెద్దగఁ జూచిన వంశవృద్ధులన్
మిన్నకచంపి చేకొనినమేదిని నాకిదియేల సత్వసం
పన్నిధి వాయునందనుని పట్టముఁ గట్టెద నేటితోన నే
నన్నియుమాని కానలకు నేగెద నిష్ఠఁ దపంబు చేసెదన్.

లేనియెడ నాకీజ్ఞాతివధంబొనరించినపాతకంబుహరించు టెట్లన వ్యాసుండు,

ఓధర్మనందనా! భయపడకుము. నీవొనర్చిన దురితం బశ్వమేధయాగంబు సక్రమమ్ముగ నొనర్చితివేని తొలంగును. శ్రీకృష్ణుని యనుమతిచే సంగ్రామలబ్ధంబగు రాజ్యంబువిడచుట నీకుఁదగదు. పూర్వము శ్రీరాముఁడు రావణునిసంహారించిన పాపంబుఁబాయుకొఱకు మూఁడశ్వమేధబులం జేయుడే? యాదవులందఱు నీయధీనులగుటంజేసి నీతలంచిన పనుల వశ్యంబుఁగొనసాగును. కావున నొకయశ్వమేధంబు గావించి భారతదేశమునకును భారతవంశమునకుంగూడ కీర్తి సంపాదింపుమనియె.

అంతనాధర్మజుండు, "ఓమునీంద్రా? నిన్న మొన్న నే కదా కురుక్షేత్రయుద్ధంబునందు రాజకుమారులు తమధన ప్రాణంబుల నర్పించిరి. బలధనంబులు శూన్యంబులయ్యె. నిర్ధనుండనగు నేనిమ్మహాధ్వరం బెట్లు చేయువాఁడ? రాజపుత్రుల మొలకలు. తలిదండ్రులా లేరు. ప్రజలా, సుయోధను బాధల కడుఁగడునలసియుండిరి. నేనిప్పు డశ్వమేధంబున ధనము కావలెనని బయలుదేరిన నన్నీలోకంబునతిట్టనివారుండరు. ఇప్పుడీకార్యమునకేను ప్రయత్నించిన సాగదు. ఏనిప్పుడీ యాగంబు సేయజాల" ననుటయు వ్యాసుండు కొంతతడవాలోచించి, ధర్మజా! నీప్రథనమునకై వెఱవవలదు. మున్ను మరుత్తుండను రాజు బహుసువర్ణయాగముం జేసి బ్రాహ్మణుల కనంతదక్షిణలొసంగ నాధనరాసులందు వారుతమకుఁగావల

సినంతఁ గొంపోయి తక్కినదానిని హిమవత్పర్వతసమీపమున విడచి యేగిరి. అధనము నీకులభించిన కారణమున బుధారాధనఁజేసి యధ్వరంబు సాగింపుమన ధర్మజుండు, ఓమహాత్మా! మొదట మరుత్తుడాధనమును బ్రాహ్మణులకు దక్షిణలుగా నిచ్చె. ఆద్రవ్యముంగొనివచ్చి తిరిగి నేను బ్రాహ్మణులకొసంగ వారు ధర్మరాజునూధనమును మాకేయిచ్చెను. ఆహా! యిదేమిదానమని నన్నునవ్వరా! బ్రాహ్మణధనము నపహరించి పుణ్యకార్యములు చేయుటరాతి నాధారముగఁ జేసుకొని సముద్రమున నీదుటకుఁ బ్రారంభించుట వంటిది. ఇదివఱకే గురువుల నొక కల్లలాడుట. దయలేక కులమెల్ల ద్రుంచుటమున్నగు పాపకార్యములఁ జేసితి. అదిచాలకయిదికూడఁ జేసిన నాపాపమునకంతముండునా! యని నొచ్చుకొనుచుఁ జెప్ప వ్యాసుడాపలుకులాలించి ఓరాజా! ఈభూమంతయు కశ్యపునిదే. తొల్లి భూనాధులీనేలయేలిరిగదా! వారుకానిద్రోవలంబోయిరా? బ్రాహ్మణులు తృప్తినొంది విడచినధనమును గైకొనుటకు రాజులు తక్కనితరులనర్హులనియు, నెవ్వఁడీభూమినేలుచున్నాడో ధనమంతయు నాతని యధీనమనియు నీవెఱుంగవే! అదియునుంగాక మరుత్తుండు యజ్ఞసమయమున బ్రాహ్మణులకుచిత దక్షిణలర్పించి నిలచినధనమును గొల్లవిడువగా విప్రులెల్లఁదనిసి విడనాడిరి. ఆధనవిషయమై విచారింపఁబనిలేదు. నీమనంబున చింతఁదక్కి యశ్వమేధంబు సాగింపనుద్యోగింపుము.

తద్విధానంబు సావధానంబుగా నెఱింగించెద నాకర్ణింపుము.

సకల వేద వేదాంగాదివిదులును, సత్కులసంభూతులును నిరంతరవిష్ణుభక్తులును బ్రహ్మవర్చససంపన్నులునగు నిరువది వేల ఋత్విజులు కావలయును. అందొక్కొక్కనికి హాటకసమేతంబగు నొక్కొక్క ఘోటకంబును నొక్కొక్క మదద్విరదంబును, నొక్కొక్క యరదంబును, రత్నభూషణసహితంబగు గోసహస్రంబును, భారపరిమితంబగు హేమంబును, క్షేమంబున నేమంబున తురంగంబునర్చించి విసర్జించు మొదటిదినంబున సమర్పింపవలయును. ఇది దక్షిణాప్రకారంబు, శ్వేతవర్ణము, బంగరురంగు తోకయు, నల్లనగు చెవులును, నిరాఘాటజవంబును గలిగిన యశ్వంబీయాగార్హంబగు. ఇట్టిది లభింపని యెడ శరీరమంతయు నానావర్ణంబులు కలిగి మనోజవంబుగల యశ్వంబైనను శాస్త్రోక్త విధానమునఁ జైత్రపూర్ణిమనాఁడు ససైన్యముగ రాజపుత్రులుగాని నీతమ్ములుగాని గాచి రక్షింప నొక్క వత్సరములో భూమినంతయు పరిభ్రమింపగా.

క. శూరులు కల్గినపట్టున
ధీరత యని హయము నిటలదేశంబునబం
గారపుపట్టము పైపతి
పేరాంకము వ్రాసికట్టి విడువగవలయున్.

ఆయజ్ఞాశ్వము మలమూత్రములు విడచినచోట్ల హోమముం జేసి విప్రులకనూనదక్షిణలతో గోసహస్రంబు నొసం

గవలయును. దీక్షితుఁడా హయము తిరిగివచ్చుదాక భోగము
లన్నియును మాని భార్యతో నసిపత్రవ్రతము మాని బ్రహ్మచ
ర్యంబు నడపవలయును. నీవీవిధానమున క్రతువొనర్చితివేని
సకలపాపములడంగును. జితేంద్రియుండైన భీష్ముఁడుమున్నగు
వారుకూడ నీయాగముం జేయఁజాలరైరి. నీకలవియైన జేయుము.

మ. అనవిని ధర్మసూనుఁడనఘాపవరంబుల డస్పినారునా
యనుజులు కర్ణసూనుఁడు మహాబలుఁడీనృపకేతు శర్భకుం
డనుపగజాలనాజికి మదర్ధహతుండు ఘటోత్కచుండుత
త్తనయుని మేఘవర్ణుని యధర్మము సంపుటచాలపోరికిన్.

అదియునుంగాక నేమహాత్ముని ప్రాపున ఫల్గునుండు శత్రుగణ
ములజయించె నావసుదేవనందనుండు దూరముననున్న వాఁడు,
కాన నీక్రతువుచేయ నేనిపుడసమర్థుఁడ ననుచు భీముదెసంజూ
చిన సవినయముగ నాతఁడిట్లనియె? "అన్నా! యశోదానంద
నుఁడు దగ్గఱ లేఁడననేటికి? మనంబునఁదలచిన పాపములడంగి
పుణ్యములభించును. అదియునుంగాక వాసుదేవుని శాసనం
బునంజేసి మనకు బంధునాశనంబునైన దోసంబు లేసంబు
నులేదు. జన్నంబుసేయకున్నను నవ్వెన్నుండు నిన్నుధన్యునిం
జేయు. అయినను లోకంబునంగల రాజలోకంబులోన నుత్త
మశ్లోకుండ వనుటకుం దగసియ్యాగంబు సుప్రయోగంబుగా
సాగింపనుద్యోగింపుము. యోగ్యంబగునశ్వంబు విశ్వంబునం
గల్గినజాలు. ఉర్వీపతులెల్లరదర్చిన నేన నిర్వహించితెచ్చెద.

ఎచ్చటగలదో యడుగుమనుటయు, సాత్యవతేయుండు కౌంతే యుంగనుంగొని "భీమసేనువాక్యంబు కరము శ్రేయస్కరము. యౌవనాశ్వమహీపాలు నేలుబడినుండు భద్రావతీపురమందు నయ్యశ్వముకలదు కాని యాపురముపోతుటీగకు నైన జొర రానిది. అదిసదా పదియక్షౌహిణుల సైన్యముతో సందడించు చుండు. మనకదిదొరకనేని యీయాగము నిరాటంకముగ కొనసాగును." అనవుడు భీముడదివిని యన్నతో నిట్లనియె

ఆభద్రావతీపురపాలకు డింద్రాదిసహాయుడై వచ్చినను నోటువఱచి నీపాదసాక్షిగ నతనిహయముం బట్టి తెత్తును. వాసు దేవుదయగలవారికెందు నైన దుర్ఘటకార్యము గలదె? కావున నాహయము నేనొక్కరుండఁ గొనివచ్చెద. అట్లు తేకుంటినేని వేదఘోషణలేని గ్రామముననున్నవాడును, తలిదండ్రుల యందు భేదవృత్తి కలవాడును జనులువాడని నూతి నీరుగ్రోలు వాడును బ్రాహ్మణులకడ బొంకువాడును శివాలయములేని యూర గాపురమున్నవాడును, విశ్వాసపాతకుండును దైవ భక్తిరహితుండును బోవుగతికి నేనవశ్యంబు పోదునని శపథం బులు పల్కి కదలనిశ్చయము చేసి యన్నసన్నిధినిమఱుమా టాడక నిల్చియున్న ధర్మరాజాదరమున సోదరుంజూచి యిట్ల నియె. యౌవనాశ్వుండమితబలుండు. తత్సుతుడును సైన్యము లును యుద్ధరంగముల ముక్కాకల నారితేఱిన మహాశూరులు. నీవువీరావేశంబున నెన్నియో శపథంబులు పల్కితివి. నీవెంట

నొక్కరుడై నరావలదా ! యనునామాటలను వినుచున్న కర్ణ
సూనుడగు వృషకేతుడు ధర్మజుంగని“ పెదతండ్రీ ! అనిలజుని
వెంట నన్నంపకూడదా” యనుచున్నంత భీముడు వృషకేతుం
జూచి దయ చెంగలింపగా నిట్లనియె. “కుమారా ! నీవుకడు
బాలుడవు. సమరంబులెఱుంగనివాడవు. అదియునుంగాక
సమరభూమిని దురాగ్రహంబున నీజనకుని జంపిననాటనుండి
యు నీ మొగముగాంచినపుడెల్ల లజ్జాశోకవేదనల నామనంబుఁ
జుఱ్ఱుమనుచున్నది. అనవుడు నావృషకేతుండు భీమునిదిక్కు
మొగంబై యో ''మహాబలా! నాతండ్రికినీ చేసమరమున జచ్చు
ట జాలనుపకారమయ్యె. పాపముంబాసి సద్గతికిబోయె. అది
యునుంగాక నాతండ్రి చింతామణి విడచి గవ్వను చేకొనునట్లం
తరము దొలంగి వసుదేవనందను సేవింపక దయారహితస్వాం
తుడగు సుయోధనుంగొలచె. ఈయనవసరప్రసంగమేల! నే
నిప్పుడ భద్రావతీపురంబునకుంజని యజ్ఞాశ్వముంబట్టి పావని
కిచ్చి మాతండ్రిపాపములనడంచి సద్గతికంపి నాజనకునకొనరిం
చిన యుపకారమునకు ఋణముతీర్చికొనెదన”నుచున్న వృష
కేతుంగాగలించుకొని, భీముడు తనప్రయాణమెఱింగి ఘటో
త్కచసుతుండగు మేఘపర్ణుండు కడుసంభ్రమించుట గని
''పౌత్రా ! నీతండ్రి మాకనేకకార్యములయందు సాయపడి
యె! మేమిరువురము యాగాశ్వముందెచ్చుపర్యంతము నీవర్జు
నుని విడనాడక ధర్మజుంగొలిచియుండుము.” అనమేఘపర్ణుడు

పితామహా! తొల్లి శ్రీరామచంద్రుని చరణాబ్జరేణువున శిలా
కృతివీడిన యహల్యచందమున నాతండ్రి నీకుఁ బుట్టి ముజ్జగం
బుల బ్రశస్తి వహించె. కావున నే నీకు సేవకుఁడ గాదగుదును.
ఇపుడు నిను గొలిచివచ్చి నీవచ్చుటనండగా నిలచియున్న నీవృష
కేతుఁడగస్త్యమూర్తియై యౌవనాశ్వసైన్యాబ్ధినోలఁబట్ట నేను
భద్రావతిలోని హయమును గొనియువలె నతనినుంచుకొని
తడవుసేయక ధర్మజునికడకు వత్తును, నావిని సంతసించుచు
సమీరనందనుఁడు ఘటోత్కచనందను నంగీకరించి నీభాష
ణంబు మదీయశౌర్యభూషణంబయ్యె. అలకుద్రుండు వచ్చి
నను మనముప్పురలో నెదుర్కొనవశంబుగాదని యుద్ధసన్నద్ధు
లగుడు ధర్మపుత్రుండు స్వసోదరపుత్రపౌత్రులంగాంచి హర్షా
శ్రుమిళితనేత్రుండై యగ్నిత్రయంబుకలుగ లోకత్రయంబున
నాకునెయ్యది యసాధ్యంబని యుత్సహించి యుండె. అట్టితరు
ణమున భానుండు పశ్చిమాద్రిని గుభాలునగ్రుంకె.

అత్తరుణమున ధర్మజుఖేధంబు మాన్పి యశ్వమేధంబు
సేయువిధంబు దెల్పి పోవఁ బ్రయత్నించెడి వ్యాసుం బూజించి
తమ్ములుం దానును జేదోయి ముకుళించి వీడ్కొనిరి. పిమ్మట
సాయంసంధ్యాకృత్యములాచరించి యనుజులుఁ గొల్వ సింహా
సనాసీనుండై క్రమ్మఱ చింతాభరంబుఁ దాల్చి, అంతరాయము
లేక హయము వచ్చుటెట్లు? యాగంబు సాగుటెట్లు? మునిమా
టకే నియ్యకొనుటెట్లు? దానదక్షిణాలకు ధనము చేయుటెట్లు ?

దుష్కరమైన యీజన్మమునకు నాప్తుండగు చుట్టంబుదొరకుటెట్లు? దేవకీసూతి తానేయెఱింగి సాయపడకున్న నీపేరుటెట్లు? "హంసరోజాతా! గోత్రిదుఃఖార్ణవంబున మునిగి చేయూర్పుపోనలేకయున్న నాకు నీకృపాదృష్టియను పెద్దయోడ లేకున్న వెలువడుటెట్లు? సుఖంబుగావించుటెట్లు? ఆనాడు కౌరవసభలో లజ్జావారిధినుండి ద్రౌపదినుద్ధరించినట్లీనాడు కలుషనీరధినుండి నన్నుద్ధరింపు" అని పెక్కుదెఱంగుల నక్కమలోదరుం బేర్కొని దీనాతిదీనంబులగు వాక్యంబులం బ్రస్తుతింపగా నవ్విశ్వరూపుండు తత్క్షణంబవచ్చి వాకిటనిలచి ద్వారపాలకుంజూచి "నాయాగమనంబు మీరాజునకెఱిగింపుము. ఎంతవాడైన మహీకాంతుని సమయంబెఱుంగకఁజనవున నంతఃపురమునకుంజనుటనుచితంబ"నిన వాడును వాసుదేవునకు వందనంబిడియిట్లనియె.

దేవా! తామేవేళవచ్చినను సమయంబయని ధర్మసంభవుఁడు మొదటనాకానతిచ్చె. మీరు సమయాసమయంబులడుగవలదు. పరధనాపహారులును, పరదోషనిరతులును, పరవధూరతులును నీదయచెంద లేరు. ధర్మపుత్రునికడ నిట్టి దుర్గుణంబులు లేవు. తమ్ములుం దానుమనంబున నిన్నుధ్యానించుచున్నవారనిపల్కి వెంటనేలోనికరిగి "కృష్ణభగవానులుఁనగరివాకిటనున్నార"ని ధర్మసూతికిం జెప్ప నాతండు దిగ్గన లేచి సహోదరుండై మొగంబులచిరునగవులంకురింప పులకాంకు

రంబులు తనువెల్లనిండ నగ్గరుడాంకుని జేరవచ్చె. శ్రీహరియు ధర్మజుంగదిసి మ్రొక్కెను. ధర్మసూతియు నక్కమలోదరు బిగ్గఁగౌగలించుకొని భక్తిప్రేమలినుమడింప గొంతవడి శిరంబుమూర్కొని యానందబాష్పములు మాళినలంకరించు నట్లుచేసెను. భీమార్జునులు రాజీవయుగళంబునఁ గ్రొత్తావులు తుమ్మెదకవరీతి గోవిందునిపాదములపైబడి మ్రొక్కిరి. ఈరీతి నాపాండునందనులు వసుదేవనందను గౌరవించి యంతిపురంబునకుంజేకొనిపోయి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి యర్హాసనంబుల నాసీనులైనయెడఁ బాంచాలరాజనందన వినయంబుగ నమ్ముకుందునకు వందనంబొనర్చి యరవిందనాభునాకకచ్చెరువందు ధర్మజుంగనుంగొని "నాథా! నిశీథంబున నీవారివచ్చెనని మనంబున భయమందనేల! మనమేకాదు. భక్తుండే యుపద్రవము నెచ్చటఁజెందు నక్కడకు వచ్చి యీయచ్యుతుండద్దానినుండి రక్షించును. ఈవుమనంబున మఱచితివా? ఆనాడు సభలోఁజీరయొల్చునప్పుడందఱు నిర్దయులై విడిపింప సమర్థులయ్యును పేక్షించినప్పుడు హా, వసుదేవపుత్ర! కావు కావుమనన నక్షయవస్త్రములిచ్చి నన్నులజ్జాజలధినుండి దాటింపలేదా? మనము పార్థునంపుదమనునంతలోనవచ్చె. ఈవాసుదేవుడు భక్తజనులకు ముంగొంగుపసిఁడి కాదే, అనిసన్నుతింప ద్రుపదజాతయెడ జాతాదరుండై కృష్ణుఁడు ధర్మజాముగంబైన నాతండు వినయవిస్రంభగంభీరంబుగా,

చ. తలచితిదుఃఖనిర్గతికిఁ దామరసోదరనిన్ను నీవునుం
దలపునకంటెమున్న ప్రమదంబునవచ్చితినామనోరథం
బులుఫలియించె వ్యాసమునిపుంగవు నానతినశ్వమేధమున్
దలచితిచేయనిర్భయత తత్ఫలకర్తవునీవుకావునన్.

అనినకృష్ణుండు, ధర్మరాజా! ధైర్యధనులకు నసాధ్యములైన కార్యములు లేవనుచు భీముదెసఁజూచినగుచు. మందమతియు బహ్వాశియు రాక్షసీరతుండును, నిష్ఠురవాదియునగు నీమారుతి మంత్రిత్వమ్మున కార్యమ్ములన్నియు ఫలింపకుండునా? అంగవిహీనుని, యిల్లటపల్లుని ప్రల్లదుని, నీచస్త్రీరతుని. పొట్టివానిని, చెవిటివానిని, భయపడువానిని, మూఢుని, కాముకుని, వెఱ్ఱివానిని, స్త్రీజితుని, నిర్ధనుని, ఏమఱుపాటువానిని, వీరిని మంత్రులుగాఁ జేసికొనుటనర్థకమని కోవిదులుచెప్పుదురు. భీమసేనుఁడుకార్యభారమూహింపడు, బకహిడింబజరాసంధాదులఁ జంపినయట్లుకాదు. గర్వాంధులును, సత్యసంధులును నిర్జితేంద్రియులును, బంధురదానశీలురును, మహాబలపరాక్రమసంపన్నులగు భూపతులనెన్నడెఱుంగఁడు. నాఁడు పార్థుండే విచారమును లేక సైంధవువధింపఁబ్రతినఁబూనె. నేఁడుభీముడు పూనినప్రతిజ్ఞ యంతకన్నను సాహసతరంబు ఇమ్మహాప్రతిజ్ఞ యీడేరుటెట్లు? నిరాఘాటంబున యజ్ఞఘోటంబు దిగంతరంబులఁజరింపగా వీరులగు భూనాథులు దేవగంధర్వాదులు నంతరాయంబునొందింప నెడరు వేచి యుందురు.

మున్ను శ్రీరాముం డశ్వమేధంబు సేయుచు నశ్వరక్షకు మారుతిం బనుప నతండు శక్తిమతియను పత్తనంబున మహా రథుండగు సురథుచే నశ్వయుతంబుగ పట్టువడ రామభద్రుండు స్వయముగఁ జని యాయుపద్రవము చక్కఁ బెట్టుకొనవలసె. కావున వాయుసుతునకుఁ దోడుగా నీయింద్రసుతుం బనుచుట లెస్సయని పల్కిన కంసమర్దనునకు బకమర్దనుం డిట్లనియె.

"ఓయనఘా? నీవానతిచ్చినయట్లు బహ్వాశిని. మందమతిని. రాక్షసీరతుండను నగుదు. చర్చించిచూడ దేవరకట్టి దుర్గుణంబులు లేవుకాబోలును వినుడు. అతికాముకుండవగుటకు గొల్లయిల్లాండ్రును, నీచస్త్రీరతుండవగుటకు మత్స్యకూర్మ వరాహశరీరములును, బహ్వాశివగుటకు బ్రహ్మాండకోట్లుఘారింపలేని నీబొజ్జయు, స్త్రీలోలుడవగుటకుఁ బారిజాతాపహారణంబును, వామనుడవగుటకు బలిచక్రవర్తియు సాక్షులైయుండ మందమతివగుటచే మఱపొందితివి కాని నీవిలాసములు వేరొ నవశమే, పరిహాసమేటికి? తొల్లి జరాసంధాదుల వధించుట నీ వెఱుంగనిదికాదు. నీదయతోడుగా వైరులజయింతును. అశ్వముం దెత్తును. అధ్వరంబు సాగింతును. ఇది యొకగొప్పగా దలంపకుము. నాహృదయమున నీపాదపద్మంబులనుంచి కులపర్వతంబుల పెకలింతు. గదఁగొని భూమినంతయుఁ జూర్ణము జేతుఁ దిగ్గజంబుల రదనంబులూడదన్నుదు, వేయేల? కృష్ణా! పాండవచాతకంబులకు కాలవర్షంబవైతివి? పంకనిర్మగ్నముగు గోవు

ను గోపాలుసుద్ధరించురీతి పాపపతితుండనగు నన్నుద్ధరింపుమని భీముండు పలుక సంతసించి మాధవుండాతని నాలింగనంబొనర్చి "నీవుధన్యుండవు మాన్యుండవు. భూపతికింగోపంబు తగదు. యుద్ధంబున జాహ్నవీసుతద్రోణకర్ణాదులఁ జంపిన పాతకంబు మత్కరంబునం బెట్టి విశ్వనుతంబుగా నశ్వమేధంబు సాగింతు గాకని"న భీముండు మ్రొక్కి,

చ. అరసిభవత్కరాంబుజ హామందొకటిడ్డనుకోటికొండలై
పెరుగుటఁజేసిదుష్కృతముఁబెట్టగఁ గూడదునీకరంబునన్
నరపతియశ్వమేధసవనంబొనరించిన నాఫలంబునీ
కరకమలంబునందునిడ గానికగానది గాంచునున్నతిన్.

గీ. హయముగోసవచ్చునంతకు యమతనూజు
కాచికొనియుండనీ సవ్యసాచిననుపు
పోయివచ్చెద నీపదాంబుజహాచింత
నాకుదగుసంబళంబుగానళిననాభ.

అని మాటలాడుచుండ ద్రౌపదివచ్చి "ప్రొద్దుచాలగడచె. భోజనంబునకులెండ"న పాండుపుత్రసారసనేత్రులు ప్రసంగంబు చాలించి మజ్జనంబులాడి యిష్టాన్నపానంబులఁ బరితుష్టి నొంది యారాత్రి సుఖనిద్రంబొంది తెల్లవారుజామున వంది

మాగధధ్వనుల మేల్కాంచి కాలకృత్యంబులఁదీర్చి ప్రమోదం బునవచ్చి సభాస్థలినిలచిరి. అప్పుడు భీమకర్ణనందన మేఘవర్ణులు యుద్ధసన్నద్ధులై ధర్మజవాసుదేవులకు నమస్కరించి యంతిపురంబునకరిగి కుంతికివందనంబిడి సెలవుగైకొని యర్జునుం గ్రుచ్చి కౌఁగిటఁజేర్చి "నేతురగంబుఁగొనివచ్చునందాక ధర్మజుంగాచియుండుమని" కవలకుఁ ద్రౌపదికిం జెప్పి మరల మాధవుచరణంబులకుఁ మ్రొక్కి యాజ్ఞగైకొని యావనాశ్వపురికిఁ బోవసమకట్టిరని జనమేజయునకు జైమినిజెప్పినన నాశిష్యబృందములో నొక్కఁడు "గురువర్యా! జైమినీభారతాంతర్గత యశ్వమేధకథావిధానం బెఱిఁగించి మమ్ము ధన్యులం జేసిరి. రేపటిదినంబున మాకునందలి మొదటివీరుని చరిత్రము వినుపింపుడన వల్లెయని యానాటికందఱును యాశ్రమంబున కేగిరి.

యౌవనాశ్వనిచరిత్రము.

రెండవదినంబు సాయంకాలమున గురువరేణ్యుండు శిష్యబృందముతో వచ్చి యథాస్థానమున నాసీనుఁడై "విద్యార్థులారా? నాచెప్పఁబోవు యౌవనాశ్వనిచరిత్రంబు సావధానచిత్తులై వినుఁడు.

యౌవనాశ్వుఁడమరావతీపురంబుఁ బరిహసింపఁజాలు భద్రావతికిఁ బ్రభువరేణ్యుఁడు. అప్పట్టంపు సొబగు వర్ణనాతీతము. అద్దానికై యాదిశేషునకా సహస్రజిహ్వలు చాలవు.

సీ. స్ఫాటికమణిశిలా ప్రత్యగ్రరచనాతి
బంధురప్రాకార భాసురంబు
పాతాళజలఝరీ పర్యాప్తకల్లోల
సుకుమారపరిఖోప శోభితంబు
కనకసౌధాంచల కలితముక్తాఫల
రాజిలీలాగ్రతా రాగణంబు
శక్రనీలశిలావి శాలగోపురరోచి
రసమయజనితమిథ్యాతపంబు

తే. భవనకాసార కల్హారపద్మకుముద
పుండరీక నీలోత్పలషండ సురభి
విపులమధుకర కలనాద విజితపుష్ప
చాపనినదంబు భద్రావతీపురంబు

ఆపురంబున వేదఘోషణంబధికంబగుట నన్యోన్యభాషణంబులు వినరావు. హోమధూమంబు లధికంబగుట ఖమార్గము కానరాదు. యూపసంఘంబుల సందడి యధికమగుట నడువబాటలు కానరావు. అంతియకాక నప్పురము సాధురమ్యంబును శత్రుభీషణమునై, నానాపక్వఫలాతినమ్రతరుసంతానముల చేతను, పుష్పలతాప్రతానముల చేతను, సకలవిహంగరావముల చేతను, నానావర్ణమృగప్రచారము చేతను, సర్వభోగసంపన్నత చేతను సర్వభంగుల నతివైభవోపేతమై యొప్పు. ప్రభావతి యాయౌవనాశ్వభూపాలున కర్ధాంగి. సువేగుండు పుత్రుండు. ఆభద్రావతీపురంబునకు భీమసేనవృషకేతుమేఘవర్ణులు, యాగాశ్వమునకై యరుగుచు నప్పురవైభవంబునకు మనంబున నచ్చెరువందుచు పురసమీపమునకు వచ్చునంత నాభీముడా నగరవైభవము పుత్రపౌత్రులకుం దెలుపుచు, నొక్కకొంకయందు కమలకైరవాదిశోభితంబును, అమలమధుర

నీరపూరితంబునగు నొక్కనీరాకరంబుఁగాంచి, "ఇందేతురగంబులు నీరుఁద్రావుకాబోలు. లేనియెడల నీగిట్టల త్రొక్కుడులచే నీమార్గంబింత మెదిగి మెత్తగ దుమ్మయియుండనేరదు. అశ్వములు నీరుఁద్రావువేళయయ్యె? మనఁగా చెంత పొదరింటఁ జాటువడి యుందమ"నియట్లుచేసిరి. ఆతరుణమున వృషకేతుఁడు భీమునితో, "తండ్రీ! ఈ రాజు సైన్యంబక్షౌహిణీదశకంబు, అందు సగంబశ్వంబు వెంటనిటకువచ్చును. ఆసైన్యంబంతయు గంగాతీరముం జేరిన జనులపాతకసముచ్చయముభంగి, ప్రళయాగ్నిజ్వాలలంబడిన విషంబుచందమున, వాసుదేవు పదపద్మధ్యానంబున మలినమానసునిజన్మమట్లు, గయాప్రజనంబాచరించు సత్పుత్రుంబొందిన పితృవర్గంపు దుర్గతిరీతి నుగ్గునూచమగుచు నీగదాఘాతమున నొక్కనిమిషములో నడఁగిపోవున"నుచున్నంతలో నుద్యద్వాద్యఘోషంబులతోను, ఘనఘీంకారములతోను, నలంకారధ్వనులతోను బయలుదేరి మత్తగజంబులు వచ్చి సరోవరంబుఁజొచ్చి, తమకరంబుల జలంబులు పూరించి యొండొరులఁజల్లుకొనియు, నన్యోన్యవదనసౌరభంబు లాస్వాదించియు, నింకను ననేకవిధంబులఁగ్రీడించి మావంతుల బలవంతమున జలవిహారంబుజ్జగించి పురంబునకుమరలె.

అంతనొక్కనిమిషమునకు వేఱొకకలకలంబు వినరాగా వృషకేతుఁడుదిగ్గనలేచి చూచి నీరుఁదాఁగవచ్చెడిమనశ్వములధ్వనియని యెఱింగి యాతురగంబులవంకకేచూచుచుండ వేనవేలునీరుద్రావిచున్నవియు, పోవుచున్నవియేకాని, యజ్ఞాశ్వము కనంబడలేదు. అంత కర్ణసుతుఁడు "భీమసేనా? యింక యజ్ఞాశ్వము కాన్పింపదు. మిగులనాలోచింప నీరాజు యింటనకట్టి గడ్డియు దాణ నీరుఁబెట్టుచుండెనని తలంచెదన"న భీముఁడు పుత్రా! మనము ధర్మజుని యెదుట నెన్నియేని ప్రతినలు పల్కినారము. రిక్తహస్తంబులతో నెట్లుపోగలము. పుత్రహీనునకుఁబరలోకసౌఖ్యము కల్గనివిధమ్మునను,మంత్రుల మాటలు వినని రాజునకు రాజ్యము నిలువని యట్లును, అంగనాజితుఁడైన మూర్ఖునకు బంధువులు లభింపనిపోల్కి హరిభక్తిశూన్యుని శుభంబులుఁపొందనిరీతి, శివపూజసేయనివానికైశ్వర్యంబు దొరకని యట్లశ్వముంగొనిపోక మనముపురంబున కరిగితి మేని యది యపకీర్తికారణంబని చెప్పుచున్నతఱి నొకవిపులసైన్యంబువడుము బహువిధవాద్యంబులతో నాసహనాశ్వంబు చరణములునేలమోపక కొనరెడుభంగి నడచుచు ననేకభూషణాలంకృతంబై శ్వేతాతపత్రద్యుతులుతనపైవెన్న

లచల్ల నిరుప్రక్కలఁజామరంబుల పిల్లతెమ్మెరనానందించుచు
సార్వభౌమునిరీతి జలక్రీడకు నేగుదెంచె. ఈవిధంబుగవచ్చు
నశ్వముంబట్టఁదమకించు వృషకేతుంజూచి భీముండు "నీకంత
త్రొందరవలదని" మేఘపర్ణునకుంగనుసన్నఁజేయ నాతఁడు భీ
మునకు నమస్కరించి "యోపితామహా! నాకీసేనలెక్క లేదు.
నీవు సెలవొసంగితివేని నిమిషమాత్రంబులోన మందలోఁ
జెవిపట్టి (కేపునీడ్చినవిధమ్మున నీసేనలనడిమి గుఱ్ఱముందెచ్చు
టయుకాక సపుత్రసపరివారముగ యౌవనాశ్వుని మూటగట్టి
నీముందుఁబెట్టెద. మనకిరంతయునేల ? అశ్వంబుచాలునందు
వా, నిమిషకాలములోనఁదెచ్చి యీతరువునకుంగట్టెదఁజూడు
మని సంగరోత్సాహంబున నంగంబుపొదల సింగపుఁబిల్లవిధం
బున నక్కుధరశృంగంబునుండె నేలకుదుమికి మాయాప్రభా
వంబున నంధకారంబుఁగల్పించు కాలమేఘంబులనుత్పాదించి
వానియందు నుఱుములును మెఱపులును యుల్లంబులుఁజల్లు
మనఁబిడుగులను గల్పించి దేవదానవగంధర్వాదులకు భయం
కరంబుగా నాకాశమార్గంబున నిలిచి మేఘనాధుండునుంబోలె
సింహనాదంబుసేయుచు విక్రమింప నవ్విక్రమంబు శత్రుం
డొక్కచారునివలన విని సక్రోధుండై యారాక్షసుండెవ్వడో
యెఱింగిరమ్మని యొక్క దూతంబుత్తెంచిన నతండును సత్వ
రంబుగవచ్చి గగనంబున మాయాడంబరము సలుపు హిడిం
బాపౌత్రుంగాంచి. ఆర్యా! తామెవరు? ఎందులకీవిపరీత

ములు చేయుచున్నారు. దేవేంద్రుండాజ్ఞాపింపగా రమ్మన వచ్చితిని. నిజంబుఁ దెల్పుడన నామేఘవర్ణుడు, "దేవేంద్రుండు నన్నడుగ నంపుటంబట్టి నేకృతార్థుడనైతిని. నేనుభీమసేను మనుమడను. ఘటోత్కచునకుఁబుత్త్రుండ. నన్నుమేఘవర్ణుడందురు. ధర్మజుండశ్వమేధంబుఁ జేయ సమకట్టి భద్రావతీనగరంబునయజ్ఞాశ్వమున్నదనివిని తెమ్మనవగా నందులకై వచ్చితిని. దానికై చేయు మాయావిభూతిగాని వేఱొండుగాదన" దూత యుత్సహించి నోయి యిద్విధంమంతయు దేవపతికెఱిగింప నతండుసంత సించె. ఇటరాక్షసుండొక్కచో మేఘపటలంబుల నుత్పాదించుచు, నొక్కపట్టు వాళ్లవానగురియించుచు వేఱొక్కచోఁ బిడుగులఁబడవైచుచు నొకవైపున ఝుంఝూమారుతము ముంచుచు నొకచోటనంధకారంబును, వేఱొకప్రక్క ధూమ సముదాయంబును బుట్టించుచు నీరీతిగ సైనికుల నెల్ల చీకాకు పఱచి యశ్వంబుపట్టి మూపునం బెట్టికొని గగనమార్గంబున కరిగె. అత్తఱుణమున రాక్షసుండశ్వముంగొనిపోయె. పోయె ననుచు వెఱగందుచుండిరి.

అంతగగనమార్గంబుననున్న మేఘవర్ణునిమీద దేవతలు పుష్పవర్షముంగురిపించిరి. భీమసేన వృషకేతులానందమున సింహనాదముం జేసిరి.

యౌవనాశ్వుండీ యశ్వాపహరణంబు చారులవలన విని పుత్త్రజనబంధుమిత్త్రసహితుండై నిమ్నపతీపంబగు ప్రతా

షంబున వెడలి యాకాశమార్గంబునంజను రథికవరుల నాలుగు వేలననుప వారలంబరంబున కుద్గమించి ప్రపరాక్రమంబున తమసాధనంబుల నతనింజుట్టుముట్టిన నాజెట్టియు నట్టహాసంబు చేసి భయంకరంబై తనుచుట్టుట్టిన మూకలంజించి చెండాడి నిశ్శేషంబుగావించి పట్టితెచ్చిన హయంబు ననిలుపట్టి కట్టెదుర చెట్టునంగట్టి దంషంబువెట్టి నిలచె. అంతఁదిరుగఁగొన్ని సేనలు వచ్చి చుట్టుముట్టిన మేఘపర్ణుండు రోషంబుననాసేనలం దఱుముచు మందరాచలంబుకరణి తత్సైన్యాబ్ధింబడి మథింప సైన్యంబంతయు చెల్లాచెదరయ్యెను తిరుగ సేనాపతుల ప్రోత్సాహంబున సేనలుకూడుకొని పిఱుతిదియక నాతని వసాగ్నికంబులముంచె.

అప్పుడు వృషకేతుండా ఘోరంబగు పోరుజూచి భీమునితో, మహాబలా? మేఘపర్ణుండు కరంబలసినవాడు. ఈ దళంబొక్కని లెక్కసేయదు. నా కాజ్ఞనిచ్చితివేని యతనికి సహాయుడనై సేనలఱూపుమాపెదననిన నమస్కరింప భీముండును ననుమతించె. వృషకేతుండు దశదిశల నిండుకొనునటు నిజధ ష్టంకారము చేయుచు, మేఘపర్ణుని యంతికమునకరిగి, వత్సా! నీవుకడుబడలితివి కానక్షణంతవిశ్రాంతినందు మని యతని ననిపి మదపుటేనుగులపై కుఱుకు సింగపుఁబిల్లకరణి గవిసి, శివుండు త్రిపురాసురసంహారంబుచేసినకైవడి భద్రగజంబులసంహరించి కంభాణంబులవధించి రథకాండంబులనుఱుమాడి భటశ్రేణుల

మర్మవర్మములచెండి మఱియు పలువిధంబుల నాహవరంగం
బున విహరించి సింహనాదంబు చేయుచుండ నాసైన్యమందు
కంఠగతజీవుండొకఁడు రయంబున పురంబునకుంజని యౌవనా
శ్వునకు సేనలుచచ్చిన తెఱంగును గుఱ్ఱముపోయిన విధంబు
ను విన్నవింప నతండు రోషవిహ్వలచిత్తుండై భటునిజూచి,
ఏమిరా? సైన్యమెంతవచ్చినది. అశ్వంబు శత్రులకెట్టుజిక్కె”
ననిన వాఁడు “దేవా! వచ్చినవారు ముగ్వురు. అందులో
నొకఁడు కొంతసైన్యంబును వధించి సవనాశ్వముంగొని యాక
సంబునకుఁబాఱె. వేఱొక్కఁడు సర్వసైన్యమును నశియింప
జేసె. మఱొకడాతనిసమీపమున మూపున పెనునిట్టవాడివంటి
గుదియ సవరించుకొని యుండెన“న రాజు”వారమానుషులు
కానిచో నిట్టిసామర్థ్యంబులే నరులయందు గలవు.

చ. ముగురునుఁ జూడ నాకునద్రిమూర్తులుతప్పదు లేకవాహముణ
బాగరుననొక్కఁడెత్తుకనభోగతి నేగుట యెట్టులెక్కఁగన్
మిగిలినసేననొక్కఁడె హరించివధించుట యెట్టువారిలో
మొగదగువాని కొంతమసి మోవకత్రుంగుట యెట్లు సైన్యముల్.

సరియే! నేఁజేయఁదలచిన యశ్వమేధంబునకు విఘ్నమాచ
రించి, తురంగము దిగిచిన వారితో సంగరాధ్వర మొనర్చి దేవ
తలనెల్లఁ దృప్తిఁబొందింతు ననుచు నాహవోత్సాహంబున
శతాంగమాతంగతురంగసుభటపుంగవసంగతుండై పురంబు నిర్గ
మించి సమరభూమీసమీపంబునకు వచ్చి ప్రళయకాలరు

ద్రుంకుసుంబోలె గదాదండవిరాజితభుజుండై ఖండనంబున కెదురుచూచెడి వృకోదరు విలోకించి యతనితేజోవిశేషంబుల కచ్చెరువందుచు జన్యంబున సైన్యంబునెల్లసమయించి నిజధనుఃకోటివిన్యస్తహస్తుండై యున్న వృషకేతుంగనుంగొని శిరఃకంపంబుచేసి తనమనంబున,

ఉ. కంపితపిగ్విభాగమున గాలిసివచ్చిననన్నొకింతపి
క్షింపడుసైన్య మున్నరకుసేయుచు సింహకిశోరవృత్తిగ
ర్జింపుచునున్నవాడు మదిమృత్యుభయంబిసుమంతలేకయీ
తెంపరికర్ణపాశములు ద్రెంపగనిల్చినయోగికైవడిన్.

అని బలంబుల కర్ణునందనుమీద పంపుపెట్టిన నాతని సంభ్రమముచూచి రోషతామ్రాక్షుండై భీముండు నిజగదాదండమంకించి కదల యత్నించుచుండెను. అంతవృషకేతుఁడు పెదతండ్రి యాడంబరముచూచి యతనికెదురుగావచ్చి, "భీమసేనా! సకలభువనంబులెత్తి వచ్చినప్పుడు నీవురాతగుదువుకాని. యల్పసైన్యంబుపై గదియుటపిమ్మకపై బ్రహ్మాస్త్రమన్నటులుండు. నీపుత్రు నన్నుమన్నించి చూచుచుండుము. ఈక్షణంబున నాకఠోరబాణాగ్నిఁబరబలారణ్యంబు భస్మంబుఁ జేసెద. అఖిలజనులకు దేహంబులస్థిరములు. ప్రాణంబులు చంచలంబులు. పౌరుషంబున గాని కీర్తి రానేరదు.

మ. కరియానన్ పటుపాశహస్తబృధుశంఖగ్రీవచక్రస్తనిన్
పరసేనారమణిన్ వరించితి నుఁ భాగంబునన్నిల్చెని.

ర్భరకేళిన్ వ్రణమాత్రచిహ్నములు సేరన్బోవిగాదింకమా
మరణోత్సాహము నీవుజన్యరతిఁగాంతుస్నేయశస్సంతతిన్.

ఇట్లు వృషకేతుండు పలుక భీముఁడు, "నందనా! ఈ సేనాపధూటి నీకధీనమైన లెస్స అటుగాక నీకుమించిన దాదవ్వులనిల్చి మద్గదాతాడనంబులఁజేవ యడంచెద. అంగనలు గురుశిక్షవలనగదా సన్నుతిగాంతురు. నీవా, పదాతివి. వారారధికులు. నామనిఁగట్టిచేసి నినుయెట్టులంపుదు"ననిన వృషకేతుండు "నీదయ నాకువజ్రాంగిత్రోడు. చింతవలదు. నన్నాజికిఁబంపు"మనుచు నాజ్ఞగైకొని భీమునకుఁబ్రదక్షిణించి మేనువెంచి వీతభయుండై పెంప్లికింజనుగతి మున్ను తనచేతహతంబైన నిర్జీవశరీరఖండంబుల నిండియున్న సమరాంగణంబుజేరి యల్లనగుచు తనపైవచ్చు విరోధిసైన్యముల నెల్లసమయించుచు దనసమీపమునకువచ్చు కర్ణసుతుంగాంచి యావనాశ్వుండిటనియె.

ఓరీకుమారా! కులగోత్రనామంబులు తెలియకనిసేయరాదు. కయ్యంబును నెయ్యంబును సమానులకేతగును. నీయన్వయంబేది. నీవెవ్వరి తనయుండవు. నీనామమెద్ది. నీరాకకుఁగారణంబేమి? చెప్పుమన నతఁడు ఓభద్రావతీశ్వరా? మద్వంశకర్త కశ్యపుడు. పద్మబాంధవుఁడు తాత. వితరణంబున త్రిలోకప్రసిద్ధుండగు కర్ణుఁడు నాజనకుఁడు. నన్ను వృషకేతుడందురు. ధర్మజునశ్వమేధయాశ్వంబునకు వచ్చితిమి. అలకనుంగొను నాతండు భీముఁడు. అతనిపౌత్రుండు నీతురగంబపహ

ించె. నిల్చినసేనలకు నేనునిల్చితిననెను. ఆమాటలు విని రాజు సంతసమంది "ఓవత్సా! తడవు కయ్యంబుచేసి యలసి నాడవు. ఇంచుకంతశ్రమ దీర్చుకొనుము. అదియుంగాక నీవు పదాతివి. నేనుగజారూఢుండ న్యాయంబుకాదు. అరదమెక్కు ము"నవృషకేతుండు చిఱునవ్వునవ్వి "భూవరా!

చ. తెరువులుతాలుగొల్లను పరిదాతలవెవ్వని పీటనట్టియా
సురపతినర్థిఁ జేసినయశోనిధి కూర్మిసుతుండ నీవున
న్నరదముఁబుచ్చుకొమ్మ నెదవందినవందిన కాదెమీఁదసం
గరముఘటిల్లునేచెలిమిగాఁబడుగా కిటుమాటలాడినన్.

నావుడు యౌవనాశ్వమహీశుండు వృషకేతుంగనుంగొని యను రాగంబునొంది మును నీధనుర్విద్యాకౌశలముఁజూపుము" ఓ రాజా! భటులు తురగము సుద్దిచెప్పినప్పుడు మిగులకోపం బున ప్రతిజ్ఞపల్కికొంచు వచ్చుటకాదు. నేనుబాణవృష్టిలో ముంచినయెడ మంత్రజలబులు చల్లినను తిరిగి నీబలమునుకూ లింపనేరదు. మాశౌర్యమును ముందేపరికింపుము. అదియు నుంగాక నీవుసపుత్రమిత్రబంధువర్గయుతుండవై వారలిరువం కల సేవింప తగుసామగ్రితో వచ్చి నిలచియుంటివి. నన్నునేకాకి యనియు సాధనశూన్యుండననియు కన్గొనంగవలదు. నాకు నవ్వనజాక్షుని దయయే యక్షయబలంబు. వేయిమాటలేల? యుద్ధంబుఁజేయ తొలిపోటై నిలచినాడ. సమర్థుండవేని యుద్ధంబునకుఁదలపడుమని వృషకేతుండనియె.

అప్పలుకులకారాజు మిగులఁకోపించి మదావగ్గి శడింబు
రథారూఢుండై కార్ముకంబెక్కిడి పదిబాణంబులేయ నాకర్ణజు
డొక శరంబున వానిఁద్రుంచి యర్ధచంద్రాశుగంబేయ నధిపు
గొడుగుఁజామరయుగంబుజూర్ణమయ్యె అంతటఁబోక మూఁడు
నిశితశరంబు లేయ నవిచాపముఁద్రుంచి యశ్వనివహంబుల
నొంచి రాజదేహమును గ్రంతలుచేసి కూటసాక్షులు
ఘోరనరకంబుబలె నవనింజొచ్చె. విస్మట
యౌవనాశ్వుండు రొండువిల్లోని గుణధ్వనిజేసి యరువది
శరంబు లాశూరుని యురంబున నాటనేయ నెత్తురాగంటుల
నుండి పింజనగ్రోవులరీతిఁబాఱ నగుణమరీచిమాలిక్రియ నా
జిలో నర్కపౌత్రుండువెలింగె. అవ్విధంబున యౌవనాశ్వకర
శాతశరభిన్నవక్షుండై వృషకేతుఁడు కోలనడచిన బెబ్బులిగతి
రేగి నాల్గుబాణంబుల రథరథ్యంబులను సారథికంఠముం దుని
మి జననాథునమ్ములమునుగఁజేసి సేననంతయుఁజీకాకుపఱచి
పనమండలము శరపరంపరలఁగప్పి చీకట్లుగొలుప వెఱగుపడి
రాజాగ్నేయాస్త్రమేసి యాశరంబులు భస్మంబుజేసి వారుణా
స్త్రంబున నద్వహ్నిజల్లార్పుటయు వృషకేతుండు కరంబలిగె
పావక వారుణ దారుణాస్త్రంబులా విభునినేయ నతండు పర్వ
తాస్త్రంబు ప్రయోగింప నది విస్తృతమ్మునఁగ జాల
మఱువ్వగె.

మ, కులిశాస్త్రంబున నమ్మహాశిలలనుగ్గుల్ చేసి హాలాహలా
నలసంకాశములైన బాణములనొనాటింపనల్కన్మహీ
తలనాథుండు కఠోరభల్లమ్మున వత్సంబేయచండాశుమ
త్తులితంబైన శరంబునాటి వృషకేతుండాజిలో మూర్ఛిలెన్

వాని మూర్ఛ కన్నులారఁ గాంచిన భీమసేనుఁడు, "అకటా! ఏను శత్రుల జయించి సవనాశ్వముతో ధర్మజు కడకరిగి నవుడీతని క్రమం బేమని విన్నవింతున"ని యాగ్రహమున సమరాంగణమున యౌవనాశ్వసి పుత్రమిత్రబంధుయుతంబుగాఁ గాలుని పురికనుపని యెడ నాకీబాలుని కోలతీఱనని రెండవదండధరుం బోలె సేనపైబడి నుగ్గునూచలు చేయగా పాఱెడు రక్తప్రవాహమునంబడి రథగజతురగభటాలి గొట్టుకొనిపోవ పోరు ఘోరంబయ్యె.

అప్పుడు భీముని రణస్థలసంచారవేగమున బుట్టిన వాయువుచే చతురంగబలంబులు దేవతలు చోద్యమందఁ బొంగ్గుతో కైలాసమున కేగురీతి నభ్రమండలము నారయుంజనుటయు కాక రక్తంబు గ్రక్కుచు శ్రీహరికీర్తనంబు చెవిజేర్పక దుర్మతి వలన వైష్ణవద్రోహులు ముక్తకేశంబులతో నరకంబున కేగు చందమున దంతములూడి శిరంబులు వ్రక్కలై కూలిన యేనుంగులును, కంఠములు తెగి డొక్కలు మీఁది కెత్తి చాపచుట్టుగ బడ్డ సైంధవములును, విఱిగిన చక్రంబులతోఁ దలక్రిందులైన రథంబులును, గొంతుక లెండి మిక్కిలి వికృతరూపులైపడ్డ

వీరభటులును కలనఁ బ్రోవులు గొనుచుండ నెత్తుఱు వఱదలై పాఱె.

ఆతఱుణంబున యౌవనాశ్వసుతుండగు సువేగుఁడుభీముం జూచి గదాదండముధరించి త్రిప్పుచు రథంబుడిగి తనపేరుచెప్పి శిరంబును వక్షంబును నొక్కపెట్టునఁ బగులనేయఁ దప్పించు కొనుచు పరువిడి భీముండతనింబడవైచి చరణములు పట్టి పల్మఱువిసరెను. ఆసువేగుండును బంతివలెనెగసి వచ్చి వాయుజుంగూడ నట్లొనర్చెను. ఇట్లాభీమసువేగులు కోలాటపాత్రిలట్లు సరుదైనకీలుబొమ్మలగతి గదలతో వేలుపులునుతింపఁ గొంతసేపు పెనగులాడియు, పాదములచే నూరువులచే మోచేతులచే ముష్టులచే పొడుచుకొని పగిలి మోములనుండి కాఱు రక్తముల దొప్పదోఁగి మూర్ఛలందిరి.

అసమయంబునకే వృషకేతుండు మూర్ఛఁదెలిసి,

చ. వదలినద్రిండుఁగొంటి గతివాటముగాబిగియించిమోమునన్
జెదరినఘర్మవారికణచేలమునం దొలఁగించివీపునన్
బొదులమరించి మించిబలుముష్టిశరాసనమున్ఘటించికట్టెదురవిరోధిఁగాంచి యెదనించినకోపము సందడింపగన్.

యౌవనాశ్వునిపై పదునగునైదుశరంబు లేయ నతండు నిజ రథంబుపై నొఱగి ప్రాణములేనియట్లు శరీరమును మఱచి మూర్ఛిల్లె. అంత కర్ణతనయుంఁడరదంబు మీఁదవ్రాలిన ధరణీశ్వరుంజేరి గంట్లవెంటఁగాఱెడు రక్తమును హస్తముచేదుడు

చుచుఁ గరుణాసముద్రుఁగని మస్తకంబునకు దాపున నూరుశరంబులు తలగడగా నమర్చి యుత్తరీయమున విసరి నిట్టూర్పులు పరికించుచు దండమువట్టిచూచి మనమ్ము నియమించి, "నేను ప్రత్యహమ్ము హరిపదారాధనైకతత్పరుఁడనేని శూరతముండగు నీసుకృతరాశి ప్రాణవ్యథలఁబాసి బ్రదుకుగాక యని" శౌరి పదాబ్జములందలంచి దేహంబంటినంతన నశ్వభుండు తెప్ప లల్లార్చుచు గన్నులు మెల్లనవిచ్చి కర్ణసుతు ముఖంబుఁగాంచి నిల్చిన నారాజుంజూచి, వృషకేతుండు తనతొంటితావునకు వచ్చి విల్లంది యుద్ధసిద్ధుండయ్యె. అట్లుతన కెదురుగా సమరమునకు సిద్ధుఁడై యున్న.

ఉ. అశ్వనజాప్తపౌత్రుని ప్రియంబునడగ్గఱికౌఁగలించిలే
నవ్వునయావనాశ్వ నరనాయకుడిట్లను నన్ను వేలుపుల్
ముప్వురు మెచ్చఁబ్రోచిన సముజ్జ్వలమూర్తి వినిన్నెఱింగియుం
జివ్వకుమార్కనందలఁపుచేసిన వెఱ్ఱితనంబుఁజాలదే.

అనియు, ప్రాణసముండగు సఖునకుఁ బ్రాణములర్పించుట స్నేహఫలము. ఇదియటుగాదు. నేనువిరోధిని. ఈప్రాణంబులు నీవిచ్చినవి. నీయిష్టానుసారము నన్నుపనిగొనుము. సూర్యసూనుండగు నీజనకుండ నవరతాభీష్టదాతయైన నతండును నిర్విధంబున నాలమున మరణించిన వానికిఁబ్రాణములీనేరఁడనుచు,

మ. జయలక్ష్మీధవుఁడైన నీకుఁ దగ మత్సామ్రాజ్యభోగంబుల
న్నియు నర్పించితి నీకృపాతిశయతన్నీ రాజసత్రాయతా
క్షయదూత్తంసము మునీంద్రమానససరోహంసంగంసవిధ్వంసన
వ్యయు నద్వైతు భజించి యవ్విభుని సేవం గాంతు నిష్టార్థమున్

అని భద్రావతీశ్వరుండు ప్రియంబున నెంతయు వృషకేతనుని వినుతించె. అంత నయ్యిద్దరును సువేగభీమసేనులున్న యెడకుం జనిరి. యౌవనాశ్వుండు భీమసేనుం గాంచి కర్ణజుండు ఘోరాస్త్రసంతతులఁ దన్ను జంపి రక్షించిన విధంబుఁ గొనియాడె "ఇది మీరిచ్చిన తనువు. క్రతుహయంబు వెంటనరిగి తాము తెమ్మన్న తిథికి మున్నె దిక్చక్రమంతయుఁ దిరిగి కొనివచ్చెద. ధర్మజు దర్శనార్థము వచ్చి పది వేల తెల్ల యేనుంగుల నిత్తు. ఆసమయంబునందే వాసుదేవు దర్శించి హితబంధుయుతంబుగ నా సర్వస్వము నర్పింతు. విశేషించి ప్రాణదాతలతోడి యుద్ధం బసంబంధంబు. నన్ను మన్నింపుఁడు" అనుచున్నంతలో భీమసేను నంతికమునకుఁ బౌత్రుండు యాగాశ్వముం గొనివచ్చె.

అంత యౌవనాశ్వ భీమసేన సువేగ మేఘపర్ణ వృషకేతులు సకలసైన్యంబులతో భద్రావతీపురప్రవేశంబుఁ గావించిరి. పిమ్మట నారాజు నిజభృత్యవర్గము నుచితప్రకారముల నిజనివాసంబులకుఁ బంపి భీమాదిపురస్కృతుండై కొలువుకూటంబున సుఖాసీనుఁడై యుండ పతియాజ్ఞ తలందాల్చి ప్రభావతి సఖులు వచ్చి పసిడిపళ్లెరంబున కర్పూరహారతుల గైకొని

మొదటభీమునింజూచి "నామంగళసూత్రమునకు హాని యొద
వగా మఱలనాసౌభాగ్యము నేసదయుండు నిల్పెనో యతనికి
జయమంగళమగుగాతయ"నియు కర్ణజునికీర్తి లోకవిఖ్యాతమై
ప్రబలుగాకనియు దీవించి నివాళులొసంగి యంతిపురంబున
కరిగిరి. తరువాత నైదుదినంబులకు యౌవనాశ్వుండు భీమ
కర్ణజమేఘపర్ణులతో సకలబంధుమిత్రబాంధవపరివారజనంబు
తో సవనాశ్వమును ముందిడికొని హస్తినాపురంబునకు వచ్చి
ధర్మజుం గదిసి నమస్కరించి యజ్ఞాశ్వంబతని కొసంగ ధర్మజుం
డును యౌవనాశ్వుని కవుగిటం జేర్చి "నేను మొదలు నాకు నైదు
గురు తమ్ములని చెప్పుచు నల్లుడుగో ముకుందుడు దర్శింపు
మనియె. ప్రభావతియు నంతిపురంబునకరిగి కుంతీద్రౌపదులం
దర్శించి మిగులసంతసమందె. భద్రావతీశ్వరుండు కృష్ణునజూ
పించి, "నీపాదంబులుదర్శించి నమస్కరించితిని గాననాజన్మం
బు ధన్యంబయ్యె. భీమాదిశూరత్రయంబు మట్టినాచుటవలన
నాపురంబు పవిత్రంబయ్యె. సమరాంగణమున మరణించిననన్ను
రక్షించుటవలన వృషకేతు శౌర్యంబుకీర్తనీయంబయ్యె. ధర్మ
జుండొనర్చు క్రతువున కుపయోగపడుటవలన నీయశ్వము
జన్మసఫలమయ్యె. వీటికన్నిటికిఁ దోషపీకీనుజోడుయైన క్రీడిం
జూడగల్గె"ననుచుండు నంతలో నర్జునుండు భద్రావతీశ్వరు నా
లింగనంబొనర్చె. అవ్విభుండును, నాతని పలుతెఱంగుల బ్రి
స్తుతించె. నువేగుండును ధర్మరాజాదులకు నమస్కరించి మీ

వృష కేతుకారణమున మాకు కృష్ణాదులదర్శనంబు లభించు టకుఁగలిగె ననుచు నాధర్మజునితో

చ. తురగమువెంటనంపుము కుతూహలివై చని మోహరించుభూ
వరులఁ దృణీకరించి కొనివచ్చెద నధ్వరవేళకన్న శ్రీ
హరివృషకేతురాసుతుఁ బ్రియంబునఁ గౌఁగిటఁ జేర్చె హస్తినా
పురికరుదెంచి రందఱు ప్రభూతపురందరవైభవంబునన్.

ఈయౌవనాశ్వుఁడు పలువుర భూపతులతో బోరాడి యాగాంతమువఱకు నుండి కృతార్థుఁడయ్యె నని జైమిని జనమేజయునితోఁ జెప్పినన నంబాక్క శిష్యులంతః, గురువర్యా! మాకు యౌవనాశ్వనిచరిత్రముం జెప్పి ధన్యులం జేసిరి. రేపటిదినంబున రెండవవీరుని చరిత్రముం జెప్ప వేఁడెద మనుచుండ భానుడస్తమించుటయు నందరును యాశ్రమంబున కరిగిరి.

అనుసాళ్వుని చరిత్రము.

— ⁂ —

మూడవదినంబు సాయంకాలమున గురువరేణ్యుండు, శిష్యబృందముతో వచ్చి యథాస్థానమున నాసీనుఁడై, బాలకులారా? నాచెప్పఁబోవు ననుసాళ్వుని చరిత్రంబు సావధానచిత్తులై. వినుఁడు.

అనుసాళ్వుండు సాళ్వదేశాధీశ్వరుండు. ధమ్మిల్ల యనుసాధ్వీతిలకంబీ విభుని యర్ధాంగి. ఇతఁడవక్రపరాక్రమశాలియు

గుటయేగాక మిగులప్రతాపశాలియు యశోవిశాలియునై యుండెను. కొంతకాలముదనుక నీతనిసోదరుని కృష్ణుండన్యాయంబుగాఁబరిమార్చ నాక్రోధమును మనంబుననిడికొని తరుణ మాసన్నమైన యపుడు కృష్ణుని జయించి పగసాధింపవలయునను యత్నమున నున్నవాఁడు. ఇట్లుండ వాసుదేవుఁడు ద్వారకానగరినుండి సమస్తయాదవవ్రాతముతో, దేవకీయశోదాదులగు నంతఃపురస్త్రీలతో, ప్రద్యుమ్నాది పుత్రపౌత్రనికరంబుతో సర్వసైనికనికాయంబుతో ధర్మజు నశ్వమేధ యాగంబునకు నాహూతుండై కరినగరికిఁ జేరబోవుచు స్వపరివారముతో కాళిందీతటంబున విడిసి యుండె. ధర్మజు నాజ్ఞబడసి యాదవులం బిలచుటకు వచ్చిన భీమునితో తనపరివారమును కాళిందీతటమున విడియించి, హరి దేవకీదేవి కోడండ్రఁగూర్చుకొని యాగాంతమువఱకుఁ గుంతిని సేవించునట్లుగాను, యుషాకన్యసఖులతో ద్రౌపదికుపచరించునట్లును, కుమారవర్గంబుతోఁ బ్రద్యుమ్నుండు ధర్మజుని భజించునట్లుగాను యాజ్ఞలనిడి రేపు సర్వజనమును కదలించుకొని రమ్మని భీమునకుఁ జెప్పి తాను మితపరివారుండై యానాడే హస్తినాపురికిఁ జేరె. అట్లు కృష్ణుండు చేరుటం గని ధర్మజుం డాతని గౌగిలించి యిట్లనియెఁ "బావా! నీవు సకలబంధుజనసహితుండవై రాక నిట్లొంటరిగ నచ్చుట నీకుధర్మమే?" అనుటయు మాధవుండు నవ్వి, "రాజా; బలరామ వసుదేవులు తక్క తక్కిన వారందఱు యజ్ఞదీ

తావిశేషంబులం జూడవచ్చిరి, ముందుగ నీదర్శనము కై నేను వచ్చితిని. రేపు వారు రాఁగలర"న ధర్మజుండర్జునుం బిలచి "నీవుసకలసేనాసమేతుండవై దేవకీయశోదాదుల దర్శింప కుంతీద్రౌపదులఁ గెలంకుల యువతీసహస్రంబులు గొలువ నాందోళికలనునిచి సవనాశ్వయుతంబుగఁ దెరలి రమ్మన" నతడట్లఁ జేయ ధర్మజుండు వారందఱితో గదలి కాళిందీతటంబున నుండివచ్చు యాదవుల నెదుర్కొని ముందు దేవకికి నమస్కరింప దేవకియును ధర్మజు నాదరించి కుంతికి మ్రొక్కెను. ఇట్లు వారందరు తమతారతమ్యంబు లెఱింగి గౌరవించుకొనుచుండిరి.

ఆయుదంతము నెల్ల చారులవలన ననుసాళ్వుండు విని స్వసైన్యంబుగ రయంబున బయలుదేరివచ్చి తనపూర్వపుంబగ. కృష్ణు సాధింపనెంచి తనసైన్యంబు నొక్కయెడ గృధ్రవ్యూహముంబన్ని తాను శత్రుసైన్యమున దూఱి దేవకీయశోదాదులకుం జూపఁదెచ్చు నయ్యజ్ఞాశ్వముంబట్టి నిజసైన్య మధ్యంబున గట్టి తనసేనాని యగు సుతారకునితో,

ఉ. ఈహరిబట్టి తెచ్చుటయహీనభుజాబలగర్వరేఖమై
నాహరితోడసంగరవిహారమొనర్చుట కేతదర్థని
ర్వాహకబుద్ధి వెందగిలి వచ్చునతండునుమీరువిక్రమో
త్సాహమెలర్ప నొక్కమొగి ధాకుఁడుపీక నెదిర్చియుండఁగున్.

శౌరికంటె శూరుఁడులేఁడు. తప్పక నతనింబట్టుఁడు. అట్లుతెంగి యు నెవఁడు పట్టప్రయత్నింపఁడో వాఁడు నాకు హితుఁడు గాఁడు. నిజమైన బంధువు కాఁడు. నిజమైన భటుఁడుగాఁడు. అతఁడు శుకదాల్భ్య శౌనకాదులవలె శోకనికి లోఁబడఁడని తన సేనల హెచ్చరించి తాను మొనతల వచ్చినిలచె.

అంతట కృష్ణుండు కోలాహలం బాలకించి పార్థుని జన రక్షణార్థంబునిచి, ధర్మజుని మూలబలంబుతో నగరి ముందట నుండ నియమించి భీముడును తాను ననుసాళ్వ నెదిరింపఁ బ్రయత్నించుచుండ వృషకేతుండు కృష్ణుని దిక్కు మొగంబై దేవా,

చ. సమరముఖంబున న్నవన సైంధవముం గొనివత్తు బాహుగ
ర్వమునవిరోధి గెల్చికొనిరాక తొలంగితినేని బ్రాహ్మణీ
గమనము సేయఁగోరినజఘన్యజుఁడున్ ఋతువేళలంగుల
ప్రమదఁబరిత్యజించెడుదురాత్ముకుఁబోయెడుద్రోవఁబోవుదున్

అని ప్రద్యుమ్నసహితుండై గృధ్రవ్యూహముంజొచ్చి తృటికాలంబులో సైన్యము దైన్యఁబునొందింప ననుసాళ్వుండురెట్టించిన క్రోధంబుతో ప్రద్యుమ్నుంగదిసి మూర్ఛనొందించె. కృష్ణుండు తనయుని పాటుఁజూచి తనసూతుండగు దారకునితో" రథము ననుసాళ్వుని వైపునకుఁ బోనిమ్మని'' పాంచజన్యంబు పూరించు నంతలో భీముండు గదాదండముడితుఁడై రిపుసేనం దరిమి పీనుగు పెంటలు గావింపు చుండెను. వృషకేతుండది చూచి

"పెదతండ్రీ! నేనాసించిన కదనఫలంబు నిట్లు కైకొనుట
నుచితంబ"నిచెప్పుచుండ ననుసాళ్వుండు భీముని రణస్థలి
వ్రాలునట్లుచేసె. మురారి భీముని స్థితింజూచి "నిలు"మని
యను సాళ్వునెదిరింప నతండు కృష్ణుతో,

చ. మిడుకమదగ్రజన్ముగుక మీదికిఁగట్టుక పోయిబావిలో
గెడపిలివట్టి నిన్నిపుడు గీటణగింపకఁబోవనిత్తునే
కొడుకుమఱందియుంబడిన కోల్తలఁజూచి రసాతలంబులో
నడగినమానిమానస గృహంబులుచొచ్చినఁబంతగించినన్

అనుచు నాలుగుతూపుల నేసిన నశ్వంబులు రథంబును వెనుక
కీడ్చుకొని పోవుచుండ దారకుడు తనశక్తినుపయోగించి మగు
డ యుద్ధభూమికింద్రిప్పెను. అపుడు కృష్ణుండనుసాళ్వునిపై
పదమూడు క్రూరనారాచంబులేయ నతండు వానినన్నిటిని
భేదించి తీక్ష్ణమగు వేఱొకబాణంబేయ హరి రథంబుపై
వ్రాలె, ఆసమయమున కృష్ణుని పాటుఁజూచి చెల్లాచెదరైన
సర్వసైన్యమును ప్రోత్సహించి వృషకేతుండు తిరుగఁబోరికి
సమ్ముఖంబుచేసి "అనుసాళ్వా "నిలునిలు"మని పదిబాణంబు
లేసెను. అతడును వృషకేతుని బాణవర్షమున ముంచె. కర్ణు
పట్టి యతని తేరిహరులంద్రుంచి విరథుంజేయ ననుసాళ్వుండు
శత్రునిరథంబు మీదకుఱికి యాతనిందన్నిన వృషకేతుండను
సాళ్వుని పుడమింబడద్రోసి యల్లెత్రాటితో నిఱ్ఱిని గట్టినట్టు
బంధించి తెచ్చి హరిముందట బెట్టె నచ్యుతుండు,

క. ధన్యుండ వీవు త్రిజగ
న్మాన్యుండవు నీవు కర్ణనందన నేఁడీ
జన్యమున నీవు దక్కఁగ
నన్యులకిటుపట్టి తేరనలవియెవీరా.

అని వృషకేతుం గొనియాడుచుండ ననుసాళ్వుఁడు మూర్ఛఁదేరి కృష్ణుంజూచి "స్వామీ! తమపాదములు నేటికి నమస్కరింపఁ దొరకె. నీమహిమఁ గనుగొన నెవ్వరితరము. కర్ణనందనునకు జయ మీఁదలంచి యట్లు చేసితివి." అని ప్రశంసింప కృష్ణుండతని బంధంబు విమోచనంబు చేయించి కౌఁగిలించి ధర్మజుకడకుం గొంపోవ ననుసాళ్వుండతనికి నమస్కరించుటయు ధర్మజుండు "నీవు నాకు వృకోదరాదులయట్టి గాదిలి సోదరుఁడవు గాన క్రతురక్షణంబున సావధానుండవై యుండుమనెను." అనుసాళ్వుండును సవనాశ్వంబుతో వివిధదేశంబులు తిరిగి యాగాంతము వఱకు నుండి చరితార్థుఁడయ్యె నని జైమిని జనమేజయునకుఁ జెప్పినట్లుగా జెప్పిన నాశిష్యసంఘములో నొకఁడు గురూత్తమా! మాకు రేపటి దినంబున మూఁడవవీరుని చరిత్రంబు వినిపింపుఁడన వల్లె యని యానాటికందఱును యాశ్రమంబున కేగిరి.

నీలధ్వజుని చరిత్రము.

నాలవదినంబు సాయంకాలమున గురువరేణ్యుండు శిష్యబృందంబుతో వచ్చి యథాస్థానమున నాసీనుఁడై బాలకులారా! నాచెప్పఁబోవు నీలధ్వజుని చరిత్రమును సావధానచిత్తులై వినుఁడు.

నీలధ్వజమహారాజు యామ్యదిశామండల మండనంబగు మాహిష్మతీ పురాధీశ్వరుండు. అప్పురంబు నర్మదాతటంబున నున్నయది. సునంద యానీలధ్వజుని భార్య. ప్రవీరుండను వీరాగ్రేసరుండతని పుత్రుఁడు. నీలధ్వజుని కూర్మి పుత్రుంఁడును మదనమంజరియను నాతనిస్నుషయు నర్మదానదిని జలకేళిఁదేలుచుండిరి. ఆసమయంబునకే ధర్మజునశ్వమేధీయ హయంబు పార్థుఁడు ససైన్యముగ వెంటరా మాహిష్మతీపురప్రాంతమునకు జేర అత్తఱి ప్రవీరుండాయశ్వంబును తనయర్ధాంగికిఁజూపుటయు నాపె, "ఓనాథా! నీశాలయందిది యుండఁదగినది. ఏమన? నీరాజ్యలక్ష్మికిది ప్రథమోదాహరణంబు గాదా, యనిన" సంతోషముతో దానినింబట్టి నుదుట నున్న బిరుదాక్షరములను వివరముగ లోలోననె చదువుకొనె.

ఉ. దుర్జయ రాజమండల విధుంతుదమూర్తి యుధిష్ఠిరక్రతూ
త్సర్జితమైన యీహయవతంసముఁ ద్రిమ్మఱ నంగరక్షగా
నర్జునుఁడేగుఁదెంచె నిటలాక్షుని గెల్చినజోదు విక్రమో
పార్జిత లీలఁబట్టుఁడు రయంబున శూరులు ధాత్రిగల్గినన్.

అనునీపద్యముం జూచి, "ఓవనితా! నీవునుసఖులు నింటికిఁ బొండు. ఈహయము వెంటవచ్చునతని గెల్చిరా'నివచ్చెద నన" నాముగుదయు సఖీపరీకృతయై వనవిహారంబు చాలించి పురంబుఁజేరె. ప్రవీరుఁడు తనభార్యను గృహంబునకనిపి హయంబు నొకచో గట్టి సైన్యసమేతుండై యుద్ధమునకు సిద్ధమైయుండె.

అంతనయ్యర్జునుండు కాలకృత్యంబులం దీర్చుకొని ధనుష్టంకారము సేయుచు నశ్వమును వెదకనున్నంతలో వృషకేతుండా యశ్వముంగట్టివైచి సమరంబున కెదురు చూచురా కొమరు సమీపించి "ఈయశ్వముంబట్టిన దెవ్వరో యీక్షణంబ దానిని విడువకేని యీకర్ణసుతుఁడు వారిమానప్రాణంబుల హరించు"ననుచుండ నాప్రవీరుడించుక చిఱునవ్వునవ్వి "ఓరీ! నీకుసామర్థ్యంబు కలదేని యనిసేయుము. లేదేని పొమ్ము. విస్తృతమ్ముగఁ బ్రసంగించితివేని మున్నునిన్నుఁజంపి పిదప నా క్రీడిం దెగటార్చెద'ననుచునాలుగేసి బాణముల వృషకేతుని, తద్రథ రథ్య సారథి హరుల వక్షంబులఁబగిల్చిన నాకర్ణజుండు మిగులకోపించి యేఁబదితూపుల నాతనిసారథింజంపి హయంబుల నొవ్వనేసెను. దానికావీరుడెంతయు నలిగి వృషకేతునొక

ఘనశస్త్రంబుచేతను, అనుసాళ్వ నొకతీక్ష్ణశరంబున నురంబు నాటినేయ ననుసాళ్వుడొక బాణమ్ముచే నాతనిపుడమిపై బడవైచె.

ఇంతలో నీయుదంతంబంతయుఁ జారులవలన నీలకేతుండు విని సక్రోధుండగుచు నక్షౌహిణీత్రయ సమన్వితుఁడై సమరాంగణంబున కరుదెంచియనుసాళ్వని బాణపరంపరలఁ గప్పి సర్వసైన్యమును పటాపంచలు చేయ నర్జునుండా నీలధ్వజుని శరాంబుధిముంచుటయు నావిభుని యిల్లటపుటల్లుడైన ధనంజయుండస్త్రమై నిలిచి యాధనంజయుని సైన్యంబును గాల్పనాయర్జునుండు వారుణాస్త్రమేసినను చల్లారకయుండ నప్పుడా నీలధ్వజుండు సవనాశ్వముంగొని స్వపురంబున కరిగె.

ఉ॥ అప్పుడు క్రీడివహ్నికిఁ బ్రియంబునఁ జేతులుమోడ్చి దేవయీ
చొప్పున సేనకుంజుఱుకుఁజూపుదురే యికనేడు క్రొత్తగా
చెప్పెడిదేమి నీవుకృపచేసిన వీరథచాపతూణముల్।
తప్పక శాంతిగైకొను ముదంబుననిన్ శరణంబు వేడెదన్॥

గీ॥ ధర్మజుని కార్యమఖిలబృందారకులకు
నాననము నీవు నీకుఁబ్రియంబుగాఁగ
జేయఁబూనిన క్రతువుఁబక్షీకరించి
కరుణ దళుకొత్త రక్షింతుకాక యనుచు॥

నెన్నివిధంబులఁ బ్రస్తుతించినను శాంతింపకుండుట నాధనంజయుండా ధనంజయునిపై నారాయణాస్త్రంబుం బ్రయో

గించె. అత్తఱి పావకుండా సాయకంబుచూచి మిగులభీతిల్లి విప్రరూపంబున నర్జునుపాలికేతెంచి వినయంబున "క్రతువు లొక్క శతంబొనర్చినను, దానంబులు వేయిచేసినను, లక్ష తీర్థంబులు సేవించినను, కోటివ్రతంబు లాచరించినను, శ్రీనారా యణ నామోచ్చారణకు సాటిరావు. హరివిసర్జించి దేవతాం తరముఁ జేరుట పాలమున్నీరు విడచి మేకఁబిదుక జూచినట్లు. కాన నవ్వనజాక్షుని సేవింపుదువు. నీహయంబుతో నీలధ్వజుం గొనివచ్చి నీముందరనుంచెద ననుచుఖాండవదాహంబు నాటి తనపూర్వమైత్రిందెలిపి భంజనమునఁబడ్డ సేనను మగుడఁ బ్రతికించి తనమామపాలికింజనె ననిజనమేజయునకు జైమిని చెప్పినట్లు చెప్ప నందొకశిష్యుండు లేచి "మహాత్మా"! దేవ తలలో నొక్కరుఁడగు నగ్నిదేవుండు నరుఁడగు నీలకేతునకు నల్లుడెట్లయ్యెనని యడిగిన గురువిట్లు చెప్పందొడంగెను.

నీలధ్వజుఁడు తనకగ్రమహిషి యగుజ్వాల యందు స్వాహాదేవి యనునొక కన్యంగాంచె. ఆపె చక్కని యందము కలిగి యౌవనవతి యగుడు రాజామెకుఁ బరిణయం బొనర్ప నెంచి భూమండలమందు గలరాకుమారుల చిత్రపటంబులఁ దెప్పించి కూతునకుఁజూపి యందొక్కని వరింపుమనుటయు నాపె, "మనుజుల సత్యవాదులును, పెనులోభులును, మోహ మతులునగుట నేననిమిషులందొకని వరింతు" ననెను. అంత రాజు "యింద్రుని రప్పించెద వరింపుము" అనుటయు నా

కన్య, "అతఁడు కులగోత్రభేది. అలఘు తపోవిఘ్నకారి జారుడు. అంతియేకాక నుపేంద్రుని దమ్మునిగా దలచు కృతఘ్నుడు. కాననే"నగ్నిముఖా వై దేవాః "అని నిగమములు చాటుచుంటఁ బావకుని వరించెద"ననుచు నెంతేని నయవినయభక్తియుక్తులనాతని బూజించె. అతండందులకు మెచ్చి విప్రరూపంబుఁ దాల్చి నీలధ్వజుని కడకరిగి నీకూతు స్వాహాయను దానిని నాకుద్వాహమ్ము గావింపుమన రాజు "ఆపె పావకుని దక్క నొండొకని వరింపదు. నాకూతులలో నొక దానినియిత్తు ననుటయు" హుతాశనుండు తనయాకృతిం జూపె. అంత రాజు తనకూతుం బెండ్లిసేయుటయునాడు మొదలు పురరక్షణంబును నాహవజయంబును జేయ నస్త్రరూపమున నిల్లటపుటల్లుడై యుండును. అనిగురుండు చెప్ప శిష్యుండు తరువాతి వృత్తాంతంబు వినిపించుమనుటయు నిట్లు చెప్పఁదొడంగెను.

అటమీఁద హుతాశనుండు రాజునొద్దకుఁబోయి సస్మితుండగుచు, "భూనాథా; అయ్యర్జునుండు మనకుదుర్జయుండు. అనేకవిధంబుల నతడు నాకునుపకారియు, నారాయణునకు విశేషించి మిత్రుండునునగుట నీవాతనితో విరోధింపక హయముం గొనిపోయి యప్పార్థునకొసంగి కృతార్థుఁడవగు మనియె. అపుడు రాజు జ్వాలంగని" అగ్ని మనకుహితవుఁ దెల్పె. ఇయ్యాగాశ్వముం గొనిపోయి పార్థున కిచ్చెదనని చెప్పుటయు నామె భర్తం జూచి,

ఉ॥ పట్టిన కార్యమీశ్వరుఁడు పట్టి పెనంగిన జేరనీక చే
పట్టుట రాజధర్మమని పల్కెడు నీతివిదారంగికీర్తికిం
పట్టగు సాహసంబు నిజబాహుబలంబును వీటిబుచ్చి యీ
పట్టిన వాహముం దిరుగఁ బంపిన నవ్వర నోడిభూపతుల్॥

కం॥ ధరయెల్ల నేలు గెలచిన
సురరాజ్యంబేలు తెగిన శూరున కెవుడున్
దుర మొనరించుటమంచిది
పరులకుఁ బ్రియమాచరించి బ్రతుకుటకంటెన్॥

అనిన నామాటలు పాటించి నీలకేతుండు చతురంగబలయుతుండై వచ్చి పార్థుతోఁ దలపడుటయు నతఁడుకోపంబున బాణములవర్షించి శత్రుసైన్యంబెల్ల శూన్యంబుగావించినను, చలింపక నొకింతకాలంబు పెనంగి తుదకు మూర్ఛిల్లుటయు సూతుండు తేరుపురంబునకుం దఱిమె.

అపుడు రాజు జనన్యంబునఁ దనవారెల్ల మడిసిరనియు, "స్త్రీబుద్ధిః ప్రళయాంతకః" యనుట నిజంబనియుఁ దనభార్యను దూషించి పురంబువెడలఁగొట్టి, సవనాశ్వముతో మఱికొన్ని యితరకానుకలఁ జేకొనిపోయి యర్జుననికర్పించి మ్రొక్కి నీతో హయరక్షణకై చనుదెంతునని బతులు దేరి పోయెను.

జ్వాలయుఁ దనపరాభవంబునకు మిగుల వగచుచుఁ గాశికింబోయి యన్నపాదంబులపైబడి జరిగిన వృత్తాంతమంతయుఁ జెప్పి దీనికంతకుఁ గారణుం డాక్రీడియనియుఁ జెప్పి,

నీవుదక్క నానెగులుతీర్ప నింకెవ్వరుగలరని నతండు సోదరితో
"అర్జునుం డశ్వంబువెంటనే టరేపటననిచ్చుటకువచ్చు. అప్పు
డశ్వయుతంబుగ నాతనింబట్టి వధించి నీపగఁదీర్తుననియె. అట్ల
నుడు నాపెముట్టినజగడంబీవేళనె తీర్పవేని యేండ్లుకడచిన
నీవేమితీర్పెదవన నతండాగ్రహించి "పాపాత్మురాలా ? అటు
చొచ్చిన యిల్లుచెఱచితివి. ఇటపుట్టినిల్లు చెఱచెదనని యేతెం
చితివికాబోలు. రెండిళ్ళకుఁ జెఱుపనచేటవైతివి. ఏమిచేయను?
పొమ్మను"టయు నామాటవిని యాపె భాగీరథీసమీపంబు
నకువచ్చి పేరోడయెక్కి దరికిఁజనగఁదన వామచరణమజ్జలము
సోక "శివశివా, పాపాత్మురాలి నంటితినే" అనుచు నాగంగను
దూషించెను. ఆయోడనున్న తీర్థవాసులందఱును "భూషించు
టకుమాఱు దూషింతువేల" యనుచుండ నాగంగాదేవి
ప్రత్యక్షమై, "తల్లీ? నాయందెట్టి యన్యాయంబుఁ బొడగంటి
వ"ని యడుగ సురనదీ; నీవేద్దుర సుతుల మ్రింగితివి. కడ
పట నొక్కడునిల్వ నాసత్యవ్రతుని శిఖండి పాఱిపునర్జునుంను
మడియించె. నీసుతుంజంపినవానిని సాధింపఁదలపవు. కనుక
పుత్రహీనవగుట నిన్నంటరాద"న నాగంగాదేవి "యర్జునుని
శిరం బాఱునెలల్లో ధరపైబడు" నని శపించి యంతర్హిత
యయ్యె. జ్వాలయు నదీతీరమ్మున జిలిపేర్చుకొని మరణించెను.
నీలధ్వజుండును యాగాంతమువఱకు నటనుండి ధర్మరాజామల
సేవించి కృతార్థుడయ్యెనని జనమేజయునకు జైమిని జెప్పినట్లు

చెప్ప నాశిష్యకోటిలో నొకడు రేపటిదినంబున మాకునాలవ శూరునిచరితంబు వినిపింపుమనుడు గురుండువల్లెయన నాటి కందఱును యాశ్రమంబున కరిగిరి.

హంసధ్వజచరిత్రము

ఐదవనాడు సాయంకాలమున గురుండు శిష్యబృందంబుతో వచ్చి యథాస్థానంబున నాసీనుడై, ఛాత్రులారా! నాచెప్ప బోవు హంసధ్వజునిచరితంబు సావధానచిత్తులై వినుడు.

హంసధ్వజమహారాజు వింధ్యశైలప్రాంతమునందలి చంపకాపురంబేలు యేలిక. మహాబలులగు ధనబలసురథసుధన్వసుబలధర్మబాహు లతనిపుత్రులు. శంఖలిఖితులను ద్విజులు వారి పురోహితులు. ఆరాజునకు నత్యంతశౌర్యనిధులగు సప్తతిసంఖ్యసైనికులుండిరి. అందొక్కొక్కనికి డెబ్బదివేల గజంబులును, అన్నియ మణిస్యందనములును, లక్షగుఱ్ఱంబులును, లక్షవీరభటులును, నుండిరి. ఆపురమునందలి సర్వజనులును విష్ణుభక్తినిరతులును నేకపత్నీవ్రతస్థులును సత్యభాషణులును సమరోత్సాహరతులు నై యుందురు. ధర్మజుని యశ్వ

మదీయహయంబును దానివెంట ససైన్యముగ వచ్చు నర్జునుని
రాకయు దూతలవలన విని రాజు తన సచివులతో,

చ. ఇల మఖవాజివెంట నమరేంద్రతనూజుఁడు వచ్చుచున్నవా
డట చతురంగసైన్యయుతుఁడై చని యేనును నత్తురంగముం
దటుకునబట్టిదర్ప ఘనరణంబొనరించెద నంత భక్తసం
కట మెడలింపవచ్చు హరిఁగాంచి కృతార్థుడనై సుఖించెదన్

అని యుద్ధసన్నాహము చేయించుచు సుధన్వసురథాది కుమారుల రావించి సమరంబుచెప్పి శంఖలిఖితులతో “యుద్ధమునకు రానివారల కాగినచమురుకొప్పెరలలోన పడవైవుడని” చెప్పి తాను సేనాసమేతుఁడై యేగెను. ఆసమయమున నతని మూఁడవకుమారుండగు సుధన్వుండు సమరభూమికి వచ్చుచు తల్లివలనదీవనలువడసి సోదరినాదరించివీడ్కొనిభార్యసదనమునకేతెంచి తనగమనమెఱింగింప నామె పతికి కర్పూరనీరాజనమర్పించి నాకోరికచెల్లించి పొమ్మనిన సుధన్వుండిది తరుణంబుగాదు. విజయుని జయించివచ్చి నీకోర్కె దీర్తునను. అంత నామె నీవు నేటిదాకఋతుధర్మము విడనాడవు. కావున నీకు నేఁ దెలియఁగ విన్నవించితి. మదీయమనోరథంబు ఫలింపఁజేసి పొమ్మనుటయు నతండు దివాప్రసంగము కూడదుకదా? నృపాలకు డుగ్రశాసనుండు, రణభేరీ ధ్వానంబు వినినతోడనే సైనికులెల్లఱు నర్జునుంవాకె నిర్భయమున నేగిరి. ఇంత నేరాలసించిన శంఖలిఖితులు నిర్దయులై తైలకటాహంబులఁబడవై

తురు. రమణీ; తావకఋతువాసరంబులు పెక్కు కలవుగాని నేఁడుదక్క వైరుని జయింప నవకాశంబు లేదు. సమర మొనరించి వచ్చి నీకోరిక చెల్లింతు ననగా నామె, " నాథా; నేటితో పదాఱుదివసంబులు నిండె నిగమార్గధర్మము లీవెఱుంగవా? కలనికి రాకపోయిన శంఖలిఖితులు నూనెకాఁగులలోఁ బడ వైతురని పల్కితివి. భ్రూణహత్యకు యమదూతలు పెట్టు బాధలల్పములా? యనుచు డగ్గఱిన దూరమాలోచించి యతండు పత్ని యభీష్టంబు దీర్చి పయనమయ్యె. అంత నక్కడ హంసధ్వజుఁడు, సుధన్వుండుభండనంబునకు రాకుండుటెఱిఁగి భృత్యాగ్రేసరులంగని, నీవు మదాజ్ఞాభంగంబుఁ గావించినవాని నించుకేనియు సందేహింపక మత్పురోహితుల ముందఱ బెట్టి రమ్మని యాజ్ఞాపింప వాడేగి, రథారూఢుండై యుద్ధమునకు వచ్చుచున్న సుధన్వుంజూచి యాగ్రహపడి, ఓరాకుమారా! నీతండ్రి తన యాజ్ఞనుల్లంఘించినందులకుగా నిన్ను శంఖలిఖితులకు నొప్పగింపుమనియె ననసుధన్వుండు "ఓసేనానీ, తండ్రియందు సుతుండును పతియందు భటుండును సర్వప్రాణ వంచనములుచేయక కార్యపూర్తిగావింపవలయును. నాకుఁ దండ్రియును నాథుండును దానఁగావున మజ్జనకుని యాజ్ఞ వర్తించుటే జన్మఫలము" ని రథంబుడిగిన వెంటనే పరిజనములు పట్టుకొని పోయి శంఖలిఖితులకడ్డముగఁ బెట్టి యిట్లనిరి. ఈతఁడు, ప్రభువు సవ్యసాచిపై దండెత్తిపోవునప్పుడు వెంటనే రాక

భార్యఁబుత్రుఁబుత్రియడుగఁ గామాంధుఁడై యింటనేయున్న వాఁడు. రాకొమరుఁడని చూడక రాజు మీముందటఁ జేసిన శపథంబున నితనిని తైలకటాహమున గట్టివేయింపుఁడనియె. అప్పుడు కింకరులట్లో శంఖుఁడు వినునట్లుగా లిఖితుండిట్లను. ఏమనుజుఁడు భూమియందుఁ దాఁ బలికినవాక్యము సత్యముగ నడపుకొనజాలఁడో వాఁడు శతవత్సరములు రౌరవమునఁ బడి యుండును.

మ. తనరాజ్యంబును విశ్వధాత్రియును తాత్పర్యంబునన్ గాధిపు
త్రున కర్పించి కళత్రము న్వరకుమారున్ గాశిలో విక్రయిం
చి నిరూఢంబగు సత్యమువ్వరఁ బ్రతిష్ఠించెన్ సురల్మెచ్చగా
జననాథాగ్రణి సార్వభౌముఁడు హరిశ్చంద్రుండు విఖ్యాతిగన్

అంతియకాక దశరథుండు మును కైకతో నాడినమాటలు సత్యముగాఁ జేయ శ్రీరాముఁ డటవికి నిచి తనుప్రదోలంగలేదే ? సత్యవిహీనుఁడైన రాజుకడ కోటి సువర్ణములువచ్చినను నిల్వకూడదు. సత్యరహితుండగు భూవిభుదుష్కృతంబు, " రాజా రాష్ట్రకృతం పాపం రాజపాపం పురోహితః " అనునట్లు పురోహితునకగు. ఇఁకనొకఁడన నేల? రాజాజ్ఞ యెల్లర కవిలంఘనీయము గుట సుహృత్పితృమాతృబాంధవానుజులుకూడ వధ్యులగుదు రనిన సుధన్వుండు మెల్లగ నగుచు రత్న విభూషణావళులఁ బరిత్యజించి తులసీ మాలికాదులధరియించి మనమునఁ గమలాక్షును పనిషద్వచనంబుల స్తుతించుచు నాలసిం

పడఁ గాగిన నూనె తొట్టెయందు నిరుకేలంబట్టి త్రిప్పుచుగు నకేగు భద్రకిరిమాడ్కి సంతోషంబునఁ జొచ్చె. హరిదాసులు సత్యసంపదల నుల్లసిల్లెడు బలవంతులుగదా ? అపుడు తైలకటాహమున కంఠదఘ్నమైన భూపాలసుతువదనము కాళిందీనదములోని కమలమట్లుండె. ఆహరిభక్తునకాయుష్ణతైలము శరత్కాలచంద్రికయై తనర్చె. ఇది యింద్రజాలవిధంబు కాబోలని శంఖలిఖితు లాశ్చర్యపడి తైలంబు పరిశోధన చేయవలెనని నారికేళఫలంబొండందు వేయనది పగిలి పెంచికలు ప్రజల కనుకొవ్వఁజేసె అత్తఱినాద్విజులు " ఇతఁడా ప్రహ్లాదునట్ల హరిభక్తుడు. విష్ణుభక్తుని పరాభవించిన దురితోపశాంతికి మన దేహంబు లీతైలకటాహంబులఁ బడవేయవలెన"ని యుభయులును నూనెతొట్టెలందుఁ దుఱికిరి. దేవతలా భక్తత్రయముపై పుష్పవర్షముం గురియింప నాద్విజులు, "సుధన్వా; నీసత్యవ్రతంబునకును నీహరిభక్తికిని దిక్పాలకాదులు మెచ్చిరి. నిన్ను నొప్పించి మేము పాపకర్ములమై మగుడ నీదేహ సంసర్గమున పవిత్రులమైతిమని మువ్వురును కృతస్నానులై హంసధ్వజు పాలికరుగ నతండును పురోహితులవలన తనపుత్రు మనఃపరిశుద్ధి యెఱింగి సంతసించి సుధన్వునకు సేనాధిపత్య పట్టాభిషేక మొనర్చిన నతండును తండ్రికిఁ బ్రణమిల్లి శంఖలిఖిత ద్విజవర్యులు సన్నుతింప యుద్ధభూమికి శత్రుసేనలపై తన సేనలఁబురికొల్పి నడిపించుచు నుత్సాహంబున వెడలె.

హంసధ్వజుండును తన సైన్యమును పద్మవ్యూహముగా సమర్చి దానినడుమ సవనాశ్వమునుంచి కదలి వచ్చుచు తన కెదురుగావచ్చు విపక్షసైన్యంబు నాలోకించి యాహవంబునకు మోహరించు సమయంబున నర్జునుండు ప్రద్యుమ్నుతో, నీవును రాజులును నాభుజబలంబు తెలిసి వీక్షించెదరు. హరి, సేనంగూర్చి నన్నంపెగాన శత్రులు నాపాలని చెప్పుచుండ వృషకేతుండది విని,

చ॥ పుడిసెడు నీటిచే నడగిపోయెడు ధూళికిఁగాలమేఘముల్
దొడరునె, రెప్పవేయఁజెడు దోమలమీఁద సుపర్ణుడే త్రిపో
గడగునె యాసుధన్వ రథికప్రభుడెన్నగ మీకు నీడుగా
దుడుగుఁడు సంభ్రమంబితనినోర్చెద దెచ్చెద నధ్వరాశ్వమున్

అనియర్జును నాజ్ఞవడసి యెదుర సధన్వుండగు సుధన్వుం జూచి మార్కొన నతండు "పడగపై గోరాజుండుట నితండు శుక్రినూతి కాడని యెఱింగి "నీవంశమేది" యనిన కర్ణపట్టి, కశ్యపముని గోత్రకర్త. నీవెవ్వని యనిలోఁ గోరి భేదింపఁదలచితి. నతండు మత్పితామహుఁడు. అధికప్రదాతయగు కర్ణుండు మాతండ్రి. నన్నువృషకేతుడందురనిన సుధన్వుండు, మధుస్యందనుఁడు మద్వంశగురుఁడు. హంసధ్వజుఁడు నాతండ్రి. నాపేరు సుధన్వుండు. సంగర మొనర్పుమనియె. అంత వృషకేతుడు క్రోధకషాయితాక్షుఁడై శరపంచకమున సూతాశ్వకేతు శరాసనంబుల ద్రుంప నతఁడు వేఱొకరథంబెక్కి శ్రీకృష్ణుని

ధ్యానించి సింహనాదంబు చేయుచు ఘనశస్త్రం బరివో సివృష
కేతు ఛత్రమును దూరిపాఱ నేసిన నతండు మూర్ఛిల్లుటయు
సూతుండు రథంబు వెనుకకు మరల్చె.

అత్తఱి వెంటనే ప్రద్యుమ్నుండు పోరికిం గదిసి యొ
క్కొక్క శరమ్మున సూతరథరథ్య కార్ముకమ్ముల దునుమ
సుధన్వుఁ డాతని కరకౌశమ్మునకు మెచ్చి యతనిని తనయట్లు చేసె.
అపుడు వారిరువురును పక్షులగతి నాకసమున కెగయుచు,
బెనచికొని క్రిందఁపడి పాములగతిఁ బొరలుచు దగళ్ళగతిఁ
దాకుచు సరిపోరిపోరి మూర్ఛాపరవశులైరి. అంత కొంతసేప
టికి సుధన్వుండు తెప్పిఱి యెదుటనున్న కృతవర్మను దూర
ముగాఁ దరుముచుండ ననుసాల్వుఁ డెదిరించిన నతనినికూడ
మూర్ఛనొందించుట సాత్యకిచూచి వెంటనే సుధన్వునివిల్లు
తుత్తునియలు గావించెను. సుధన్వుండు సాత్యకి నట్లు చేసె.
అపుడు వారిద్దఱును వేలయరవంబులెక్క యన్యోన్య శర
వర్షంబుల ముంచుకొనుచుండ సుధన్వుండొక నిశితాస్త్రముతో
శైనేయుని పుడమిపై బడునట్లు చేయుటయు నర్జునుండు మిగుల
వగఁజెంది తరగనిపగ నాసుధన్వుం జూచి, సుధన్వా? మున్ను
గురుభీష్మాదుల ధనుర్విద్యా కౌశలంబు నెఱింగినవాడ. అది
నీశరలాఘవంబునకు సాటిగాదనెను. హంసధ్వజసూనుండును,
అర్జునా; వ్యర్థపుమాటలేల? నాధనుర్విద్యా కౌశలంబిప్పుడెఁ
జూచెదవు. మున్ను కృష్ణసారథ్యమ్మున నీవు గెలుపులొందవె

కాని యిపుడొంటిగావచ్చిన నీకుజయం బెట్లగు. ఒకవేళ నాహరి వచ్చినను మాతండ్రి యశ్వమేధంబున కుపకరించు శ్రీహరిని సేవింపవచ్చుటయు నర్జునుండతనిపై నూఱు బాణమ్ములేసె. అతఁడు వానినర్ధోర్వఁ ద్రుంచుచు భూమ్యాకాశంబులు నిండ శరవర్షంబు గురియించె. పార్థుఁడాగలేక నాగ్నేయాస్త్రంబేసె. సుధన్వుండు పర్జన్యాస్త్రమ్మున దానిని వ్యర్థముగాఁగొనర్చె. వెంటనే ఫల్గునుండు వాయవ్యాస్త్రముం బ్రయోగింప నతండు దానిని కూడ వమ్ముచేసి సారథిం దునిమిన హయంబుల మరల్ప నొండువిధంబుఁ గానక హరిం దలచుటయు తలపునకు మున్నె కృష్ణుండేగుదెంచి వందనం బిడిన పార్థుం గౌఁగలించి సారథ్య మంగీకరించె. అపుడు సుధన్వుఁడు, ఫల్గునా!, నీకిప్పు డబ్జనాభుండు సహాయుఁడయ్యె. అంపపోకడ చేయు యుద్ధమేటికి, బంటవైన యెడఁ బ్రతిన పట్టుము అనిన, పార్థుఁడు విశిఖత్రయంబున నీశిరంబవనికూల్తు. అట్లు చేయకుంటి నేని నా పితృదేవతలు పుణ్యహీనులై నరకములం బడుదురుగాక యనెను

చ॥ అనవిని యాతఁడిట్లను రయంబున నీవడరించు బాణముల్
తునుముదుఁ ద్రుంపకున్న ఘనదుర్గతిపాటిలుఁ బుణ్యసంపదల్
దనుజ సమాహృతంబులగుఁ దప్పినవాఁడను విశ్వనాథు న
ర్చనల కరుంధతీ రమణుఁ జంపినవాఁడ త్రివాచికంబుగన్॥

అనుచు ప్రతినపట్టి బాణశతకంబు నచ్యుతుని వక్షంబునఁ

జొనుప నమ్మాధవార్జునుల వెనుకకుమ్ము పోదుగ రథమ్ము బొంగరముగతిని కుమ్మరి సారెతిరిగెడు విధమ్మునను పరిభ్రమింపగా కృష్ణుండు రయంబున రథంబు హస్తంబునఁ గుదియబట్టి క్రీడితో,

ఉ॥ తీవ్ర శరప్రకాండనులు తేరు విఘాతముగా నొనర్చె వీ
డవ్విశౌర్యశాలి యగుటారయ కాడితివాడినం బ్రతి
జ్ఞాప్రతహాని కాని కొనసాగుట దుస్తరమాత డేకప
త్నీ వ్రతుడౌట జేసె నిదినీకును నాకునశక్య మిమ్మెయిన్॥

అన నీదయయుండ నాకెందును గొఱతలేదని యనుచు నర్జునుండు శరమొండువూనిన యాశౌరి తాగోవర్ధనపర్వతమెత్తినప్పటి ఫలము నాబాణమున నునిచె. క్రీడి యాఁరంబేసిన రాకొమరుండు దానినితుత్రించి యతనిపై శరవర్షముం గురియించె. అంత పార్థుఁడు మిగులరోషించి యొండుబాణముఁ గైకొని తొడుగ నచ్యుతుం డాశరంబునకు విశ్వభూదానఫలము ధారవోసె. దివిజగణంబులును తెంచు నట్లాశరంబునుగూడ సుధన్వుండు పొడిచేసెను. ఇవ్విధంబున శరద్వితయంబు వ్యర్థంబగుడు క్రీడి కోపంబునఁ బెన్పుపెరిగి విలయ మార్తాండ మండలంబు వేడిమిఁ గ్రేణిసేయు మూఁడవబాణంబు తూణంబునం దిగుచు నప్పుడప్పుండరీకలోచనుండాత్మీయ తేజో విశేషంబును, రామావతార సంచితంబైన యేకపత్నీ వ్రతపుణ్యఫలంబును, తచ్ఛరంబున నునిచె.

ఆసమయంబున నిలింపులు విమానములతో నత్యంత కౌతూహలంబున ప్రతిజ్ఞాసమరముం జూడ నాకసమున నిలచి యుండిరి. పార్థుడా భయంకరబాణమును చాతుర్యమున విడువ నాసుధన్వుం డర్ధమార్గమున నె త్రుంచెఁ గాని దానితునుక మాత్రమా రాకొమరు కంఠముం దునుముటయు నాగ్రీవంబు హరినామస్మరణఁ జేయుచు హరియెదుటఁ బడె. కంసమర్దనుడా మస్తకంబు హంసకేతను ప్రోలవైచె. అతండును బుత్రశోకంబున కడుఁబొగిలి మరల నాశిరంబు హరి పాదపద్మసన్నిధిం బడ విసరె. దేవుం డయ్యుత్తమాంగంబు నాకసంబునకు విసరుటయు నదియదృశ్యంబయ్యె. అంత సురథుండను నాతని యన్న సుధన్వుని పాటునకుఁ బలవించు తండ్రికడ కరిగి, శూరుల కాహవ మరణం బుచితమనియు, రణప్రారంభ వేళ ధీరతఁ గైకొనక దీనతఁ బొందుట లెస్సకాదనియు, నన్ను దీవించి పంపిన శత్రుబలంబులఁ జుట్టుముట్టి మాధవు ప్రాపున సుధన్వు జంపిన వాసవతనూభవుఁ దెగటార్చి దిక్కులకీర్తినించెద ననియుఁ బెక్కువిధంబుల జనకు నూరార్చి రథారూఢుండై బాణవర్షంబు పుంఖానుపుంఖంబుగఁ గురియించుచు సమర భూమి కరుదెంచెను. అతనిని దూరమున చూచిన కంసమర్దనుడర్జునునితో ఓఫల్గునా! యీసురథుడు మహాభక్తుఁడు ననఘుండు నసాధ్యుడునగు. ఇతనిని జయింపఁ బ్రహ్మకైన తరంబు గాదు. ఈవేళ ప్రద్యుమ్నాదుల నిటనునిచి మనము తప్పు

కొని పిమ్మట వచ్చిన మేలిని మూడు యోజనముల దూరము వెనుకకు, సైన్యముఁ బురికొల్పువానివలె రయంబునఁ బోయె. సురథుండును శీఘ్రంబుగ పిసుగుల గమికంటె మిగుల చుఱుకగు శరములు గురియించుచు వారివెనువెంటన తద్బలంబును మారిమసంగిన భంగిను శియించుచు దేసుఁగోలించుచుకొనివచ్చి కృష్ణార్జునులం గాంచి యిట్లనియె.

తే. గోవింద సన్నుధర్మద
యాచింకుడనుము లోకులాశగ విందుఁగ
నీవిందు సుధన్వుని నెఱ
సావిందుని మించి తెందు సాగెదననుమఁగా.

శరమ్ములు శక్రసూతిపై నిగుడ్చ నతండు సురథుని విరథునిం జేయ నత కొండు తేరెక్కి కృష్ణార్జునుల బాణరాశిలో ముంచెను. క్రీడి యాబాణరాశిని ఛిత్రముగానునమాడి సురథుని రథమాకసమ్మునకు విసరె. అతడాకసమ్ముననుండి యొక్క భీకరబాణం బసరింప ఫల్గునుని రథంబు పిడిసానచందమున గిర్రిరం దిరుగుచు భూమిలో దిగబడెను. అపుడు కృష్ణుండు ప్రయత్నించియు సాధింపలేకున్న పడగనున్న హనుమంతుఁడు డిగి వాలంబుఁ బెంచి బిగియబట్టి పెకలించినను లాభము లేక పోయె. సురథుండట్లు పైనుండియే బాణవర్షమ్ము గురియించుచుండ కృష్ణుని యనుమతమ్మున నర్జునుండు సురథుని విరథుం జేయ నతండు కినిసి మాధవార్జునులు తెరలింపలేని యరద

మును సులభముగ బెకలించి చేతఁబట్టుకొని, అర్జునా! నీరథము మంటగలుపుదునా, సప్తసముద్రముల యావల బాఱవైతునా, హాస్తినాపురికిఁ జిమ్ముదునా యనియనుచుండఁ గ్రీడి పదిబాణమ్ములేయ నతండు మూర్ఛిల్లి వెంటనే తెప్పిఱి వేఱొండు రథంబెక్కి వచ్చె. షోడశ ఫల్గునుండు మరల విరథుం జేసె. ఇట్లునూట యెనిమిది సూఱులు విరథుం జేసి దక్షిణభుజంబు నఱకుటయు నతండు తన చేతి గదపట్టి యక్షౌహిణీ సైన్యంబు నుజ్జుమాడెఁ. అది చూచి రెండవభుజంబు కూడ నఱికిన పాదప్రహారమ్మున సేనం జదుపుచుండెను. అంత వేఱొక బాణమ్మున కంఠమును దునిమిన నమ్మూర్ధము దారుయంత్రశిలభాతి పార్థుమస్తంబుఁదాకి విశకలంజేసి హరినామస్మరణఁ జేయుచు కృష్ణుని పాదయుగళంబుపైఁ బడెను.

ఇట్టివిధంబున దనపాదములపైబడిన సురథునిశిరంబురయంబున కరంబుల నెత్తి మూర్ఛనుండి లేచిన యర్జునునకు జూపి ఇతఁడు సచ్చరితుఁడు. అక్షయంబుగొందితఁడు సత్యవ్రతంబు నిత్యంబుగా విహరించిన యుత్తమశ్లోకుఁడు. కాననిఖిలలోకవందనీయుఁడు." అనిన నక్రందన నందనుండు తచ్ఛిరంబునకు వందనం బాచరించె. అంత నమ్మురాంతకుండా న్శపనందనుఁ గృతార్థుఁ జేయ వైనతేయుం దలచిన నతండరుదెంచి కృష్ణునకు మ్రొక్కి నీవీశిరంబు వేగమ ప్రయాగక్షేత్రమున వేయుము. అట్లు చేసిన నీసురథుండు త్రిమలోకము జెం

దనవిని ఖగేశ్వరుఁడు జనార్దనా! ఆత్మనిను జెందె. ఇఁక కైవల్య మెక్కడ. ఇతనికి తీర్థములఁ గూడన యేల. ఐనను నీ యాజ్ఞ చొప్పున వర్తించెద. అనుచు శిరంబుఁ గొని ప్రయాగం బన వైవ నాశిరంబును పార్వతీధవుండు తెప్పించి తన కపాల మాలికామధ్యంబున నాయకమణిగా గ్రుచ్చి ధరించెను. గరుడుండా వార్త హరికి జెప్పి నిజనివాసంబున కరిగె,

పిమ్మట సుతుల మరణంబు విని సైన్యసహితంబుగ నవనికంపింప హంసధ్వజుండు మహాభక్తితో కృష్ణార్జునులం జూచి యుద్ధమునకు దనుకించు నంతలోఁ గమలాక్షుండు రథంబుడిగి రాగా, రాజును ంబురథడిగి యెదురేగు దెంచిన హరి యతని నిందగునట్లూరడించి యిట్లనియె.

తే. గీ. జనన మరణాది దుఃఖముల్ సకలజీవ
లోకమున కెందు నరయ గల్గుట యెఱింగి
కాలగతినైన పుత్రశోకంబు నూది
వసుమతీనాథ తగది త వంతయనిన.

హంసధ్వజుండు, మాధవా; ఐహికాముష్మిక సుఖంబుల కెల్ల నీదర్శనంబు నిదానంబగుట నాకునిక దుఃఖము కలుగ నేరద నిన విని హరి ఓహంసధ్వజా! నీతో నాకుస్నేహము లభించుట బట్టి నీవుమాకాప్త బంధుడవు. పాండవులు నాప్రాణములు కావున నీయాగాశ్వము వెంట నీవుసేనాసమేతుండవై నరుం గూడి చని ధర్మజు కార్యము నిర్వహింప నీభారము. ని చె

ప్పెను. హంసధ్వజుండును కృష్ణార్జునుల పూజించి మూర్ఛ దేరిన వృషకేతు ప్రద్యుమ్నాదుల గారవించి తనపురంబున సుఖంబుగ నైదుదినంబు లుండ జేసెను. అనంతరము శ్రీహరి హస్తినాపురికరిగె. హంసధ్వజుండును సవనాశ్వముతో భూమి యంతయుం దిరిగి యాగాంతమునకును కరినగరినుండి వాసు దేవాదుల సేవించి కృతార్థుడయ్యె. అనిగురుండు చెప్పినప్ప టికి సాయంకాల మగుటను నాటికందఱును యాశ్రమంబున కేగిరి.

బభ్రువాహనుని చరిత్ర

ఆరవ నాటిసాయంకాలమున గురుండు శిష్యసంఘముతో వచ్చి యథాస్థానంబున వాసీనుండై బాలులారా ? నాచెప్పబోవు బభ్రువాహనుచరిత్రంబు శ్రద్ధాభక్తులతో నాలకింపుడు,

బభ్రువాహనుఁడు మణిపురాధీశ్వరుండు ఇతఁడ నన్యసామాన్య వైభవుఁడు. మణిపుర వైభవంబుఁ బొగడుటకా శేషునకాజిహ్వాలుచాలవు.

సీ. పద్మరాగోపల ప్రాకార భాసురం
బారసాతల పరిఖా వృతంబు

ప్రోత్తుంగ హేమగోపుర పరిష్కారంబు
పటు రత్న సౌధ విభ్రాజితంబు
వినుత వర్ణాశ్రమ విశ్రమ స్థానంబు
చతురంగ వాహినీ సంకులంబు
వివిధ వస్తువ్రాత విరచితా పణకంబు
బహుతటాకారామ పరిసరంబు
తే. ప్రతిదినోత్సవ దేవతా భవన ఘటిత
లలిత మంగళవాద్య కోలాహలంబు
బభ్రువాహన భుజపరిపాలితంబు
మాని తైశ్వర్య ధుర్యంబు మణిపురంబు.

ఈనగర వైభవంబు ధర్మజు నశ్వమేధీయ హయరక్షణార్థ మరుగునర్జునుండు చూచి తనవెంటనున్న హంసధ్వజుని యిప్పురవరం బెవ్వనిదని యడిగెను. హంసధ్వజుం డనును శతముఖ తనూజా! భవదాత్మ సంభవుండును, నవార్కప్రతి తేజంబునగు బభ్రువాహనుండను నరనాథుడీ పురంబుఁదనకు నిజరాజధానిగ జేసుకొని యేలుచుండు. ఇతఁడనన్య సామాన్య ప్రతిభాశాలి. నేమొదలు యిటుఁగల్గు ననేకభూపాలక వర్గమితనికి సువర్ణ సహస్రభరితంబులైన శకటంబులు పాయనమిచ్చి సేవించు చుందుము. మన యజ్ఞాశ్వ మీపురప్రాంతము నుండియే జనుచున్నది. అతఁడు బంధింపక మానఁడు. సుతజనక భాంధవంబున నతఁడూరకుండిన మనకు శ్రేయంబుగాని లేనిచో నిట

చాలపరాభవంబుఁ బాటిల్లును. ఇతడీ యజ్ఞాశ్వమునుబంధిం చిన మనమెవ్వరము విడిపింపఁజాలమని చెప్పెను.

అటనుబుద్ధియను మణిపురాధి నాథుసేనాని ధర్మజు యజ్ఞాశ్వముం బట్టిబంధించె. అప్పటికి సూర్యాస్తమయ సమ యమైనది. అతరుణమున రాజశ్వములం బరీక్షచేయుచుండ సుబుద్ధి యశ్వముంగట్టెదుర బెట్టి నమస్కరింప నతడద్దాని చక్కదనంబు నక్కజ పడుచు, సమీపించి మొగంబు చేతని మిరి దానిముఖస్థ పత్రికంజూచి చదివికొని తనసేనానితో నిట్లను. "అమానుష విక్రముండగు మాపెదతండ్రి ధర్మరాజ శ్వమేధ దీక్షాపరతంతుౖడై విడువగా నీహయంబు దేశాట నంబుఁజేయుచు నాతండ్రి రక్షణంబున నిటకువచ్చినది. నాజన కుండు,

మ. శివుతో నెక్కటి కయ్యముండొడరిమెచ్చించెన్పురారాపించి
వాసవునర్ధాసనమెక్కె వేలుపులుమెచ్చన్ కాలకేయాదిదా
నవులం గీటడగించె నట్టిత్రిజగన్మాన్యుండు చిత్రాంగదా
ధవుడిచ్చోటికి నేగుదెంచెనట మద్భాగ్యంబుసామాన్యమే.

కావున ప్రాతఃకాలమున మనమందఱము సైన్యవ్రాతముతో నెదురువోయి గారవింప వలయును. నీవా ప్రయత్నమున నుం డుమని సేనాని వీడ్కొల్పి జనపతుల నెల్ల నిజనివాసంబుల కనిపి, నవనహయము సాహిణుల వశంబుఁజేసి యంతిపురంబున కరిగె. అంతఁబ్రభాతం బగుటయుఁ బభ్రువాహనుడు కాల్య

కరణీయంబులఁ దీర్చి వివిధ మణిభూషణాంబర మాల్యాను లేపనంబుల నలంకృతుండై నిఖిల సామంతామాత్య పురోహితానేకహిత పరివృతుండై రత్నకాంచన మాతంగాద్యనేకోపాయన పురస్సరంబుగా పురంబునిర్గమించి యధ్వరాశ్వముం గొనుచువచ్చి వాహంబు డిగ్గి వివ్వచ్ఛుం గాంచుచుఁ బ్రణమిల్లి యంజలి ఘటించి "దేవా! యీహయంబు నిన్నరేయి నాయొద్దకుఁజేరె. తప్పుచేసితి. బిడ్డ డేతప్పుచేసినను తండ్రి యోర్వకపోఁడు. క్షమింపుము." అని సాష్టాంగపడి మ్రొక్కిన నాదరింపక నర్జునుండు గంగాశాపమునకు ననుభవకాలమాసన్నమగుటను యాగ్రహంబునుపలేకకుమారునిదన్నె. అతండు చలింపక నిలచియుండె. ఆక్షణమున యౌవనాశ్వహంసధ్వజ నీలకేతు ప్రద్యుమ్నాను సాళ్వాదులెంత జెప్పినను వినక పార్థుండల్కతోఁ గుమారుఁగని, "ఓయర్భకా! నీవుముందట నేకతంబ వచ్చిన హయంబుఁ బట్టి పిలుంపవచ్చు నేంగని భీతిల్లితివి. నీవు మావంగడమాట బొంకు. నిను నీతల్లి వైశ్యునకుం గనఁబోలు" అనుటయు నక్కుమారుండు మండిపడి "నీవు నన్ను దన్నినను జంపినను నాకుఁగొంత లేదు. ఈసభలోఁ బతివ్రతాశిరోమణియగు మజ్జననిం దప్పఁబల్కితివి. నే సైరింపను. నావినయంబ యింతకుఁదెచ్చె. నేను వైశ్యుండనో క్షత్రియుండనో నీవ యిప్పుడు చూచెదవనుచు కాన్కలు వెనుకకు బంపి యవనాశ్వ మొక్కెడఁ గట్టనియమించి లెక్కకు మీరిన

సైన్యంబుతోఁ గదలివచ్చి యుద్ధసన్నద్ధుఁడై కవ్వడికట్టెదుటనిల్చి

చ. తనయుఁడఁగాన నీచరణ తామరసంబులు భక్తిఁ గొల్చువే
డ్క నరుగుదెంచినం గడవగా నటులాడితి వాఁడు బెల్లమ
త్సు నిశితబాహువిక్రమము చూచుతలంపునఁ గాదెతీస్త్రసీ
మనికిత మిప్పుడందుకొనుమా నిజకార్ముకమంచుఁ బల్కి నన్

అని పల్కినవసరమున ననుసాల్వుం డడ్డుపడి యుక్కుమీర వరు శరవర్షమున ముంచుటయు నతండు వానిని ఛేదించి యనుసాల్వుఁ గూడనట్టుచేసి కార్ముకముం దునిమివైచె. అంత ననుసాల్వుండు నూతన కార్ముకధరుండై వచ్చి బభ్రువాహను దూలించిన నతం డొక శరంబున ననుసాల్వు మూర్ఛబుచ్చె.

అత్తఱి ప్రద్యుమ్నుం డనుసాల్వు పాటునకుఁ గోపించి బభ్రువాహనుపై శతశరంబులొక్కొక మాఱేయ నతండు ప్రద్యుమ్నుని బాణవర్షమున ముంచుటయు నేదుచందమున శరవిద్ధదేహుఁడై మూర్ఛనొందె. అప్పుడు బభ్రువాహను డర్జును నెదుర్కొని ఘోరముగఁ బోరుచుండె. అంతఁ బ్రద్యుమ్నుండు తెలివొంది యారాకుమారుని తీవ్రశరంబుల నొంచి సేననంతయు భస్మీభూతంబు గావించె. అత్తఱి భేతాళాదిభూతంబులు తృప్తంబులై సమరభూమిని నాట్యము సేయుచున్నవి. అప్పుడు కవ్వడికొడుకు కృష్ణాత్మజు రథ్యసారథులం దునుము నతఁ డొండు రథంబెక్కి మఱల నట్లేరథంబును కూలనేసి యిట్లు ముప్పదిరథంబుల కూలనేసె. ప్రద్యుమ్నుండును బభ్రువాహను

నట్లుచేసె. వారి ద్దఱట్లు త్రాసునఁదూగి నట్లు వెనుదీయక పోరాడి మూర్ఛ మునింగిరి. ఆసమయంబున బభ్రువాహనుఁడు గాండీవి ధనుష్టంకారమునఁ దెలివొంది పార్థుం గదియ నరదంబుఁదఱుముకొని వచ్చునప్పుడు రాముని యశ్వమేధీయ హయంబు వామలూరుజ నరణ్యప్రదేశంబునఁ జేరి నప్పుడు లవుం డశ్వబంధంబుఁ గావించుతఱి కుశుండు రాముపై రథంబు తఱుముకొని వచ్చునట్లుండె.

అత్తఱుణమున హంసకేతుం డడ్డుపడి పార్థు రథంబు వ్రక్కలుచేసి త్రుటిలో పంచాక్షౌహిణీ సేనలం గెడపిన నతండుఁ గోపింగించి హంసధ్వజు విరథుం జేసి మూర్ఛనొందించుటయును వేగుండను యతనిపుత్రుండు బభ్రువాహను నెదుర్కొనియనేకాస్త్రంబు లేసి సైన్యంబు నెల్లదైన్యంబు నొందింప నతఁడు మిగుల కినిసి యొకతీక్ష్ణబాణమున నువేగుమధ్యము ద్రెవ్వనేయ నదితూచి నట్లుసమంబుగాఁ దెగి సమరభూమిఁ బడ కంతలోన నాలుగుఖండములై కవ్వడిపట్టియురంబుఁ దాకి మూర్ఛితుఁ జేసె. అతఁడు తోన తెలిసి ప్రళయ కాలరుద్రునట్లు పార్థు యోధవరులఁ బలువురఁ జంపె. ఇట్లామూరుచే సమరభూమిలోఁ బడినవీరుల నెల్ల చిత్రాంగదా సపత్నియగు నులూచి విశల్యకరణి మున్నగు నౌషధములఁ బ్రతికించుచుండె. అపుడర్జునుండు వృషకేతునితో, "మనకు సైన్యమే కాక సకలవస్తువులు నష్టమయ్యె. హంసధ్వజ ప్రముఖులా జింబడిరి. ప్రద్యుమ్నాది

కుమారులు పట్టువడిరి. అనుసాళ్వనిజాడ కానవచ్చుట లేదు. నీవును నేనును మిగిలి యుంటిమి. నాతనుచ్ఛాయ మస్తకహీనయై తోఁచె. దుర్నిమిత్తంబు లెన్నియేని కన్పడుచున్నవి. నాకు మృతి తప్పదు. నీవైన తర్పణాంజలులు విడువ నిలువుము. అసిపత్ర వ్రత దీక్షాపరుండై పాండవాగ్రజుఁడు మద్భుజా విక్రమంబు నిర్వక్రమంబగునని నమ్మి యొనర్చిన క్రతూపక్రమం బపక్రమంబయ్యె. మహర్షి పుంగవుల మంగళాశీర్వాదంబు లర్థవాదంబులయ్యె. రుక్మిణీ సహాయుండగు పుండరీకాక్షునగ్రపూజా ప్రసంగంబును భంగంబయ్యె. కావున మదీయజీవనంబ ప్రయోజనంబు. నాకు సంగర మరణంబ శరణంబు. నీవు కృష్ణధర్మజుల పాలికింజనుము"నిన వృషకేతనుండు కపికేతనునకిట్లనియె.

మ. పలుకు ల్వేయును నేల తూలి రవిబింబంబు ర్విపై వ్రాలినన్
గలఁక న్వైరికి వెన్నుసూపుదునె మూకల్గట్టి బృందారకుల్
దలపడ్డ న్బలిమింజయింప' గలనేతన్మాత్రు లీశాత్రవుల్
నిలువ న్శక్తులె నన్నెదిర్చి కలనన్నీ ప్రాపు నాకుండగన్.

అని, స్వామి మిత్రగోద్విజ ప్రయోగార్థమై శరీరంబు విడచు ధన్యాత్ముండు కైవల్యమనుభవించునని పెద్దలు చెప్పుదురు. కాననాకు సెలవొసంగుము"ని యనుజ్ఞాతుండై రథం బెక్కి బభ్రువాహను నెదిరించిన నతండు మూఁడు బాణమ్ము లేయ నవికర్ణసుతుండు త్రుంచి యతనిపై యిరువది మూఁడు

శరంబులు వైచె. అపుడర్జునునికొడుకు వృషకేతు రథంబునకే
హయసూతముగఁ దునిమె. అరవిపౌత్రుండంత వేఱుశతాంగము
గైకొని పార్థసూతు బాణవర్షమున ముంపనతఁడు కోపించి
వృషకేతు విరథుంజేసి యట్లువేయి రథంబులు దాకఁదునిమె.
అపుడు వృషకేతుండు పర్జన్యాద్యస్త్రముల పెక్కు ప్రయో
గించె. బభ్రువాహనుఁడు నారాయణాస్త్రమున వానినన్నిటం
దునిమి వృషకేతు మూర్ఛనొందఁజేసె. వృషకేతుండును తెలి
వొంది క్రీడికొడుకును విరథుంజేసి భూమిపైఁ బడనేసె. అట్లు
పడియు పార్థపట్టి కర్ణపట్టిపై బాణవర్షముఁ గురియించుచుం
డె. అదిగని వృషకేతుండు క్రీడితో, " తండ్రీ; రథంబు
భూమిపైఁ గ్రుంగ రాధేయునంతవాడు నిన్నునిలువుమనె.
ఇవ్వీరుడట్లుగాక నెట్లుపరితాపించుచున్నాడో. కంటివే ,, యని
యనుచుండ పార్థజుడొక శరమున కర్ణసుతుని మూర్ధముఁ పగు
లనేసె. అతఁడును రాకుమారు నట్లొనర్చె. ఇట్లు వీరిద్దఱును
పంచరాత్రింబులు పోరు సలుప నావీరులు శరీరములనుండి
పాఱు పలలఖండముల నాసఁజేసి కాకఘూకంబుల హర్నిశంబు
లు నదలకచ్చుటనె యున్నవి. అత్తఱి బభ్రువాహనుండు వృష
కేతునింగని " ఇన్నిదినములనుండి నాతో సమముగ నెదిరించి
పోరినందులకు నిన్ను బలీయుడనవచ్చు. నేను నిన్నుచంపక విడు
వను నీవు వాసుదేవుఁ మదినిల్పుచుచు నొకతీక్ష్ణ శరంబేయు
దానిని కర్ణసూతి మార్గంబున ముత్తునియలుసేయు వేఱొక

శరంబున శిరంబుఁ దునుముటయు నాతల చెండు
భంగి మిండెము పైనటియించి కృష్ణుఁ బేర్కొనుచు క్రీడిపదం
బులమీఁద వ్రాలెను. అతఁడా తలకరమున నెత్తి చూచి మిగు
ల శోకించె. ఇకమీఁద నాకుజయంబుఁ దొరకున్నను, అంబు
జాప్తుఁడు లేని నభంబట్లు దివియ లేని గేహంబుకరణి లింగము
లేనిపీఠంబు చందమున నిష్ఫలంబనియు,

సీ. రక్తాక్తమాక్తికారాతి మూర్ధాబ్జాంఘ్రి
శాలినాఁడె రిత్త చంపుకొంటి
పుత్ర పౌత్రాలంభమునకు మైకొని యబ్జ
హితునితోఁడ విరోధమియ్యకొంటి
నభిమన్యు పిమ్మట నన్వయస్థితికి నె
న్నఁగ నీవు గలవని నమ్ముకొంటి
గుణనిధానము నిన్నుఁ గోల్పోయి హరి యుధి
ష్ఠిరుల చిత్తముఁ దప్పఁ జేసికొంటి,

తే. నకట మఖవాజి సాధించినపుడు భీము
నెదుర బ్రతిపక్షులను సమయించి
నాకుఁదోడయి వచ్చి జన్యమున నమసి
యిచట పక్షులపాలైతివే కుమార.

అనియు ననేకవిధంబుల వగచుచుఁ దచ్ఛిరంబు శరీరంబునఁ
జేర్చి మూర్ఛితుండై తెలిసిన నయ్యర్జునుంగని బభ్రువాహ
నుండు, "నేను వైశ్యజుఁడను గాన సంగ్రామ సముద్రములోని

వైరివీర కిరీటముల మణులకు విలువఁగట్టితిని. కర్ణసూనుని శిరము వెలఁగట్టశక్యముగానిది. దీనిని భవునకర్పించి పాశుపతము వడయుము" నెను.

అంత కిరీటి వృషకేతుమస్తంబు రథముపై నునిచి మదింగనలుచు పుత్రుంగని ఓరీ! ఎఁదుల కంతగాఁ బ్రేలెదవు. శూరుడవైన నిల్చి నీపరుసదనంబుఁ జూపుమ"ని చిత్తజల్లు కురియుపయోధరంబుల్లు శరవృష్టి ముంచిన నతఁడుతూలిపోయె. బలంబులు నల్గడకూలె. మణిపురప్రాకారాదులు భస్మంబులయ్యె. ఆసంరంభమున కెట్లో నిలిచి మిఁగిలిన సైన్యముఁ బురికొల్పుకొని యుగ్రభల్లంబున నన్నరుంగారింపగా నతండవ్వేళ దివ్యబాణంబులేవియు పనిసేయకుండుటయు దలఁచు మదిందలచుకొని కింకర్తవ్యతా మూఢుడై భయంపడి మిగుల తూలెను.

ఆతరుణమున ధనంజయ సుతుండు ధనంజయుతో చిఱునవ్వు నగుచు, "వనితా మతల్లియగు నాతల్లిని సభామధ్యంబున మున్న కొఱమాలిన మాటలాడితివి. తత్ఫలిత మనుభవింప కాల మాసన్నమయ్యె. సుతజనక బాంధవంబు వీడుము. నీసూతు కృష్ణుఁదలంచు కొమ్ము"ననుచుండ నర్జును పార్శ్వంబున దివినుండి రక్తంబుఁగురిసె. ఉల్కా సహస్రములు రాలె. సంగ్రామ భూస్థలి మూఁకు వ్రియ్యలయ్యె పొగలేక నాయుధములు మండె. ఇట్టి యుత్పాతంబులు పుట్టు

నప్పుడు బభ్రువాహనుండు పాండవ మధ్యమప్రాణహారి యగు శరము వింటఁబూని ప్రయోగించె. సురేంద్ర సూతి దాని నెన్ని దివ్యాస్త్రంబులచే వారించిన నాగకయ్యర్జునుని శిరంబు ఖండింప నది హరిస్మరణ పూర్వకంబుగా వృషకేతనునిఁ బ్రోల నవని పైబడె. అప్పుడు పాండుకర్ణపుత్రుల శిరంబులు రవిబింబ యుగళమట్లుండె.

బభ్రువాహనుండీవిధంబున కపికేతన వృషకేతనుల వధించి జయోత్సాహంబున మగుడు నెడ బురంబంతటఁ బన్నీరు చల్లియు కర్పూరంబున ముగ్గుదీర్చియు చిత్రములుగా మకర తోరణములెత్తియు, జయభేరీధ్వనులతోఁ బౌరజనులెదుర్కొనిరి. ఆసంభ్రమము విని చిత్రాంగద బభ్రువాహనుచే నింద్రసూనుఁడా జీఁజెల్లుటగా నెఱిఁగి మూర్ఛిల్ల నాపె సవతియులూచియు నామెఁదేర్చి యురంబును మోమును మోదుకొనుచుండఁ బురవనితలెల్ల రట్లకావింప నారోదన మంతిపురమంతయు నిండి ప్రతిధ్వనించె. తద్ధ్వని విని రాకుమారు డంతఃపురంబుఁ బ్రవేశించి శోకాక్రాంతలగు తల్లులంగని" అసదృశానందకారణంబైన మద్విజయము ననిట్లుశోకింపనేల" నని నత్తల్లులు వైశ్వానరుండు తరువునఁ బుట్టి తరువుఁగాల్చు రీతి నర్జునునకు దయించియుతనినే చంపితివి. పితృహంతకుడ వైతివి. మమ్ముల నిప్పుడసమర భూమినంతముఁ బొందిన విజయాంతికమునకుం గొనిపోతివేని సహగమనముఁ జేసి మాపతిఁగలిసి

కొందు మనిరి. కుమారుడును తల్లుల నమరభూమిం జేర్ప వారు,

సీ. దివిజులఁదఱిమి ఖాండవము సప్తార్చికి
ధారవోసిన యశోధనుడు వీడె
నిటలాక్షుతోడ నెక్కటిపోరి పాశుప
తముగొన్న విక్రమోద్ధతుఁడు వీడె
కాలకేయాది రాక్షసుల నుక్కడగించి
జయముగైకొనిన దుర్జయుడు వీడె
కలన భీష్మాదియోధుల గర్వ ముడలించి
పసి మరల్చిన బాహుబలుడు వీడె.

గీ. అగ్రజునకు రాజసూయాధ్వర ప్ర
శస్తి నెరపి సద్భ్రాతృవత్సలుడు వీడె
యదుకుమారుల సరకుసేయక సుభద్రఁ
గడిమిఁ జేకొన్న హరిచెలికాడు వీడె..

అనివిలపించి యటనున్న కర్ణసూతి శిరంబు కరంబునఁ జేర్చి నీపినతండ్రి పని దీర్పకిట్లవనిపై పడియుండఁదగునా! యని తమపుత్రుఁజూచి, "పుత్రా! యశోధనుండగు నీకర్ణసూను జంపిన నీకేమి కీర్తివచ్చె. హస్తినాపురంబున కర్జునువెంట నరిగి బంధువర్గంబును నశ్వమేధంబును దిలకించి యందుఁ గొంతకాలముందుము: గదా యను మాయాసలఁ ద్రుంచితివి. జనకుని జంపినట్ల మమ్ముఁ గూడ జంపుము. జననీ జనక విధం

బొనర్చి జననీవధంబొనర్చిన యాభార్గవుని కంటె నెక్కుడుకీర్తి యుతుడగుదువు." అనవిని పుత్రునకు తల్లీ! నేను ముందు సవనాశ్వముఁగొనిపోయి కాన్కలతోఁ గూడ నెదుటనుంచి నమస్కరింప నతండు నన్నాదరింపక తుచ్ఛవాక్యముల్పల్కి నిట్లుసంభవించె. ఇమ్మహాపాతకంబు యజ్ఞవ్రతాదుల నశింపదు. మున్ను నేనుదయించిన వేళ నెవీడు పితృఘాతకుఁడుకాగలడని యెఱింగిన ఫణిసుతయున పుడె చంపక యిన్నినాళ్లు పెనుప నీపాపము కట్టుకొనవలసె. ధర్మశాస్త్రములు చంపిన వానికిఁ జావె న్యాయ్యమని చెప్పుచుంట నాశరీరమనలములో వ్రేల్చెద" నన్విన విని యుబూచి, తండ్రీ! కొందఱవలదు. నాతండ్రి నగరమున మృతసంజీవనమణి యున్నది. మున్ను దానిని శివుడు మృతసర్పముఁ బ్రతికింపనిచ్చె. కర్కోటకాదులు దానిని రక్షించు చుందురు. సామమున గాని బలిమిఁని జేకొనరాదు. మత్సచివుండగు పుండరీకుడా రత్నంబు తేగలడని," అప్పుడ పుండరీకునింబిలిపించి మంగళసూత్రంబు లిచ్చి నీవు పాతాళంబున కేగి నాతండ్రికి మాదుర్దశందెలిపి జీవనమణి గొనిరమ్మని పంపుటయు నతండు, "మీరీ ఫల్గున కర్ణసుతుల శరీరములనే మఱకఁగాపాడుడని" చెప్పి పయనమై పాతాళంబున కరిగి భోగవతీ నదినిస్నానమాచరించి కాలకృత్యంబులఁ దీర్చి సువర్ణ కమలములచే హాటకేశ్వరుని పూజించి తక్షకాది భుజంగ పరివృతుండగు శేషుంగని మ్రొక్కి యు

లూచి కన్నులుత్తాళియుఁ జూపి'' పల్గు నుండు ధర్మజునశ్వమేధీ యాశ్వము వెంబడివచ్చి బభ్రువాహనుచే మృతుఁడయ్యె. నీ కూతుకుఁ బలిదానము సేయుము. నీవిహారంబులే పరపురుషోపకారంబులగుట నదివర్ణింపఁబ్రహ్మకైన నలవికాదు. జీవనమణి యిచ్చిన నీతనయ సౌభాగ్యవతియగు"నని విని భుజగేంద్రుండు "నరుండు హరిభక్తి పరాయణుండు. అతనినిజయింప నారాయణుండుగాక నన్యుడర్హుండే'' యనిన పుండరీకుండు ఓయహిపతీ, నీవనినదినిజమే. అయినను గంగాశాప కారణమున నిట్లయ్యెననెను.

అంత శేషుండతి కృపారసమున జీవనమణియు నమృత కుంభము నిచ్చెద నతడు జీవించిన నాకనంతయశంబుఁ జేకూరునని యానిశ్చయించు నంతలో ధృతరాష్ట్రుండను ఫణి, ఉదాసులకీయరానివి లేవు. మానవు లసత్యవాదులు. నీవిచ్చినను యవి వారియొద్దఁబని చేయవు. అమృతమును రత్నమును పోయినపుడు మనపస చెడి పోవును. గరుడుడు వెంటఁబడి బాధించు. సామాన్యులు కూడఁబట్టుకొని యుదరపోషణార్థమెల్ల యెడలనాడింతురు. మణులను తరుణులొలుచు కొంద్రు. అదియునుగాక మును మతంగశాపమునవైనతేయుఁడిక్కడకు రాడుగాని యిదియెఱింగిన నివి మనకు దక్కనీయడు. పైని మీచిత్తమనెను. అంత శేషుడు, "ఓయవివేకుడా పూర్వము గోపసూనులను గోధనంబులను వేద దాచుకొని యున్నపుడె

శ్రీకృష్ణుండు ప్రతిసృష్టిఁ జేసె. అట్టినారాయణుని కరుణయుండ నరున కేమికొదువ. నారాయణుని కరుణఁగలుగ పూరిపుడక కులిశంబగు. లేకున్న మేరువు తృణంబగు. అతని దయవలన గదా మనకు వజ్రకవచ" మనుటయు నాఫణి నరునకు నారాయణుండుండ మనయమృతమణులు వారికిచ్చుటెందులకనెను. అటపిని శేషుండుపుండరీకుతోఁ, "మాకులము వారు మణిసున లిచ్చుట కంగీకరింపరు. నరుని నారాయణుండ రక్షించును. నీవేగుమనుటయు" యు నతండు తిరిగివచ్చి యులూచిఁ గని, నీతండ్రి మణిసున లియ్యక లోభించి నన్నుపొమ్మనెనని చెప్పెను.

అంత నామాటలను బభ్రువాహనుండు విని సక్రోధుఁడై, "ఏమీ! శేషుఁడు జీవనమణినీయక నిన్నుపరాభవించెగా; నేనిదె యేగి రుద్రుండు వారికిబాసటయై వచ్చిన నెదిర్చి జయించిమణిం గొనివత్తునని తల్లుల వలన ననుజ్ఞాతుండై ససైన్యముగ బయలువెడలి పుండరీకుఁడు త్రోవఁజూప పాతాళంబుఁజేరి రణభేరి మ్రోయించెను. శేషుండది వినియులికిపడి తక్షకాదులంగని, అదుగో బభ్రువాహనుండు కడుతెంపున వచ్చె. ఈవేళ మనప్రాణములు దక్కుటనున్న. ధృతరాష్ట్రుని దుర్నీతులు వినుటవలన నింతకలిగె. కావున మీరందఱు సమరమునకుం బయలుదేరుడని న వారెల్ల సేనలంగూర్చుకొని యొక్కమొగి నప్పార్థజుసైన్యంబుపై బడిరి. అందు ధృత

రాష్ట్రుండను ఫణి పంచయోజన విస్తీర్ణంబగు నిజసేనం బురికొల్పుకొని వచ్చి తద్విషవహ్నిచే శత్రుసైన్యము నంతవటుఁగ పరిమార్చె. బభ్రువాహనుండంత మండిపడి మయూరాస్త్రమేయ కోట్లకొలది నెమళ్లు పుట్టి పాములఁజీల్చి చంపుచుండెను. అంతతోఁబోక నాగకొమరుఁడు మధ్వస్త్రముం బ్రయోగించి వెనువెంటనె పిపీలికాస్త్రంబు వైచుటయు చీమలు లెక్కకు మీరి వెడలి సర్పముల శరీరాన్ధులెల్ల గోలుచుటయు పన్నగశేఖరులు పరుగిడుట కారంభించిరి. అపుడు శేషుండు ధృతరాష్ట్రప్రముఖులగు సచివుల మందలించి దివ్యకవచంబును శలాకాఛత్రంబును నమూల్యకుండలాభరణ దుకూలమాల్యానులేపనంబుల నుపాయన మిచ్చి గారవించి మృతసంజీవన మణిగొంచు తక్షకాదులు వెంటరా బభ్రువాహనుతో మణిపురంబున కేతెంచె. ఆసమయమున దృతరాష్ట్రుండు నిజగృహంబున కరిగి దుఃఖించి దుర్బుద్ధిదుస్స్వభావులను పుత్రద్వయంబునకుఁ దనపరాభవంబును పాండవులతోఁ దనపూర్వవైరముం దెల్పి "ఎట్లైన శక్రసుతుఁడు బ్రతుకకుండుట కుపాయమాలోచింపుమన" వారును తండ్రికి నమస్కరించి "జనకా! అర్జునుని శిరంబుఁ దాచిన నతని బ్రతికింప శేషుండు కాక నారాయణుండు కూడ నశక్తుడగు. క్రీడి చచ్చిన యజ్ఞాశ్వము హరింప నెవ్వఁడైన సమర్థుఁడగు అపుడు ధర్మజు నశ్వమేధంబుఁ జెడు. నీపగయును జెల్లు" ననినతండు శేషునతో మణిపురంబునకు

వచ్చె. అతని తనయులు ఫల్గునుశిరంబు హరించి బకదాల్భ్య
వనమున దాగియుండిరి.

ఇట నులూచియు చిత్రాంగదయు నాథుశిరంబుఁ
గానక విలపించుచుండ బభ్రువాహనుండది తెలిసి మూర్ఛిల్లె.
ఆసమయమునకే కరినగరిని కుంతి కీడుకలఁగని ధర్మజాచ్యుతులు
న్నయెడ కరుదెంచి మిగుల దుఃఖమున "కంసమర్దనా!
పోయిన రేయి నర్జునుండు తైలదీర్ఘికమునిగి శరీరమున గోమ
యమలఁదుకొని రక్తమాల్యాంబరములుదాల్చి ఖరవాహన
మెక్కి దక్షిణదిశకరిగినట్లు నాకుకల వచ్చినది. నాపుత్రున
కేదియో హానికలిగియుండును. నీవు నీసఖుని యాపద పరిహ
రించి దయజూడుమనియె. అంతః గృష్ణుఁడు ఖగేశ్వరుందలచె.
అతడును తలచినంతన సాక్షాత్కరించుటయు దేవకీయశోద
లును కుంతియు కృష్ణభీమసేనులు నావైనతేయునెక్కి మణి
పురప్రాంత మందలిసమరభూమి దిగినంతనె కృష్ణుండర్జును
మొంటెముఁజూచి "ఫల్గునా? కుంతీ దేవకీ యశోదలును మీ
యన్నయువచ్చి వగచుచున్నవారలు. వీరిదుఃఖంబార్పవేమి?"
అనుచున్నంత భీముడు "నీవుక్రీడినిట్లు పేరంబిల్చిన నతడవశ్య
ము మేల్కనుననని వాసుదేవుతోననియె. అంత ప్రభాతకాల
మగుటయు బభ్రువాహనుడును చిత్రాంగదయు నులూచియు
ను మూర్ఛలందేరిరి. అంతకుమున్న మూర్ఛఁదేరిన ప్రద్యు
మ్నుండు వాసుదేవాదుల యాగమనం బెఱిగింప బభ్రువాహ

నాదులు దేవకీయశోదాదులకు నమస్కరించిరి. ఆసమయ
మున శేషుండు చక్రింజేరి "దేవా! జీవనరత్నంబుఁ దెచ్చితి.
నీచెలికాని రక్షించి పూర్వము రాహుకేతువులట్ల నితనిమస్త
ము దొంగిలిన నీచుల సంహరింపుము. నీదివ్యదృష్టి వలన ని
తని తలజాడ నెఱుంగుమనుటయు కృష్ణుండు, "ఇదే నాప్ర
తిజ్ఞవినుడు. నేనుభూమినంతట బ్రహ్మచర్యవ్రతంబున వర్తిం
చితినేని కవ్వడి శిరంబు వచ్చు. తచ్చోరులు తలప్రయ్యలై
చత్తురు. అనునంతలోఁ గ్రీడిమస్త్రంబుఁ జయ్యనవచ్చె. దు
ర్బుద్ధి దుస్స్వభావులు బకదాల్భ్యవనంబున మరణించిరి.

అంతశ్రీపతి నరవృషకేతునుల శిరంబుల నంగముల
జేర్చి జీవదమణి బేసురమున మోప నయస్కాంత మినుమును
జెందినట్లఁ దచ్ఛిరంబు లదికె. జీవదరత్న వైభవంబున వృష
కేతుండు లేచి హరినామస్మరణఁ చేయుచువిల్లంది శత్రుపైకరు
గుచుండఁ గృష్ణుండు కౌఁగలించుకొనె. గాండీవియు లేదియట్లు
సేయ కుంతిసంతసమందె. వాడిన సస్యములు వానచేఁ దెప్పి
ఱిన విధమున పాండవసేన లేచె. అత్తఱి దేవదుందుభులు
మ్రోసె. దివినుండి కుసుమవృష్టి కురిసె. అతనందఱు సమర
భూమినుండి మణిపురంబున కరిగి బభ్రువాహను నోలగంబు
న నర్హాసనాసీనులైరి. అప్పుడు తలవాల్చియున్న నరుంజూచి
పార్థా! నీవంతగా లజ్జించుటఁ దగదు. సర్వత్ర తానుజయింప
వలెను. తన్నుపుత్రుఁడు జయింపవలయునను నార్యోక్తి. నీ

యెడ సార్థకమయ్యె. అదియునుంగాక గంగాశాపనిమిత్తంబున నీకిట్టివిపత్తుసంభవించె. ముకుందు కరుణావిశేషంబున సకలం బనుకూలమయ్యె. నీకళత్రంబుల సంతసపఱుపుము. తల్లుల గౌరవింపుము. మిగుల లజ్జితుండగు కుమారు బుజ్జగింపుమని చెప్పి వాసుదేవు దిక్కు మొగంబై "దేవా! కవ్వడి నొప్పి తీఱ బోధింపుము. దేవకీకుంతీయశోదాదులు తండ్రిబిడ్డలనిప్పు డోద్దిక సేయవలయు. విష్ణుభక్తుండును, భ్రాతృవత్సలుండును, యశోధనుండు నగు నాత్మజనకు మార్కొన్న పాతకము వాయ బభ్రువాహనుండు తనమేను తుషారాచలప్రాంతమున విడువఁదమకె పడుచున్నవాడు. నీవతనికి మంచిచెప్పుము" అనుచుండ భీముండు "పుత్రా! మేము గురుభీష్మాదులను దోబుట్టుగులను వధించి యీశ్రీపతి యనుగ్రహమున పాపముఁ బెందము. నీవు కల్మషమతివైన హరియిట్లు నీకు దర్శనమిచ్చునే? ఇదియే నీవుపవిత్రుండవనుటకుఁ బ్రబలతార్కాణము. నాలవయుగంబున హరినామస్మరణమునగదా మర్త్యులు పావనులైరి. పరిత్యక్తముగ నితనినిభజించు మనము ముక్తుల మగుట నిస్సందేహము." అనిబోధింప నతండు సంతసించె. అంతనందఱు ప్రీతులై మణిపురంబున నైదుదినంబు లుండిరి. పిదప శ్రీకృష్ణునానతి భీముండు దేవకీయశోదలను కుంతిని యులూచీచిత్రాంగదలను ధనకనకవస్తుగాసులను కదలించుకొని కరినగరికరిగె. శేషుండును బభ్రువాహనుని పూజలంది కృష్ణుని

కడ సెలవుగైకొని భోగవతికింజనె. బభ్రువాహనుండును ససైన్యముగ తండ్రివెంటవచ్చి యాగాంతమువఱకు నటనుండి ధర్మరాజాదులసేవించి కృతార్థుడయ్యె. అనిగురుఁడు చెప్పుచుండ సాయంతనమగుటయు నాటికందఱును యాశ్రమంబున కరిగిరి.

మయూరధ్వజునిచరిత్రము.

ఏడవ నాటి సాయంకాలమున గురుండు శిష్యకోటితోవచ్చి యథాస్థానంబున నాసీనుండై "విద్యార్థులారా! నాచెప్పబోవు మయూరధ్వజ చరిత్రంబు శ్రద్ధాభక్తులతో వినుండని యిట్లు చెప్పనారంభించె.

మయూరధ్వజుండు రత్నపురంబేలు మేలిక. నీలావతి యను సాధ్వీతిలక మాభూనాథు నర్ధాంగి. తామ్రకేతుండను శూరాగ్రేసరుం డతని పుత్రుడు. నకులధ్వజుండతని ప్రధాన సేనాపతి. మయూరధ్వజుండింతేఁ దనుక నాఱశ్వమేధంబులఁ జేసె. ఇతడు సదా హరిభక్తుఁడు. ఈతని యేలుబడిలో హరిభక్తిశూన్యుండగు జనుఁడుండడనియనదంతి. ఇతడు సప్తమా

శ్వమేధ క్రతుదీక్షాపరుఁడై సవనాశ్వము వెంట రక్షణార్థమతి సుకుమారుడగు తనకుమారు తామ్రధ్వజు ససైన్యముగ నంపుటయు నాయశ్వము భూమండలంబంతయుఁదిరిగి రత్నపుర ప్రాంతముఁ జేరనున్నతఱి ధర్మజు నశ్వమేధీయాశ్వ మా మయూర ధ్వజు నశ్వమును దైవవశమున తార్కొనె. అప్పుడా రెండవ గుఱ్ఱమును ధర్మజుని సవనాశ్వమెదిర్చి ముందుకాళ్లచే దాని వక్షముఁజీల్ప యత్నించునంత తామ్రధ్వజుడు తనసేనాపతితో," ఇయ్యశ్వమెవ్వరిదో చూచి బంధింపుమన నతండట్లు చేసి ఫాలభాగస్థ బిరుదపద్యము వినిపింప నారాకొమరుండు "నాతండ్రి యిదివఱకుఁ గ్రతువు లేడు జరిపె. ఇదియెనిమిదవ యాగంబున కుపయోగించు. నిన్న రేయి సురమౌనివచ్చి పాండవసైన్యంబున నరరాధేయసుతులుఁ తక్క బల్మిగలు లేరని చెప్పిపోయెకదా! అదికాక నరనారాయణులాదిమునులు. వారితో యుద్ధము చేయ సంభవించెను కాన నేధన్యుండ. ఈ హయముఁ నతిజాగరూకతఁగాపుడు,' అనుచుండ సేనాపతి మొన్న మనకుముత్తెములు కానుకగా నంపిన బభ్రువాహనుడు శూరుడు కాడుగదా? ఇకనా పాండవసైన్యంబున మనతో యుద్ధము చేయువారెవరనుచు తామ్రధ్వజు నాజ్ఞతన సైన్యంబునర్థచంద్రవ్యూహంబుగా నమర్చి యుందాసవనాశ్వముఁ బదిలపఱచియేమఱకయుండె.

అంతఁ దామ్రధ్వజుండు సైన్యంబుఁ గదలించి ప్రతాపించుటయుఁ గృష్ణుండు సవ్యసాచిం గని, వారు ప్రళయకాలరుద్రులు. మహారథులు. మన సేనలోని వీరనికాయమున కెల్ల నీవేళ రణంబు భయప్రదంబు కాక మరణప్రదంబగుట నిక్కంబు. అని చెప్పి మన సేన నంతయు గృధ్రవ్యూహంబుఁ బన్ని నీవు జాగరూకుండవై నడిపింపుమని తన పుత్త్రు ప్రద్యుమ్ను నాజ్ఞాపింప నతఁడట్లు చేసె. పిమ్మట వాసుదేవుండు దారకప్రేరితంబైన రథం బెక్కి యొక్కపరి పాంచజన్యంబు పూరించె. ఆగృధ్రవ్యూహంబునకను సాళ్వుండు కంధరంబుగా, హంసధ్వజుండు లోచనంబులుగా ప్రద్యుమ్నానిరుద్ధులు పక్షంబులుగా సాత్యకి చరణమధ్యంబుగా బభ్రువాహన వృషకేతులు చంచువుగా కపికేతనుండుదరంబుగా యౌవనాశ్వమేఘపర్ణులర్జునున కంగరక్షులుగా నుండునట్లు పన్నబడినది. అప్పుడు తామ్రధ్వజుండు గరుడధ్వజునితో,

క. శూరతనను నెదిరించితి
పోరికి దివ్యాయుధములు పూని నిజముగా
పౌరుషముగలిగె నేనియు
నారాయణపట్టవలదె నాహరిననుచున్.

వీరాలాపంబులాడుచు నర్జును సైన్యంబుఁ దల్లడపడఁ జీల్చి నెత్తుటేర్లు ప్రవహింపఁ జేయుచు నంతమానక కృష్ణుపై నేడు శరంబులేసి, తత్సూతుపై నైదు బాణంబులు ప్రయోగించి

మఱినాల్గమ్ముల తేరివాజులఁ ద్రుంచి వృషకేతుపై డెబ్బది యాశుగమ్ములఁబఱపియు సాత్యకి నెన్నిదిశరమ్ముల నొవ్వనేసియు, ప్రద్యుమ్ను వేయిమార్గణమ్ముల స్రుక్కించియు, శతసహస్రబాణములననిరుద్ధుని ముంచియు తక్కిన యోధవరుల లెక్కలేక మదమడఁగించియు పగటిసూర్యుని గతిసింహనాదంబుచేసె.

అప్పు డనిరుద్ధుండవి యెల్లదుల్పుకొని నిమేషకాలమ్ములోన క్షౌహిణీత్రయంబు మడియించి " గుఱ్ఱమును విడుతువా? లేదా " యని బెదరింప తామ్రధ్వజుండు మిగుల కోపించి, నీవు ఉషామంగళసూత్ర ప్రభావమునఁ బ్రతికితివి, నాడుబాణాసురుండు దయదలచె కాని యీవేళనే విడువననుచుండ నతడు తామ్రధ్వజుఁ సూతరథరథ్యకేతులందు నిమెను. అంత నాతామ్రధ్వజుడు మల్లయుద్ధమునకు డీకొన వారిద్దఱు సమమముగఁ గొంతసేపుపోరిరి. అంత నిరుద్ధుడు మూర్ఛిల్లె. అత్తఱి తామ్రధ్వజుండు ప్రద్యుమ్నుపై శరవర్షము గురియించుచుండ వృషకేతు డడ్డుపడి రథంబు దున్మ్నటయు నతండు వేఱొండు రథంబెక్కి గుణధ్వని జేయ మరల రథంబు దునిమి ఇట్లుమూడువందలరథంబులు తునుమాడెను. అట్లు చేసినను వేఱొండు తేరెక్కి శత్రుసైన్యంబు నురుమాడుచుండ నర్జునుడెదుటనిల్చి తన శరలాఘవంబు చూప మొదలిడెను. వారిద్దఱు నల్లేడుదినంబులుపోరిరి. అర్జునుసైన్యము రెండక్షౌహిణు

లునమసె. అట్లే శత్రుసైన్యంబును దైన్యంబునొందె. అప్పుడు తామ్రధ్వజుండు సాళువంబు పలలంబు గొనుభంగి క్రీడితోఁ గూడ రథంబు నాకసమునకు విసరెను. అంతపాండవసైన్యంబున నర్జునుండు చచ్చెచచ్చెనని కోలాహలంబు వినబడ మురారి రథంబు పడకుండ తనకరాబ్జమున పట్టుకొనె. ఆసమయమున తామ్రధ్వజుండు "ఇది వీరధర్మముకాద"ని కృష్ణుపై నొక నుగ్రభల్లంబేయు నది తప్పించుకొని యతఁడు తామ్రధ్వజునితన్నె. తామ్రధ్వజుండును దానిని సరకుసేయక పార్థసైన్యము నుఱుమాడుచుండ కేశవుండు, మనదళములు వీనిని కన్గొని యథాయథలైనవి. హంసధ్వజాదులు మూర్ఛమునింగిరి. నీవును నేనును తక్కని తెరులు వీనితోఁబోర నసమర్థులనుచు నర్జునుని ప్రోత్సహింప నతడు శరకౌశలము చూప మొదలిడెను. అప్పటికిని తామ్రధ్వజుండు లెక్కసేయక పోరుటంబట్టి క్రీడి వాసుదేవుని సారథ్యముకోరె. అందులకత డంగీకరించె. అపుడు తామ్రధ్వజు డినుమడించిన కోపమున కృష్ణార్జునుల బాణవర్షమునముంచి, ప్రద్యుమ్నాదికుమారుల సమరభూమి పడఁజేసె.

అందులకు ముకుందుడలిగి చక్రంబు కేలబూని రథంబు డిగ్గ నుఱుక నాతామ్రధ్వజుండు నగుచు "కృష్ణా; మున్ను సమరమున ననుఁగావఁదలచి నీసుకృతమెల్ల వెచ్చించితివి, నాకాయముపోయినపోనీ. నీవు నాయెదుటచక్ర

మొత్తితివేని నిన్నును క్రీడినింగట్టి యఃపుశవ లీలగాఁ గొంపోయెదన"నికరిశిగ్గనుతికి కృష్ణునిచక్రముతోఁ గూడిన కేలు వట్టి నులివెట్ట కృష్ణునాజ్ఞ నర్జునుండు నూరస్త్రంబు లేసినను వానిని లెక్కింపక కృష్ణార్జునుల నుక్కణగ బిగియించి మూర్ఛ నొందించి నేలపై వైచె. అప్పుడీయాగాశ్వము గైకొనిపోయి తండ్రియెదుట బెట్టి నమస్కరించె. మయూరధ్వజుండును యీ వృత్తాంతమంతయు సేనాపతివలనవిని పుత్రునివీక్షించి మండి పడుచు" మనకుసేవనీయులగు నరనారాయణులనట్లు సమర తలమున పడవైచి యీతురగముఁ దేనగునా! క్రతుఫల దాతయైన హరినికయ్యములోఁ బరిత్యజించి తురగమునిట్లు శూరత్వమునఁ గొనివచ్చితివి. ఇక నెవ్వనిగూర్చి యీక్రతు వొనర్తు"ననుచుండ సూర్యుడస్తమించె.

అటకృష్ణార్జునులును మూర్ఛనుండి లేచి సవనాశ్వముఁ గానకున్న యప్పుడర్జునుండు, మనతో దుర మొనరించిన వాడే దిక్కునకు యాగాశ్వముఁ గొంపోయెనో యెఱింగించిన నతనిని జయించి తురగము దెత్తునని పల్కెను. అదివిని వాసుదేవుఁడు యాగాశ్వమునిపుడు మయూరధ్వజుపుత్రుఁడు స్వపురమునకుఁ గొంపోయె. అతని ధైర్యసాహసాదుల చూడదలచితేని నా వెంటరత్నపురికి రమ్మనె.

పిమ్మట కృష్ణుండు ప్రాతముతుకనీర్కావిపంచెధరియించి, యూర్ధ్వపుండ్రము వెట్టి వక్షమున పద్మాక్షమాలిక

ధరించి, కర్ణమున తులసిమంజరి దాల్చి వీపున కృష్ణాజినంబు వైచికొని, చేతనొకవెనురుకఱ్ఱ నూతగా గైకొని వృద్ధద్విజ రూపముఁబూని ముందునకేచుచుండ పార్థుండు బ్రహ్మచారియై వెనుకబోవుచు రాత్రిమూడవజామున కారత్నపురి జేరిరి. ఆసమయమున నరనారాయణు లనంతపరిమళధూపములు గవాక్షములనుండి బయల్వెడలుచుండ చంద్రకాంతసౌధముల జూచుచుఁ బోవుచున్నపు డొకవిటుండు సురతసమయంబునఁ దనకాంతఁగూర్చి సఖీ! నీకుచులకు కృష్ణత్వమును నీలావణ్యమున కచ్యుతత్వముం దొరకెననుటయు కాంతభర్తను నాథా? నీకరములనున్న శంఖచక్రములు నిన్ను పురుషోత్తమునిగా నిరూపించుచున్నవని టయు మొదలగుమాటలువినిరి. అపుడు శ్రీపతి క్రీడిత్రో, ఈపురజనులభక్తి చూచితివే? సరసాలాపములాడుకొనునప్పుడు కూడ నాప్రశంసలె. తలపులాహరిచింతనములు. పనిపాటలాహరికృత్యంబులు, వేయేల? ఇదిభూతలవైకుంఠము. ఈపురవాసులు భక్తాగ్రగణ్యులగుటఁబట్టి యజయ్యులు. ఇంకను నీవీపటంగలచమత్కారంబులను రాజయాగవిశేషంబులును చూతువుగమ్మనుచుండ నర్జునుండచ్చెరువందె. అంతవేకువయగుడు నర్మదానదిని స్నానమాచరించి యాకితవబ్రాహ్మణులిద్దఱును మయూరధ్వజయజ్ఞవాటంబుఁజొచ్చి తదాస్థానమహిమ కచ్చెరువందుచు సామాన్యుల వినుచు ఋత్విగావృతుండగు రాజుఁగని "బర్హిధ్వజక్షితినాథోత్తమ! తవభద్ర

మస్తు" అని యాశీర్వాదముఁ జేయుటయు నారాజు పత్యుత్థా నాభివందనముచేసి "భూసురులారా ! నేనమస్కరింపకమున్నె నన్నాశీర్వదించుట శపించినట్లుకాదా" అనెను. అందులకాక పటద్విజులు.

క. భూవల్లభ కార్యార్థుల
మైవచ్చుటఁ జేసి మాకునాశీర్వాదం
బీవలసె నమస్కారము
గావింపకమున్న యొగ్గుగాదిదియనినన్.

మయూరధ్వజుండు వృద్ధబ్రాహ్మణునితో "అనఘా ! అభ్యాగతస్స్వయంవిష్ణుః నావినమె. తమ్ముజూడ నాజనార్దనునిజూచి నట్లయున్నది. మీయభీష్టమెద్ది. వేడుడిచ్చెద ననెను.

అప్పుడాద్విజుఁడు, ఓరాజశ్రేష్ఠా ! నేనుధర్మపురవాసి యగు కృష్ణశర్మయనువాఁడ. నాకుమాఁగుని వివాహమునకు నీపురోహితుండగు సుశీలుపుత్రికయుండు టెఱింగియడుగ పయనమైవచ్చుచుండ నరణ్యసీమ నాకలిగొన్న సింగమొకటి పైబడిన ఘోటకముగ పుత్రుఁబట్టినది. వానివిడిపింపనోండు వెఱవు లేక " అటవ్యాం నారసింహ" యను నార్యోక్తి స్మరణకువచ్చి నూటమెనిమిది మాఱులుజపించినను నరహరి ప్రత్యక్షముకాడయ్యె. ఈరీతివిచారించు నన్నుజూచి హర్యక్షుంబు వాలవిక్షేపంబుల భయపెట్టి కుమారునిగాత్రంబు నఖర దంష్ట్రాగ్రంబుల నప్పళించుచు మనుష్యభాషణంబుల నిట్లనె.

నాచేబడినజంతువు కృతాంతునంతవానికైన బలవంతంబున విడిపింపనశక్యంబు. నీవును శిష్యుండును వచ్చినత్రోవంబట్టు డని నిరాశగాబలికిన క్లేశంబున నాశిశువుంబాసిపోవఁజాలకపుత్ర హీనులగు నరులకాముష్మికసుఖంబులునున్నగాననీవునాశరీరం బు గొని పుత్రునివిడువమంటిని. ఆకంఠీరవంబు " మావంటి దుష్టజంతువులాసన్నమృత్యువునకు మూలభృత్యులగుటంజేసి యిట్టివారినిగాక మీయట్టిదీర్ఘాయులఁబట్టము. పౌమ్మనుడు, మత్కృతంబులగు సుకృతంబులర్పించెద. నాబాలువిడిచినన్ను గ్రహింపుమని వేడితిని. అపుడాసింగము మయూరధ్వజునివలన గాని నీవలన నాకగుప్రియోజనంబులు లేవు. అనమాటుమా టాడక వగచుచువచ్చితి. అనవిని రాజు, ఆకేసరినరిసింహమూ ర్తియేయగు. కాకున్న మదీయదేశకాననగిరులందు భీకరమృ గంబులకెట్లునివసింపనగు. అడిగినపదార్థమెల్లనిచ్చెదనని మొ దటపల్కితి. నామాట వ్యర్థముకాదు. కావలసిన దడుగు మనియె.

అంతనాద్విజుండు "దుర్బలస్యబలంరాజా" యన్నటుల నాబాధతొలగింపదగుదువు. ఆసింహము నీదేహమందలిసగ ము కోరుటయు నేను," అట్లురాజుల తనువులు గోసియిమ్మన మని సరసులగు ద్విజులడుగవచ్చునా ?" యనుటయు నాసింగ ము, ఓద్విజశ్రేష్ఠా! ఆరాజోత్తము సామాన్యుగా దలంపకు ము. అతడుబ్రహ్మవేత్త. మిగులనుదారుఁడు. సత్యవాది. దీన

రక్షకుడు. నీవుసంశయింపక వేడితివేని తప్పకనతండు నీయభీష్టముదీర్చు. నీశరీరము తపములచే కృశించి పలలహీనమైనది. ఆరాజుగాత్రము నవనీతసమంబగుట నాకుమిగుల రుచికరంబుగ నుండుననిపలికె. ఓరాజా! తొల్లి శ్రీరాముడొకబ్రాహ్మణుని బ్రతికింపలేడా! కావున నెట్లయిన నాపుత్రుం బ్రతికింపుము. అనవిని రాజంగీకరించి, మంత్రిహితపురోహితామాత్యులజూచి రాజురణమునందుగాని బ్రాహ్మణరక్షణార్థముగాని దేహంబువిడచిన సార్థకుడగు. శిబికర్ణాదులు పరార్థముకాదె నిజశరీరము విడచిరి. నాశరీరమునందలి సగభాగమీద్విజునకిచ్చితి. దీనికడ్డుచెప్పకుడని తనపుత్రునకు రాజ్యాభిషేకంబుచేసి కృతస్నానుడై యనేకదానంబు లొనర్చి యావృద్ధబ్రాహ్మణుం బిలిచి జలాక్షతలుగొని "మదీయార్ధదానేనహరిః ప్రీతో భవత్వితి" ధారవోసి కన్నులుమూసి ముకుందుధ్యానించుచుండ భార్యవచ్చి నేను నీయర్ధశరీరముకావున నాతనువా కేసరి కొసంగెదననెను.

భానుమతిదివిని రాజుతో "నృపవామాంగము స్త్రీభాగముగుటనదియు నర్హమని సింగముపల్కకపద"నుచుండ నామయూరధ్వజుసుతుడువచ్చి బ్రాహ్మణునకు వందనమొనర్చి "యోపితాసపుత్రః"యటంచు శ్రుతులు వినబడుట నాశరీరము కేసరికిత్తుననిన యాబ్రాహ్మణుడు "రాకుమారా! సింగపుబల్కు వినుము.. రాజుదేహమును భార్యయుపుత్రుండును కోసి

యున్నగని కానవది సరిపడదనియె. అంత నారాజు నగుచు భార్యాపుత్రులఁబిలిచి అంపము చేతికిచ్చుటయు పుత్రుండు సంశయించె. భార్యకుమారునదల్చి శిరంబున అంపమునిల్పి యిరువురును హరినామస్మరణచేయుచు తఱుగ మొదలిడిన నెత్తుటి యేఱులు లెక్కలేక ప్రవహించుటయు హితపురోహితాదులు హాహాకారములుచేసిరి. ఇవ్విధంబున కోయునపుడు రాజుడాపలికంట బాష్పతోయమ్ములు గ్రమ్ముటయు నాకితవ బ్రాహ్మణుడు, అనపత్యతవలన నాకూర్ధ్వలోకంబులేకపోయినను పుత్రుడు మరణించినను సమ్మతింతుగాని యాత్మశుద్ధి లేక బాధతో సల్పెడు దానమ్ము పరిగ్రహింపు" నను రాజు విప్రుంజూచి, మహాత్మా! నాదేహమందలి యపసవ్యాంగము దానయోగ్యమై సవ్యాంగమ్ము కాకపోవుటవలననట్లు కలిగె. అంపపుకొప్పి చేతనైనచో నిరువంకల బాష్పములు రావే? దయయుంచి నీభాగము కైకొమ్మని బ్రతిమాలుకొనుచుండ నంత కృష్ణార్జునులు తమరూపంబులఁదాల్చి రాజునకుఁ బ్రత్యక్షమైరి. అంత శ్రీకృష్ణుడు.

శా. ఆ రాజన్యుని కౌఁగలించి ధరణీశా నీవు ధన్యుండవే
ధీరత్వమ్మునకుఁ బదాన్యతకుఁ బ్రీతింబొందితిన్ బుత్త్రిసా
ధ్వీరత్నంబులతోడ సధ్వరము పీఠిద్వంద్వయుక్తంబుగా
ప్రారంభింపుము కర్మకర్తవయి నిర్వర్తింతు నేసర్వమున్.

అని పలికి నీకుమారుండు యుద్ధమున మమ్మిద్దఱఁ గెలిచె. నీవర్ధదేహమిచ్చితివి. ఈభూమియందు మీకుసమానులగు వితత

రణశూలులు లేరు. అనవిని యారాజచంద్రుఁడు" యజ్ఞఫలప్రదుఁడైన దేవరను నేటికిఁ గనఁగలిగితిని. దప్పిగొన్నవానికి మధురోదకంబుఁ గ్రోలక మంచునదాహమాఱునే? ఇంకను నాకుయాగమేల? అట్లుచేసిన వేదమంత్రాదులు నన్ను పరిహసింపవా! నాకుమారుఁడు నేర్పు లేకకనకంబునేల గుమ్మరించి పట్టిసంచి తెచ్చె దుర్నీతినిమ్మువిడిచి యశ్వముం దెచ్చె. మర్త్యులకు దేహంబులస్థిరములు. ఈసవనహరిఁ జేపట్టుటకదా శ్రీహరివగునిన్ను గంటి నేనుధన్యుండనైతిని. మత్స్యకూర్మవరాహాదిరూపుండవై సమయానుకూలంబుగా భూమిం బ్రోవ సంసిద్ధుండవైతివని బహుప్రకారంబులఁ బ్రస్తుతించి సమస్తవస్తువులనమ్ముకుంద నానందింపఁజేసి నరుంగౌగలించి నిజపురంబునకుఁ దోడ్కొనిపోయె. వాసుదేవుండర్జునునకు మయూరధ్వజుభక్తిఁ దెలుపవలసి బలసమన్వితంబుగా దినత్రయంబధివసించి పిమ్మటకదలుటయు నతండు ససైన్యముగ నర్జునునకు దోడైపోయి సవనాశ్వముయజ్ఞవాటికకఱుగువఱకు నుపకరించుచు యాగాంతమువఱకటనుండి కేశవాదుల సేవించి పిమ్మట ముక్తిఁగనియె. అనిచెప్పునప్పటికి రాత్రియగుడు నాటి కందఱును యాశ్రమంబున కరిగిరి.

వీరవర్మచరిత్రము.

ఎనిమిదవనాటిసాయంకాలమున గురుండు శిష్యులతో వచ్చి యథాస్థానమున నాసీనుఁడై విద్యార్థులారా ? నాచెప్ప బోవు వీరవర్మచరిత్రంబు సావధానచిత్తులై వినుడని యిట్లు చెప్పఁదొడంగె,

వీరవర్మ సారస్వతపురాధినాథుడు. సులోలకువలసులలాఖ్యులా వీరవర్మపుత్రులు. నిర్జితేంద్రియుడును దానజితకర్ణుండును దేవబ్రాహ్మణభక్తియుక్తుండును నగు నావీరవర్మ రాజ్యమేలుచుండ ధర్మంబు నాలుగుపాదముల నడచుచుండె. అతని దేశపుప్రజలందఱు సత్యసంధులు. ధర్మమార్గవర్తనులు, దయాసముద్రులు. శమనుండీవీరవర్మయిల్లటపుటల్లుడు! ధర్మసూతి సవనాశ్వమీసారస్వతంబు సమీపింపఁజూచి వీరవర్మ తనపుత్రులకు సవనాశ్వము బట్టుమని యాజ్ఞయిడెను. సులోలాదులు సైన్యముతోనరిగి సవనాశ్వముంబట్టుటయు బభ్రువాహనుడుతాకి వారినిససైన్యముగ శరవర్షమునముంచె. వీరవర్మపుత్రులునువిజృంభించితాఁకిల్లుటయును భయసైన్యంబులు నుసంకులంబుగఁ బోరాడపోరుఘోరంబయ్యె. అపుడంతకుడు గదిసి సేనలననంతముగానంతము నొందింప క్రీడియచ్చెరువడి, గంసాంతకా ? ఈసురంతపరాక్రముడెవ్వడో మర్త్యుండు కాడనుడు దామోదరుండు, “పీడుజముడు. వీరవర్మజామాత.

సుమాలినీవధూటిమగఁడు. మా ప్రార్థన నంగీకరించి యిటు చేయుచున్నవాఁడు తద్విధంబు నీకుఁ దెలిపెద వినుము.

వీరవర్మకు సుమాలిని యను నొకకూతురు కలదు. ఆమె మిగుల రూపవతియు గుణవతియు నై యౌవనవతి యగుటయు వీరవర్మ "నీ యిచ్చవచ్చిన రాకుమారు వరియింపుము. పెండ్లి యొనర్తున" నికూతుననియె. అమె నరులయందిష్టము లేక నరునకు చావుతప్పదనియు నరుని వరించి వానితో ననుగమించి తుదినంత నీవలన పాపకర్మంబులంది యనేకజన్మంబులెత్తుకంటె కాలునిం బెనిమిటిగా వరించుట మిగుల ధర్మమని తండ్రికెఱిగించె. తండ్రియు నా పెత్తెఱిఁగి యంగీకరించి నిచ్చలు యమసూక్తము నామెచే పఠింపఁ జేయుచుండె. ఈరీతి నంతయు లోకానుగ్రహంబున ముల్లోకంబుల సంచరించుచు నారదుఁడెఱిఁగి యొకనాఁడు శమనుకడకరిగి యివ్విధంబుఁ దెలిపి తప్పక నామెను పెండ్లియాడుమని నొక్కి చెప్పెను. యముండును నారదునితోఁ ముందుమీరరిగి యీసంగతిని నృపతి కెఱుకఁ జేయుఁడు. నేను వైశాఖశుక్లపక్షమున వత్తుననియె. నారదుండును వెంటనే వీరవర్మకుఁ దెలియఁజెప్ప నతండు సంతసించి సంసిద్ధుఁడై యుండె. అట వైవస్వతుండును తన సేనాపతియగు రాజయక్ష్మను బిలిపించి మనము వీరవర్మపుత్రిక వివాహమునకుఁ బోవలయును. నీబలగముతో కదలుమన్న" నతండు లెక్కసేఁడి యాభూనాథుపురంబున వివాహార్పకులును గుణ

నిధులును సదస్యులును పూజకులునుతక్క నితరులు లేరు. కాన మన మెట్లుపోగలమని భయపడుచు గుసగుసలాడుచు చుండిరి. అదిసమవర్తి గ్రహించి మీరు పాపులకు పాపరూపులుగా పుణ్యులకమలమూర్తులుగా కాన్పింతురుగాన కామరూపులగుదని యాజ్ఞయిడెను. కాలుండును సుందరాకారముం దాల్చి వచ్చి సువాలిని పెండ్లియాడి మామనువరంబు వేడుమనిన" ఇతరవరంబులేమియు నాకేల ? అవసానకాలమున దేవకీసూతు పదారవిందములు చూపుచున నట్లేయని మామ కోరికదీర్చ్పనితండు వచ్చెనని చెప్పెను. అంతలో వీరవర్మయు చతురంగబలసమేతుఁడైవచ్చె. అప్పుడు పోరుఘోరంబగుటయు బభ్రువాహనాదులపురికొల్పి కృష్ణుండుపార్థురథంబారోహంబు జేసె. వీరవర్మయు తేజివడిగ దోలించుకొని వారిజోదరుఁ బేరుకొని పౌరందరుండును నీవునుమదీయశౌర్యంబు గనుగొనుడని కృష్ణునియాఱునారాచమ్ములను, కిరీడి నేడుబాణమ్ములను మయూరధ్వజునైదుశరంబుల నొవ్వనేయుటయు, నర్జునుండు వీరవర్మమర్మంబుల దూఱిపాఱకఱకుటమ్ములవఱపె. అతఁడు వానిని ద్రుంచి మాధవధనంజయుల బాణపుంజంబునఁజిక్కువడఁజేసె. అదిగని విప్వచ్చుండు తీక్ష్ణబాణంబుల వీరవర్మమేను జల్లెడతూటులట్లొనరింప నతండు చలింపక విజయుపై నఱువదిబాణమ్ములేసి అచ్యుతాంజనేయుల నూఱేసిశరమ్ములఁ గొట్టి తక్కినవీరవరుల తేరివారువమ్ములఁ ద్రుంచియు, సారథులఁజంపియు పాండవసైన్యంబుఁ జీకాకుపఱచె.

అత్తఱి కృష్ణుండు తనమఱఁదితో, భారతయుద్ధమున కర్ణు తేరువంచనచేసి ధరణికిఁ గ్రుంగఁద్రొక్కించి జయించి నట్లు కృత్రిమము చేయవలయును. కాన నాంజనేయుని బంపుమనియె. పవనజుండును క్రీడియాజ్ఞఁగొని తనవాలమ్మున వీరవర్మ రథము చుట్టి ద్రోణాద్రిపెల్లగించి నట్లంబరమున కెత్తుకచనె. వీరవర్మయు నతనిని మొఱఁగి దూకివచ్చి లాఘవంబున కృష్ణార్జునులతోఁ గూడ నరదమెత్తి యంబరమున కెగసి "గాలికుఱ్ఱా! శౌరిపార్థుపై దయచేతను విడచివచ్చినందున విరహతాపముఁ బడు లక్ష్మికిఁ బ్రియంబు సేయునట్లీహరిని క్షీరసాగరస్థ శేషశయ్యపై వైచెద "చూడుము"ని మాధవార్జునులచంక నిఱికించుకొని వాయుతనూజు నొక్క పిడికిలిపోటుపొడచిన నతండు గుద్దులమిటకరించి స్థాణువట్లు చలింపకనిలిచె. ఆసమయమున మాధవుండు వీరవర్మ తలపాదమున: దన్నుటయు క్రిందఁబడి లేచి హరితో, నన్నుపవరమున దేవదానవులు కూడివచ్చినను జయింపలేరు. అదియునుంగాక నిప్పుడు శౌరిపాదపద్మంబు శిరంబుసోకెగాన చిరంజీవినైతి"ననెను. అందుల కచ్యుతుండు సంతసించి కిరీటితో "ఇతఁడు సత్వసంపన్నుఁడును దుర్జయుండును విశేషించి మత్సేవకాగ్రగణ్యుఁడునగుట మయూరధ్వజాదుల జయించె"ననుటయు నర్జునుండు వీరవర్మఁ గొనియాడెను. అంతవీరవర్మ "మహాత్మా! మీరు ముజ్జగంబు లెదురుకావు. మిమ్ము గెలువనే నెంతవాడనని కృష్ణునకు మ్రొక్కి ధనంజయు

కౌగలించి స్వపురంబునకుఁ గొంపోయెను నరనారాయణులు సారస్వతపురంబున నైదుదినంబులుండిరి. పిమ్మట వీరవర్మ వారికిఁ బెక్కుకానుకలిచ్చి ససైన్యముగ బయలుదేరి యజ్ఞాశ్వముకరినగరికివచ్చువఱకుఁ దోడనుండి యాగాంతమువఱకునట నుండి ధర్మజాదుల సేవించి కృతార్థుడయ్యెను. అనిచెప్ప వఱకు రాత్రియగుడు నందఱు నాశ్రమంబునకరిగిరి.

చంద్రహాసచరిత్రము.

తొమ్మిదవనాటి సాయంకాలమున గురుండు శిష్యసంఘముతో వచ్చి యథాస్థానమున నాసీనుడై నాచెప్పఁబోవు చంద్రహాసచరిత్రవినుమని విద్యార్థుల కిట్లు చెప్పదొడంగెను.

కేరళదేశాధీశ్వరున కొకపుత్రుఁడు మూలానక్షత్రమున జనియించె. అతని జనకుండు మాసంబుదాటకమున్న శత్రువుల నెదిర్చి గండదోషమున మృతిఁబొందె. తల్లియుఁదండ్రితో సహగమనంబు చేసె. దాదులాబాలకుని కౌంతలదేశమునకుఁ గొనివచ్చి పెంచుచు కొన్నిదినంబులకు వారు కూడనంతరించిరి. అప్పటినుండి పౌరభామినులాకుమారుఁజూచి దయతోనొకతె స్నానము చేయించియు వేఱొక మృగాక్షియన్నము దినిపించి

యు కొండొక లేమ బట్టకట్టియు నివ్విధంబునఁ బెంచుచుండిరి. అంతనొక్కనాఁడా బాలుఁడు రాజసచివుండగు దుష్టబుద్ధి సదనంబునకుఁ దోడి బాలురతో యథేచ్ఛగఁ జనెను. ఆబాలున కప్పటి కైదవయేఁడు దుష్టబుద్ధి సదనంబున కొలువుననున్న మహామునులు తారాగణంబులో నికుముదబాంధవుంబోలి యున్న నక్కుమారుఁజూచి సంతోషమున "ఈముద్దుబాలుడెవ్వరివాఁడు. ఇతఁడు నిఖిలక్ష్మామండల మేలు రేఖకలవాఁడ"న దుష్టబుద్ధియు విని వినని యట్లు నటించి ఋషులఁబంపి వారి పలుకులు తప్పక నిజంబగునని యాబాలు నప్పుడ దండింపఁదలచి చండాలభటులఁ బిలిచి యీబాలుని గొనిపోయి ఖండించిరండని చెప్పెను. వారును బాలుఁబట్టి భయంకరారణ్యమున కీడ్చుకొనిపోయి చంపెదమని కత్తి జూపి భయపెట్టిరి ఆబాలుఁడు మృతికి విచారింపక నారాయణుని మనఃపూర్వకముగ స్మరింప మొదలిడ నాకింకరులు బుద్ధిమఱల్చుకొని వానియెడమ కాలి పిల్లవ్రేలుకోసి దుష్టబుద్ధిముంగటఁ మీయాజ్ఞ చేసితిమని చెప్పి వెడలిపోవుటయు దుష్టబుద్ధి మునిభాషితము సత్యమయ్యెనని శంక లేకనుండె.

అరణ్యమున కుమారుఁడు పాదాంగుళి బాధచే శోకించుచు పడియుండఁగ కుంత మృగీవనదేవత లుపచారములుచేయుచు రక్షించుచున్నవి. అల్లుఁడ కొంతలాధీశ్వరునకు సామంతరాజగు కుళిందకుఁడనువాఁడు వేటకై యావిపినంబునకరిగి యచట

శ్రీహరి ధ్యానాయత్తచిత్తుడై పడియున్న బాలకుఁజూచి కనుఁగొని చక్రవర్తి కాఁగలిగిన లక్షణంబులుకల యీ ముద్దుబిడ్డ యేరివాఁడై యుండుననని యశ్వముదిగి యొడిలోఁ గూర్చుండఁబెట్టుకొని కన్నీరుఁదుడిచి కరంబున శరీరంబు నిమురుచు శిరంబుమూర్కొనుచు,

క. హరిభక్తుఁడ తడు నేనును
హరిపదసేవకుడనయుట్ల నపత్యుడనై
హరిపలుమఱు పాలయఁ, శ్రీ
హరినాకిటుకరుణచేసె నర్భకుననుచున్.

తలపోసి యౌరసహీనులగువారికి, కుండుఁడు, కానీనుఁడు, కృతకుండు, గోళకుఁడు, సహోఢజుఁడు, క్రీతుఁడు, దత్తుఁడు, స్వయంప్రాప్తుండు, మొదలగువారు పుత్రులగుట నాకితఁడు స్వయంప్రాప్తుఁడని వెంటనే గుఱ్ఱమెక్కించుకొని తనచందనావతీపురంబునకువచ్చెను. అప్పుడు తనవెంటవచ్చిన సైనికులనెల్లరతగినవిధంబుగాఁ బనిచి జ్యోతిష్కులయనుమతిచే నీబాలునిమంచిముహూర్తమున తనరాణియగు మేధావినికిచ్చి చంద్రహాసుండని నామకరణంబుచేయించి సంరక్షణార్థము దాదులకప్పగించి చేసిపెనుచుచుండగా నతఁడుశుక్లపక్షముచంద్రునిరీతివృద్ధినొందుచుండె. ఆకాలమునభూమిదున్నకపండె. గోవులుక్షీరసమృద్ధంబులయ్యె. అంతకుళిందకుండు,

మ. కరమర్థిన్ సుతునిఁ గృతోపనయనుంగావించి వేదాగమార్థరహస్యంబులు దెల్పికార్ముకముఖాస్త్రప్రౌఢిమల్ నేర్పించి

ధురగంధర్వరథాధిరోహణ సమర్థుం జేసి ధాత్రీధురం
ధరుఁ గావించె కుళిందకుం డుజనులానందంబునుం బొందగన్

చంద్రహాసుండును పదియాఱవ యేట తండ్రియనుమతి గైకొని దిగంతములనున్న రాజులనందఱిఁ గెలిచి కప్పంబులుగొనుచు వధూకాంచనరత్న మాతంగతురంగాదులతోఁ దొంటికన్న నెక్కుడు సైన్యముకొల్వ,

"శతమఖ వైభవుండా? చంద్రహాసా! జయము! జయము! అని ప్రజలు మ్రొక్కుచుండ నగరికివచ్చి జననీజనకులకు నమస్కరించి విక్రమార్జితసంపదలచే నగరు క్రిక్కిరియింపఁ జేయ కుమారుఁ జూచి కుళిందకుఁ డిట్లనె. కుమారా! మన చక్రవర్తి యగు కుంతలదేశాధీశు సన్నిధికి మనమియ్యవలసిన కప్పమునకుగా మాణిక్యరాసులను జాలెలఁ బట్టించి సగౌరవముగా బంపుము అనుటయు చంద్రహాసుడు పితాజ్ఞానుసారముగ కాంచనరత్నాదులను పత్రికను భటులచే నంపివుచ్చుటయు దుష్టబుద్ధి యందుకొని కప్పమును తత్పత్రికయును ప్రభువునకు వినయంబుగఁ జూపి భటుల సంతోషపెట్టి రాజు చెవి దగ్గఱ యేమియో చెప్పి కుళిందకునిబట్ట ననుమతుడై బయలుదేరి రహస్యముగా నాలుయోజనముల పయనమొక్కనాడె తెరలి చందనావతీపుర ప్రాంతమునకరిగె.

ఇవ్విధంబున వచ్చు దుష్టబుద్ధి రాక చారులవలన విని కుళిందక చంద్రహాసులు సగౌరవముగా మంత్రి నెదుర్కొని

పురంబు ప్రవేశపెట్టి నిజమందిరమున విడియించిరి. అంత చంద్రహాసునిఁజూచి యనుమానపడి యీబిడ్డఁడు నీకేవిధమున కల్గెనని మంత్రికుళిందకు నడుగ నతఁడు,

ఉ. ఏమృగయావినోదరతి నేగుచు కౌంతలకంబుదండ రెం
డామడగల్గునొక్క భయదాటవిలోనఁ బదాంగుళీవ్యథన్
వేమఱు శ్రీహరిందలచువీని గనుంగొని విష్ణుభక్తు నిం
గామదిగాంచి యౌరసునికన్నవిశేషముగాఁగఁ బెంచితిన్.

అనియు నాటి కైదేండ్లవాఁడనియుఁ జెప్పెను. అందులకప్పుడు పూర్వమామాలలు చేసిన కపటంబునకింతవచ్చెకదా యనియు నిచ్చట నేమిదలంచిన నపాయము వచ్చుననియు చింతించి యితనిని కౌంతలంబునకుఁ బంపిన నచట నాసుతుండు విషనిహతు కావించుననియు తలచి యొకకపటపులేఖను తనకుమారుని పేర వ్రాసి దానిని చంద్రహాసు డొంటరిగా గొనుపోవునట్లాజ్ఞాపించెను. చంద్రహాసుండీకపట మెఱుంగనివాఁడగుట మంత్రి యాజ్ఞదాటక నప్పుడనొక హయంబునెక్కి నిమిషకాలమున కౌంతలకంబు చెంతనున్న యుద్యానవనంబుఁ జేరి యందుంపు జలజాకరంబున నశ్వంబును మధురోదకంబుఁ ద్రావించి తాను చూతాంతరస్థ మరకతవేదిపై పవ్వళించెను.

ఆసమయంబునకే కౌంతలరాజపుత్రియగు చంపకమాలినియు దుష్టబుద్ధి తనయయగు విషయయు తమసఖులతో నాయుద్యానవనంబునకు విహారముసల్పవచ్చి యందం

దుకు సుమంబులఁగోయుచు తమయిచ్ఛవచ్చినట్లు తిరుగాడుచుండిరి. అంతవిషయజలజాకరము పొంత వేదిక పైపరుండియున్న నవమన్మథాకారుఁగాంచి మెల్లన నాతనిసమీపమున కరిగి యక్కుమారుసౌందర్యమున కచ్చెరువందుచు చూచుచుండ నతనియొద్ద నొకసంచియు నందొకలేఖయుఁగాన్పించె. విషయసదిలముగ నాలేఖను విప్పిచూచి యందు తనతండ్రి వ్రాసినకపటపుపద్ధతికి చిత్తమున పరితాపమందుచు ఏమి యాశ్చర్యము? ఏమి మోసము? నాతండ్రిమారసమానుడగు నీకుమారునకువిషమొసగవలసినదని వ్రాసె. నాహృదయంబితనియధీనమయ్యె! నేనోర్వజాల కావుననా నేర్పుమీఱ నొకపని చేతునని యాపత్రికయందలి "విషమొసగు" అనుపదమును విషయకొసగుమనునట్లు గామార్చియథాప్రకారముగనాపత్రిక సంచి నునిచి యతనినివదలలేక చనియె. పిమ్మటనించుక కాలమున కాచంద్రహాసుడు మేల్కని పరితోషితముఖుడై తురగంబెక్కి నడిత్రోవ శుభశకునంబులఁగనుచు నగరంబుసొచ్చి దుష్టబుద్ధి సౌధసమీపమున నశ్వముడిగి దౌవారికునితో "నా రాకమంత్రికుమారున కెఱిగింపుమన" నతఁడు చెప్పుటయు నమ్మదనుండు రయంబునవచ్చి చంద్రహాసుని కౌఁగలించుకొని యేకాంతమండపమునకు జేకొనిపోయి తండ్రిసేమమడిగి మతడిచ్చిన లేఖ నిట్లుచదివికొనియె.

శుభలేఖ.

మంగళము.

కుమారా !

ఈచంద్రహాసుఁడు కుళిందుపుత్రుఁడు. కులస్థానపౌరుషంబుల నధికుండు. ఇతడు మనకుఁదప్పకహితుడు. సందేహమునుమాని యీపత్రిక నీక్షించి నప్పుడ విషయనిమ్ము.

"తండ్రిదుష్టబుద్ధి"

మదనుడాయుత్తరముంజూచి నాసహోదరి మహాభాగ్యంబుచేసెననుచు నారాత్రికల శుభముహూర్తమున దేవేంద్రవైభవంబున వివాహమొనర్చె. అక్కడ దుష్టబుద్ధి చంద్రహాసుడీవఱకుఁ దనపురంబున మరణించియుండునని తలంచి నిశ్చింతతో కుళిందకునిబంధించి దుర్గమాద్యంతముగాఁ గొల్లగొని మూడవనాటి తెల్లవారిజామున పయనమై యపహరించిన సమస్తవస్తువులతో బంగరుపల్లకినెక్కి యతిరయంబున కౌంతలపాత్రంబునకువచ్చి విషయాచంద్రహాసుల వివాహంబు భటులవలన నెఱిగి, "నేనేమి వ్రాసితిని. మదనుడేమిచేసె" నని కుమారుబిలిచి, "ఓపితృద్రోహీ? ఎంతపనిచేసితివిరా; నాయాజ్ఞ నెందులకతిక్రమించితివ" న నతడు లేఖనుచేతికందించి యిందు నాతప్పేమియని యడిగెను. అప్పుడుదుష్టబుద్ధి తన కపటమును లోలో నయణచుకొనియుండ విషయాచంద్రహా

సులువచ్చి తనకునమస్కరింప వారిని మిథ్యాలాలనంబులు చేయుచు నాలవనాటిరాత్రి శుభముఁగడపె. మఱునాడు ప్రాతఃకాలముననె మేల్కని చంద్రహాసుడెచ్చిరిన ప్రమాద మహాసనియు నెట్లైనతనినిమట్టుబెట్ట వలెననియు నిశ్చయించి కొందఱ తలారులవెంటనె పిలపించి యిదివఱకు చేసినతప్పు కాచితిననియు, రేపటిదినమున నగరంబువెలుపల కోటలోని కాళికాభవనంబునదాగియుండి యచ్చోటి కపరసంధ్యా ముఖమున నొంటివచ్చినవానిని పోనీయక కండతుండముగ నఱకుడనియు నాజ్ఞయిడి వారినంపెను.

మఱుసటిదినమునచంద్రహాసునిరావించిదుష్టబుద్ధియిట్లనియె. "చంద్రహాసా!" మా దేశమున వివాహమైన యైదవ నాడు కాళిదర్శనముచేయుట పూర్వాచారమైయున్నది. కాన నీవీసాయంసమయమున నటకేగి దేవీదర్శనంబుఁజేయుమని యాజ్ఞయిడిపంపెను. ఆసమయమునకే కుంతలదేశాధీశ్వరుం డొకపాదుకలఁగని యాస్వప్నము నిజంబనియు నాస్వప్నఫలము వలన కొలదికాలములో తనకుమృతిదప్పదనియునెద నిశ్చయించి తనకొమరితయగు చంపకమాలికకు వివాహముచేసి సర్వము నామెయధీనముంజేసి తాను విపినంబుల తపోవృత్తి చరియించవలయునని కృతనిశ్చయుడై తనపురోహితునిరావించి సర్వము నేఱుకపఱచె. అంతనాపురోహితుడును రాజు హృద

యముమునందలి కోర్కెను బలపఱచెను. అప్పుడు కుంతలాధినాథుఁడు మదనునిఁబిలిపించి "ఈసాయంసమయమున నీ రెండవేళకు నీ బావయగు చంద్రహాసునిటకంపవలయు. అతనికి నా కూతుచంపక మాలినిచ్చి యుద్వాహంబుచేసెద"నని పనుచుటయు నతఁడు తన బావ సాయంకాలమున కాళీదర్శనంబునకేగు వానినిగా నెఱుంగుటవలన నామార్గమధ్యమున చంద్రహాసునిరాకకై వేచియుండె.

అంతప్రదోషకాలమగుడు చంద్రహాసుడు పూజాద్రవ్యములతో కాళికార్చనమునకొంటిగావచ్చుచుండె. మదనుడతనికెదురై చేతనున్న పూజాద్రవ్యములఁగైకొని కుంతలకునాజ్ఞనెఱుకపఱచి నీకుబదులుగా నేనేగి చండికనర్చించెదనని తనపనికై నగరివెలుపలనున్న కాళికాభవనంపుమండపస్థలము సమీపించెను. అదివఱకే యటనున్న తలారులాకుమారుని బలవంతముగ మోదిచంపిరి. ఇటచంద్రహాసుఁడు కుంతలుని యింటికరుగ చంపక మాలినిని పెండ్లిచేసి సమస్తరాజ్యము నతనికి ధారవోసి యానిమిషముననే రాజు తపోవనంబునకరిగె. అంతచంద్రహాసుఁడతివైభవమున రెండవయాఖండలుండునుంబోలె వధూసమేతుండై మత్తవేదండంబునెక్కి చనుదెంచి యంతదనుకన్న తనచారులవలన చంద్రహాసుని భాగ్యదశ

నెఱింగి తనకపటకార్యము వైపరీత్యమయ్యెనని కలఁగియున్న
దుష్టబుద్ధి కదు రేగి నమస్కరించి మదనుఁడు కాళికార్చన కేగుట
చెప్పినవిని సగౌరవముగ నల్లునంపి సత్వరముగ,

మ. తలయుం గోకయుం వీడఁగా బఱచి సంతాపంబునం గాళికా
నిలయంబొక్కఁడఁ జొచ్చి చచ్చినసుతున్ వీక్షించి శ్రీవిష్ణుభ
క్తులకున్ రెండుదలంచు ద్రోహులకు యుక్తుల్ గొల్పునే
యంచుద
ద్బలిపీఠోపలపాతభగ్నశిరుఁడై ప్రాణంబులం బాసినన్.

ఆసమయమునకే నాగుడిపూజారి వచ్చి పడియున్న మంత్రిని తత్కుమారునిజూచి విస్మితుఁడై శీఘ్రముగ పురంబునకరిగి చంద్రహాసున కెఱింగించెను. చంద్రహాసుండును యిదివిని పాదచారియై కాళీగృహంబుచొచ్చి చచ్చినతండ్రి కుమారులజూచి దుఃఖితుఁడై "వీరల నిప్పుడ జీవింపఁజేయకపోతినేని ప్రజలచే నాదిక పడుదుననుచు చతురస్రకలితహోమగుండంబు త్రవ్వించి యందు పావకుఁదగిల్చి శర్కరాద్యాదిపదార్థంబులతో తన మేని కండలఁ గేర్చి హోమంబు చేయుచుండె. హోమాంతమున చంద్రహాసుఁడు నాశిరంబును పూర్ణాహుతిగ నిత్తునని ఖడ్గముతో శిరం ఛేదింప యత్నించునంతలో నాకాళి ప్రత్యక్షమై వరంబు వేడుమనుటయు నతండు ముందు వీరల బ్రతికించి పిమ్మట నారాయణునిమీద భక్తి నాకిమ్మన చండిక యట్లేయనునంత

దుష్టబుద్ధియు కుమారుండును నిద్రనుండి లేచి నట్లు లేచిరి. వారలతో చంద్రహాసుడు పురంబునకరిగి సుఖంబుగ మూడు వందల యేండ్లు భూమినిపాలించి పద్మాక్షమకరధ్వజులను పుత్రులంగాంచెను. ఇంతలో పాండవుల యశ్వమేధీయాశ్వ మాపుర ప్రాంతమున కరుగుటయు నతనిపుత్రులు పట్టి తండ్రిసమ్ముఖమున బెట్టిరి. చంద్రహాసుడు తన కుమారులంగని " ఇది ధర్మనందనుని మఖాశ్వము. దీనికై యర్జునుండు ప్రయాస మొందుచు తిరుగాడెడునని వింటిని. దీనిని విడచిన మనధర్మనూతిక్రతువిఘ్నమగును. కాన మీరు పదియైదుదినంబులవఱకు జాగ్రత్తగా రక్షించుచుండు" అని చెప్పునంతలో పార్థుని సేనా కలకలమువిని బహునంత చంద్రహాసుడు చతురంగబలముతో బయలు దేరి పార్థునిసేనతో కలబడుచుండునంతలో హరి యితని విజూచి పార్థుతో, అర్జునా; ఈవచ్చెడిశూరుడు చంద్రహాసుడు. ఇతడు జ్ఞానతపోవయోవృద్ధుడు గాని క్రూరసమరాంగణమునం దారుణ్యతనుదు సుమా!

మ. అని కృష్ణుండు కిరీటికిం దెలుపుచో నాచంద్రహాసుండు సై
న్యనికాయంబుల ముంగల న్వరశతాంగారూఢుడై వచ్చుదే
వుని జక్రాసి గదాబ్జహస్తుముస సేవ్యన్వ క్తితోం గాంచిగ్రక్కున మాణిక్యరథంబు డిగ్గి చని సాష్టాంగంబుగా
మ్రొక్కెనర్.

హరియును చంద్రహాసుని కౌఁగిటఁజేర్చి, అర్జునుఁజూచి" నాకితఁడు పరమభక్తుఁడు. అవధ్యుఁడు. నీవు యుద్ధంబు మాని యితనితో మైత్రి మెలంగవలయును" నఁ జంద్రహాసుండు నర్జునుఁ జేరి కౌఁగిలించి ధర్మజు నశ్వమేధీయాశ్వము నావశంబున నున్నది. నాకు మారుగు చేకొనివచ్చెను. అనుచుం దఁ బద్మాక్షుం డాయశ్వము నుక్రీడి కొసఁగె. అప్పుడు చంద్రహాసుఁడు కృష్ణార్జునుల పురంబునకుఁ జేకొనివచ్చి పూజించి తన పురోహితుండగు గాలవమునిఁ గనుపింపఁజేసెను. చంద్రహాసుండు తన సర్వస్వమును కృష్ణున కర్పించె. కృష్ణుండు చంద్రహాసకుమారుల కారాజ్యమొసంగెను. చంద్రహాసుఁడు కుమారులతో నావలె మీరుఁగూడ విష్ణుసేవారతులై యశంబు గనుడని చెప్పి హస్తినాపురంబున యాగాంతమునటకుండి పిదప ముముక్షువయ్యె. ఇట్లు గురువు జైమినీ భారతవీరుల చరిత్రంబుల సాంతంబుగ వినిపింప శిష్యులు తృప్తులై గురుదక్షిణ నొసంగి యింకను కథాప్రసంగముల కాలము వెళ్ళించుచుండిరి.

సంపూర్ణము.

శ్రీ సుజనరంజనీముద్రాక్షరశాల— రాజమండ్రి.

Rajahmundry.
5—12—24.

To

M. R. Ry. Malladi Lakshminarasimha Sastri
Kalavacharla.

Dear Sir,

I am glad to go through your work in Telugu called " Jaimini Bharata Virulu ". It is written very easy and chaste style. The stories are selected from Jaimini Bharata but the selection is very appropriate and interesting. The basis of your selection appears to be devotion to God Sri Krishna. Hence I am very much pleased to say that it will prove very popular, and as it is instructive in every way will be useful for students also. There is nothing objectionable in it as far as I have seen. I hope you will try to publish the work as early as possible.

Yours truly,
M. RAMAKRISHNA KAVI.